18వ వసంతంలోకి ...

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com

బుధవారం | 20 ఆగస్టు 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 300

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్

నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్

కరెంట్ అఫైర్స్

నమూనా ప్రశ్నాపత్రాలు

విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయనం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం ద్వాదశి మ.2.22 వరకు, పునర్వసు రా.1.48 వరకు వర్జ్యం మ.2.14 నుంచి 3.47 వరకు
రాహుకాలం మ.12.00 నుంచి 1.30 వరకు దుర్ముహూర్తం ఉ.11.40 నుంచి 12.31 వరకు

## లాభాల్లో స్టాక్ మార్కెట్‌లు



5 లో

● 370 పాయింట్లు లాభపడి 81,644 వద్ద ముగిసిన సెన్సెక్స్ ● 103 పాయింట్లు పెరిగి 24,980కి చేరిన నిఫ్టీ ● ఆటో, ఎఫ్‌ఎంసీజీ రంగాల షేర్లలో కనిపించిన భారీ కొనుగోళ్లు

## ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఆపేస్తా : ట్రంప్



6 లో

● ఉక్రెయిన్ త్వరలో శాంతిని చూడబోతుంది ● యుద్ధానికి దౌత్యపరమరమైన పరిష్కారం కనుగొనాలి ● జెలెన్‌స్కీతో ట్రంప్ సంచలన భేటీ

## చైనా సరిహద్దు వెంబడి శాంతి



6 లో

● ప్రశాంతత నెలకొంది ● చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో అజిత్ దోభాల్ భేటీ



## నెహ్రూ వల్లే రెండు సార్లు

# విభజన

● సింధూ జలాల ఒప్పందం వల్ల భారత్‌కు ఒరిగిందేమీ లేదు ● రైతు వ్యతిరేక ఒప్పందాల ఘనత కాంగ్రెస్ పార్టీదే ● 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్య ఇష్టానుసారం పెంచారు ● సరళ స్వభావి, నిబద్ధత కలిగిన నేత అయిన రాధాకృష్ణన్‌ను ఎన్నుకోవాలి ● ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ



6 లో

పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందం వల్ల భారత్‌కు ఒరిగిందేమీ లేదని మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అంగీకరించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. భారతదేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే, 80 శాతం జలాలు పాకిస్థాన్‌కు ఇస్తూ సింధూ జలాల ఒప్పందంతో రెండోసారి విభజించారని, ఇది రైతు వ్యతిరేక ఒప్పందమని అన్నారు.

## ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా

# మన తెలుగోడు

● సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరు ఖరారు ● ఇండియా కూటమి తరపున రంగంలోకి ● ఇప్పటికే ఎన్డీయే అభ్యర్థిగా రాధాకృష్ణన్ పేరు ప్రకటన



6 లో

ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరనేదానిపై ఊహాగానాలకు ఇండియా కూటమి తెరదించింది. ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు.

## తదుపరి ప్రధాని రాహుల్ గాంధీనే

రాహుల్ గాంధీతోపాటు మూడో రోజు ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న తేజస్వీ యాదవ్



6 లో

## విదేశీ విద్యార్థులకు అమెరికా బిగ్ షాక్

ఏకంగా 6 వేల వీసాల రద్దు..!




సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్


# సేవతోనే సంతృప్తి

● ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పేదల కోసమే ● భరోసా ఇచ్చేలా మార్గదర్శులు బాధ్యత తీసుకోవాలి ● కూటమితోనే ఆడబిడ్డలకు అండలం ● ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరుతో పథకం తెస్తాం ● 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా ● పీ4 అమలు కార్యక్రమంలో సీఎం చంద్రబాబు



2 లో

కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయం పేదలను దృూఎష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు.

## అసత్య ప్రచారాలపై

# కఠిన చర్యలు

● వాస్తవాలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తాం ● అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను అభద్రతాభావానికి గురి చేస్తున్నారు ● ఏపీ బ్రాండ్‌ను దెబ్బతీసే రీతిలో సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు ● రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత



2 లో

సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.

## ఆదరణ 3లో మత్స్యకారులకు

# ప్రాధాన్యం



2 లో

### రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని విధాలా అభివృాఎద్ధే చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఆదరణ 3.0 పథకం అమలులో కూడా మత్స్యకారులకు ప్రాధాన్యమిస్తాం.

## అంతా ఇంతే!




ఇంతకీ మన వాళ్ల మద్దతు తెలుగుకా... తమిళ్‌కా...

## ఉరకలేస్తున్న కృష్ణమ్మ

# ఉగ్రరూపంతో గోదావరి

● భద్రాచలం వద్ద 37 అడుగులకు చేరిన నీటిమట్టం ● ధవలేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటిమట్టం నమోదు ● ప్రకాశం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ ● బంగాళాఖాతంలోకి ఆరు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల ● నిండు కుండలా జలాశయాలు

కృాఎష్ణానదికి. ఎగువ రాష్ట్రాల్లో, మదీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న కురుస్తున్న ఎడతెరిపి లేని. వర్షాలతో వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజీ వద్ద కృాఎష్ణమ్మ ఉద్ధృాఎతంగా ప్రవహిస్తోంది. మంగళవారం మధ్యాహ్నానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.



2 లో

## సెప్టెంబర్ 24 నుంచి

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు

అదే రోజు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు నాయుడు



3 లో

తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్షించారు.

## నందమూరి కుటుంబంలో విషాదం

● జయకృష్ణ భార్య పద్మజ కన్నుమూత ● సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతాపం



3 లో

నందమూరి కుటుంబంలో విషాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత నందమూరి తారక రామారావు పెద్ద కోడలు, నందమూరి జయకృాఎష్ణ సతీమణి పద్మజ మంగళవారం తెల్లవారుజామున కన్నుమూశారు.

## ప్రధాని మోడీతో శుభాంశు శుక్లా భేటీ



● అంతరిక్ష కేంద్రంలో వాతావరణం ఎలా ఉంటుంది ● భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాను అడిగిన ప్రధాని మోదీ భేటీ ● గగన్‌యాన్ ప్రాజెక్టుకు శుభాంశు శుక్లా సేవలు వాడుకుంటాం ● అనేక మంది శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారన్న మోదీ ● భేటీ వివరాలను విడుదల చేసిన పీఎంఓ

# సేవతో తృప్తి, సాయంతో సంతృప్తి

● ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయమూ పేదల కోసమే ● భరోసానూ ఇచ్చేలా మార్గదర్శులు బాధ్యత తీసుకోవాలి ● కూటమితోనే ఆడబిడ్డలకు అందలం ● ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని పేరుతో పథకం తెస్తాం ● 250 కుటుంబాల బాగోగులకు సమయం కేటాయిస్తా ● పీ4 అమలు కార్యక్రమంలో

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : కూటమి ప్రభుత్వం ప్రతి నిర్ణయం పేదలను దృూఎష్టిలో పెట్టుకునే తీసుకుంటుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పీ4 కార్యక్రమం అమలును మంగళవారం సీఎం చంద్రబాబు లాంఛనంగా ప్రారంభించారు. మంగళగిరి సీకే కన్వెన్షన్‌లో జరిగిన కార్యక్రమంలో బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముఖ్యమంత్రి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది ఉగాది నాడు పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించగా..అప్పటి నుంచి బంగారు కుటుంబాలు, మార్గదర్శుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం చేపట్టింది. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా 13,40,697 బంగారు కుటుంబాలను 1,41,977 మంది మార్గదర్శులు దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..పేదరిక నిర్మూలన ఎన్టీఆర్ సిద్ధాంతం. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అని భావించే సిద్ధాంతాన్ని బలంగా నమ్మి పరిపాలన చేస్తున్నాం. అందుకే ప్రతినిత్యం పేదల కోసమే ఆలోచన చేస్తున్నాం. పేదల అభ్యున్నతికే నిర్ణయాలు తీసుకుంటున్నాం. ఆర్థిక సంస్కరణలతో సంపద వచ్చింది. ఇప్పుడు సమాజంలో అసమానతలు తగ్గించాల్సిన అవసరం ఉంది. అందుకే పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించాం. రాష్ట్ర వ్యాప్తంగా 1.69 కోట్ల కుటుంబాలు ఉన్నాయి.. సాయం కోరే పేద కుటుంబాలు 21 లక్షలు ఉన్నాయి. మార్గదర్శుల ఎంపికలో ఎలాంటి బలవంతం లేకుండా.. పూర్తి స్వచ్ఛంధంగానే ఈ కార్యక్రమాన్ని చేపడతున్నాం. సేవ చేయడానికి ఒక్కొక్కరు ఒక్కో మార్గాన్ని ఎంచుకుంటారు. ఇటీవలే ఓ అజ్ఞాత భక్తుడు తాను స్థాపించిన కంపెనీ ద్వారా వచ్చిన సంపాదన నుంచి రూ. 140 కోట్ల విలువైన 121 కేజీల బంగారాన్ని తిరుమల వెంకన్నకు ఇచ్చారు. ఇంత భారీ ఎత్తున విరాళం ఇచ్చినా.. తన పేరు బయటకు తీసుకురావద్దని కోరారు. ఇలా కొంత మంది తమకు తోచిన రీతిలో సేవ కార్యక్రమాలు చేస్తూ ఉంటారు. ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా.. రాని తృూఎప్తి, సంతృూఎప్తి పేదలకు సేవ చేసినా.. సాయం చేసినా కలుగుతుంది.

**చెప్పడమే కాదు... చేసి చూపిస్తున్నాను.**

నేను కూడా మార్గదర్శినే. కుప్పం నియోజకవర్గానికి చెందిన 250 కుటుంబాలను దత్తత తీసుకున్నాను. సీఎంగా, పార్టీ అధ్యక్షుడిగా ఎంత బిజీగా ఉన్నా... దత్తత తీసుకున్న కుటుంబాలకు సమయం కేటాయిస్తా. మార్గదర్శులు ఇచ్చే చేయూతను బంగారు కుటుంబాలు అందిపుచ్చుకోవాలి.. అభివృూఎద్ధి చెందాలి.. సద్వినియోగం చేసుకోవాలి. అలాగే సమాజం ఇచ్చిన సహకారంతో ఎదిగిన వారు సమాజానికి తిరిగివ్వాలని మార్గదర్శులు కూడా ఆలోచించాలి. మార్గదర్శులు డబ్బులిచ్చి సాయం చేయడంతో సరిపెట్టకుండా... బంగారు కుటుంబాలకు భరోసాగా ఉండాలి.



భూమి మీద ఎవరూ శాశ్వతం కాదు. వెళ్లేటప్పుడు ఏం తీసుకెళ్లలేరు. మానవత్వం ఉన్న మనుషులుగా బతకాలి. చనిపోయిన తర్వాత కూడా మనల్ని గుర్తు పెట్టుకునే పనులు చేయాలి. డొక్కా సీతమ్మ అంటే పేదల పెన్నిధి. అన్నదాతగా ఇప్పటికీ ప్రజల్లో గుర్తుండిపోయారు. మంచి కార్యక్రమం చేస్తే చరిత్ర గుర్తు పెట్టుకుంటుంది. అందుకే సమాజం కోసం పని చేయాలని కోరుతున్నాను. పీ4 అమలు విషయంలో ఇకపై ప్రతి రోజూ మానిటరింగ్ ఉంటుంది... మూడు నెలలకోసారి సమీక్ష ఉంటుంది. అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఆదాయంతో పాటు పేదలకు సేవ చేయాలనే తపన ఉండాలి**

పేదలకు సేవ చేయాలన్నా... సంక్షేమం అందించాలన్నా... సంపద సృూఎష్టించాలి. ఆదాయాన్ని తీసుకురావాలి. పేదలకు మేలు చేయాలనే మనస్సు ఉండాలి. అప్పుడే సంక్షేమం అందివ్వగలం. ఏ రాష్ట్రం అమలు చేయని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమం అమలు చేస్తున్నాం. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం అందిస్తున్నాం. సంపదను సృూఎష్టికి కృూఎషి చేస్తున్నాం. సంపద సృూఎష్టించి.. ఆ సంపదను పేదలకు ఇచ్చే ప్రభుత్వం మాది. ఈ నెలలో అనేక సంక్షేమ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. ప్రతి నెలా ఇచ్చే పెన్షన్లు ఇచ్చాం, అన్నదాత సుఖీభవ డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేశాం. తల్లికి వందనం పథకాన్ని ఈ నెలలోనే అమలు చేశాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అమలు చేశాం. ఆడబిడ్డలకు ఉచిత ప్రయాణం అందుబాటులోకి తెచ్చాం. ఆడబిడ్డలకు ఆర్థిక స్వాతంత్ర్యం వచ్చేలా చేశాం. ఆడబిడ్డలతో సహా ప్రతి ఒక్కరూ ఏదోక పని చేయాలి...ఉద్యోగం, ఉపాధి పొందాలి. ఉపాధి నిమిత్తం వెళ్లే ఆడబిడ్డలకు స్త్రీ శక్తి పథకం ఎంతో ఉపయోగంగా ఉంటుంది. ధరలు పెరిగాయని మళ్లీ కొందరు కట్టెల పొయ్యి వాడారు. అందుకే మహిళల కోసం ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నాం. ఇలాంటి ఎన్నో పథకాలు పేదలకు అందించాలంటే దూరదృూఎష్టి కావాలి. అందుకే స్వర్ణాంధ్ర 2047 విజన్ రూపొందించాం. విజన్ 2020 రూపొందిస్తే ఆనాడు అందరూ విమర్శించారు. కానీ ఆనాడు నేను చెప్పిన దానికంటే.. తెలంగాణ, హైదరాబాద్ ఎక్కువగా అభివృూఎద్ధి చెందాయి. ఇప్పుడు విజన్ 2047 రూపొందించాం. 2047 పెద్ద దూరం లేదు 22 ఏళ్లు మాత్రమే ఉంది. ఈ ప్రణాళికలు నిజం కావాలంటే... ప్రభుత్వాల్లో కంటిన్యూటి ఉండాలి. ప్రస్తుతం హెచ్‌సీఎల్ వంటి సంస్థ గన్నవరంలో 5 వేల మందికి ఉపాధి కల్పిస్తోంది. 2019లో ప్రభుత్వం కొనసాగిఉంటే...మరింత మందికి ఉద్యోగాలు ఇచ్చేది..ఉపాధి చూపించేది. అందుకే అభివృూఎద్ధి వైకుంఠపాళి కాకూడదు. అని చంద్రబాబు చెప్పారు.



**ప్రజారోగ్య పరిరక్షణకు సంజీవని**

ఆరోగ్యం కోసం బెస్ట్ విధానం తీసుకురాబోతున్నాం. బిల్‌గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి ప్రజారోగ్య పరిరక్షణ చేపడతాం. సంజీవని పేరుతో ప్రజారోగ్య పరిరరక్షణ కార్యక్రమాన్ని చేపట్టనున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సంజీవని తెస్తున్నాం. ఇప్పటికే కుప్పంలో బిల్‌గేట్స్ ఫౌండేషనుతో డీజీ నెర్వ్ సెంటర్ ఏర్పాటు చేశాం. త్వరలో చిత్తూరు జిల్లా వ్యాప్తంగా అమలు చేస్తాం. ఆ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమల్లోకి తెస్తాం. పేద ప్రజల కోసం.. వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో విదేశాల్లో ఉన్న వారితో జూమ్ ద్వారా చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. పేద కుటుంబాలను దత్తత తీసుకునేందుకు పలువురు సౌదీ ఆరేబియాకు చెందిన తెలుగువారు ముందుకు వచ్చాయి. వారితో నిర్వహించిన ముఖాముఖి సందర్భంగా పలువురు బంగారు కుటుంబాలకు చెందిన ప్రతినిధులు భావోద్వేగానికి గురయ్యారు. పీ4 ద్వారా హెచ్‌సీఎల్ కంపెనీలో ఉద్యోగం కల్పించటంతో కృూఎష్ణా జిల్లావాసి పావని భావోద్వేగానికి గురై కంటతడి పెట్టారు. అలాగే కుప్పంలో తాను దత్తత తీసుకున్నదానికి సంకేతంగా అడాప్ట్ ట్రీని బంగారు కుటుంబాలకు ముఖ్యమంత్రి అందించారు. ఈ కార్యక్రమంలో పీ4 ఫౌండేషన్ వైస్ ఛైర్మన్ కుటుంబరావు, ఎన్నార్టీ ఛైర్మన్ వేమూరి రవి కుమార్, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉరకలేస్తున్న కృష్ణమ్మ... ఉగ్రరూపం దాల్చిన గోదావరి

● భద్రాచలం వద్ద 37 అడుగులకు చేరిన నీటిమట్టం ● ధవలేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటిమట్టం నమోదు ● ప్రకాశం బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ ● బంగాళాఖాతంలోకి ఆరు లక్షల క్యూసెక్కుల నీరు విడుదల ● నిండు కుండలా జలాశయాలు

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ : కృూఎష్ణానదికి. ఎగువ రాష్ట్రాల్లో, మదీ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న కురుస్తున్న ఎడతెరిపి లేని. వర్షాలతో వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రకాశం బ్యారేజీ వద్ద కృూఎష్ణమ్మ ఉధ్ధృూఎతంగా ప్రవహిస్తోంది. మంగళవారం మధ్యాహ్నానికి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ప్రకాశం బ్యారేజీకి 3.25 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా.. అంతే మొత్తంలో దిగువ బంగాళాఖాతంలోకి విడుదల చేస్తున్నారు. మధ్యాహ్నానికి 5 లక్షల క్యూసెక్కులు, సాయంత్రానికి 6 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదయ్యే అవకాశం ఉంది. లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరికలు జారీ చేసింది. వాగులు, కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని పేర్కొంది. ప్రభావిత జిల్లాల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని తెలిపింది. ఈ మేరకు మంగళవారం విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఆదేశాలు జారీ చేశారు మరోవైపు జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు క్రమంగా వరద ప్రవాహం పెరుగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 3,38,218 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 4,00,158 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30 వేల క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,153 క్యూసెక్కులు, 10 స్పిల్ వే గేట్ల ద్వారా 3,04,690 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.70 అడుగుల నీటి మట్టం ఉంది. గోదావరి నది గలగల ప్రవహిస్తోంది

గోదావరిలోనూ వరద తాకిడి పెరిగింది. రాజమహేంద్రవరం వద్ద నది ఉధ్ధృూఎతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధ్ధృూఎతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. మరోవైపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు.

**ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

కృూఎష్ణా నదిలో వరద ఉధ్ధృూఎతి కొనసాగుతోంది. విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. బ్యారేజీకి ప్రస్తుతం 3.91లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం నాటికి ఇన్‌ఫ్లో 6 లక్షల క్యూసెక్కులకు చేరే అవకాశం ఉంది. బ్యారేజీ 69 గేట్లు ఎత్తి పూర్తి స్థాయిలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

**ఉగ్రరూపం దాల్చిన గోదావరి**

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు గోదావరిలోనూ వరద తాకిడి పెరిగింది. రాజమహేంద్రవరం వద్ద నది ఉధ్ధృూఎతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం వద్ద 10.5 అడుగుల నీటి మట్టం నమోదైంది. డెల్టా కాల్వలకు 2,100 క్యూసెక్కులు, సముద్రంలోకి 8.23 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. భద్రాచలం వద్ద గోదావరి ఉధ్ధృూఎతి పెరిగింది. అక్కడ నీటిమట్టం 37.3 అడుగులకు చేరింది. మరోవైపు శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతోంది. ప్రాజెక్టు ఇన్‌ఫ్లో 1.45 లక్షల క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 2 లక్షల



క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 1091 అడుగులకు గానూ.. ప్రస్తుతం 1089 అడుగుల నీటిమట్టం ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 80.5 టీఎంసీలకు గానూ.. ప్రస్తుతం 73.37 టీఎంసీల నీరు ఉంది. ప్రధాన గేట్ల ద్వారా 1.73 లోల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి విడుదల చేస్తున్నారు. కోనసీమలో వశిష్ఠ, వైనతేయ, గౌతమి, వృూఎద్ధ గౌతమి నదీపాయలు పోటెత్తి ప్రవహిస్తున్నాయి. బూరుగులంక, అరిగెలవారిపేట, ఉడుముడిలంక, జి.పెదవూడిలంక, పెదమల్లంక, ఆనగారిలంక, అయోధ్యలంక, మర్రిమూల ప్రజలు మర పడవల్లో రాకపోకలు సాగిస్తున్నారు. ఏలూరు జిల్లా పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి భారీగా ప్రవహిస్తోంది. స్పిల్‌వే ఎగువన 31.68 మీటర్లు, దిగువన 23.07 మీటర్ల నీటిమట్టం ఉంది. 48 రేడియల్ గేట్ల ద్వారా 7,92,679 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

# సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేసేవారిపై చర్యలు




● అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టం ● వాస్తవాలను తెలియజేసేందుకు ప్రత్యేకంగా ఒక ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేస్తాం ● అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరిస్తూ ప్రజలను అభత్రావాభానికి గురి చేస్తున్నారు ● ఏపీ బ్రాండ్ ను దెబ్బతీసే రీతిలో సోషల్ మీడియాలో లేనిపోని ఆరోపణలు ● సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే తట్టుకోలేక లేనిపోని ఆరోపణలు ● శ్రీకాంత్ పెరోల్ రద్దు చేసి తిరిగి జైలులో పెట్టాం దానిపై విచారణ ● రాష్ట్ర హెూంశాఖామంత్రి వంగలపూడి అనిత

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించి అభద్రతా భావానికి గురిచేసే వారిపై ఇకపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోనుందని దీనిపై వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్యేక చట్టాన్ని కూడా తీసుకురానున్నట్టు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖామంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృూఎద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక సోషల్ మీడియాలో విషం చిమ్ముతూ వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించడమే గాక అభద్రతా భావానికి గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇకపై అలాంటి దుష్ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టనుందని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా ఒక ప్యాక్ట్ ఫైండింగ్ కమిటీని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసి వాస్తవాలేమిటో ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. అమరావతి మునిగిపోయిందని, విజయవాడ ప్రకాశం బ్యారేజి గేట్లు పనిచేయడం లేదని పలు అసత్య ప్రచారాలను సోషల్ మీడియాలో ఇష్టారీతిన ప్రసారం చేస్తూ ప్రభుత్వంపై మూకుమ్మడి దాడి చేస్తున్నారని ఇకపై అలాంటి తప్పుడు వార్తల ప్రసారాలను సమర్ధవంతంగా తిప్పకొట్టడం తోపాటు అందుకు కారకులపై చట్టప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి అనిత స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలన్నీ విజయవంగా అమలు చేయడంతో ప్రతిపక్ష పార్టీ తట్టులేక పోతోందని, అందుకే సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారాన్ని చేస్తోందని హోం మంత్రి అనిత విమర్శించారు. ఇది ఆ పార్టీకి వారసత్వంగా వచ్చిన సమస్యగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఒక్క ఆగష్టు నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, నేతన్నలకు, నాయి బ్రాహ్మణులకు 200 వరకూ ఉచిత విద్యుత్, స్త్రీశక్తి పథకం కింద మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిచండం జరిగిందని అన్నారు. నాలుగు రోజుల్లో సుమారు 20 లక్షల మందికి పైగా మహిళలు ఉచిత బస్సుల్లో ప్రయాణించి సుమారు రూ.20 కోట్ల వరకూ లబ్ది పొందారని తెలిపారు. అభివృూఎద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంటే ఎపి బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బతీసే విధంగా ప్రతిపక్ష వైసిపి వారి అనుబంధ మీడియా సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అనిత పేర్కొన్నారు. ఎపి బ్రాండ్ ఇమేజ్ గురించి మాట్లాడాలంటే ముందుగా గుర్తువచ్చేది సీఎం చంద్రబాబు నాయుడేనని అలాంటి ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేయడమేమిటన్నారు. అమరావతిపై లేనిపోని రాతలు రాసేవారిపై కేసులు పెడతామని ఆనాడు రఘురామ కృూఎష్ణ రాజుపై కాదు.. ఈనాడు మీరు పెడుతున్న తప్పుడు పోస్టులపై రాజదహం కేసులు పెట్టాలని అన్నారు. ఇకపై ఇలాంటి తప్పుడు పోస్టులు పెట్టవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సియం స్పష్టం చేశారని మంత్రి అనిత పునరుద్ఘాటించారు. అసాంఘిక శక్తులను ఎలా అరికట్టాలో చంద్రబాబుకు బాగా తెలుసని, అలాంటి శక్తులపై ఉక్కుపాదం మోవుతామని, శాంతిభద్రతల విషయంలో రాజీలేదు హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

**శ్రీకాంత్ అనే వ్యక్తి పెరోల్ రద్దు చేశాం-ప్రస్తుతం జీవితఖైదు అనుభవిస్తున్నాడు: మంత్రి అనిత**

పెరోల్ రావడం వెనుక ఏముంది ఎవరున్నారనే దానిపై పూర్తిగా విచారణ జరువుతున్నామని ఈసంఘటనలో ఎవరున్నా వారిపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి అనిత స్పష్టం చేశారు. శ్రీకాంత్ విషయంలో ఎస్కార్ట్ సిబ్బందిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

క్రిమినల్ రికార్డు ఉన్న వ్యక్తికి పెరోల్ వచ్చిందని జైలు అధికారి చెప్పారని, వెంటనే అతని పెరోల్ రద్దు చేసి తిరిగి జైలుకు పంపామని అన్నారు.

ఈ ఘటనలో పోలీస్ అధికారులు ఎవరున్నా వారిపై కూడా విచారణ అనంతరం తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అరుణ అనే మహిళ దిశా ఫౌండేషన్ కు సెల్ఫ్ డిక్లేర్డ్ సెక్రటరీ అని ఆమె నుంచి హోంశాఖ పేషీకి ఫోన్ వచ్చిందని దానిపై కూడా దర్యాప్తు చేస్తున్నామని ఆమె గురించి ఆమె వెనుకున్న వారి గురించి ఆరా తీస్తున్నాని తెలిపారు.

### జాతీయ క్రీడా దినోత్సవం

# 2025కు భారీ ఏర్పాట్లు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆగస్టు 29 నుండి 31 వరకు దేశవ్యాప్తంగా జాతీయ క్రీడా దినోత్సవం 2025ను ఉత్సాహ భరితంగా నిర్వహించేందుకు క్రీడా శాఖ విస్తృూఎత ప్రణాళికలు రూపొందించింది. ఈ సందర్భంగా కేంద్ర క్రీడాశాఖ మంత్రి మనసుఖ్ మాండవీయ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించబడింది. ఈ సమావేశంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సచివాలయంలోని ఛాంబర్ నుండి పాల్గొన్నారు. ప్రజల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేలా, ఆరోగ్యం ఫిట్‌నెస్ పై అవగాహన కల్పించేలా ప్రతి రాష్ట్రం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని కేంద్ర మంత్రి సూచనలు చేసారు. ఆగస్టు 29న ఉద్యోగుల మధ్య వినోదాత్మక పోటీ ఆటలు, ఆగస్టు 30న మాజీ ఛాంపియన్లతో సదస్సులు, సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు . అలాగే ఆగస్టు 31న పేరుతో సైక్లింగ్ ర్యాలీలు జరిపి సమాజంలో ఆరోగ్యకరమైన జీవనశైలి పై సందేశం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో, ముఖ్యంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ శాఖలు, యువజన సంఘాలు, క్రీడా సంస్థలు చురుకుగా పాల్గొనేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ప్రతి పౌరుడూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని, క్రీడలను జీవితంలో భాగంగా చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

### ఆదరణ 3లో

# మత్స్యకారులకు ప్రాధాన్యం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో మత్స్యకారులను అన్ని విధాలా అభివృూఎద్ధే చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నామని తెలిపారు. ఆదరణ 3.0 పథకం అమలులో కూడా మత్స్యకారులకు ప్రాధాన్యమిస్తామని, ఆధునిక పరికరాలు అందజేస్తామని వెల్లడించారు. మంత్రి సవితను తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర మత్స్యకార అభివృూఎద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఛైర్మన్ గా అవకాశమిచ్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి సవితకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, మత్స్యకారులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సీఎం చంద్రబాబు నెరవేర్చుతున్నారన్నారు. ఇప్పటికే వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి అందజేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో మత్స్యకారులకు రూ.10వేల చొప్పున అందజేశారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సాయాన్ని రెట్టింపు చేస్తూ కూటమి ప్రభుత్వం రూ.20 వేలు అందజేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.29 లక్షలకు పైగా మత్స్యకారులకు రూ.259 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 217 ను రద్దు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వానిదేనన్నారు. చేపల వేట నిషేధకాలంలో మత్స్యకారులకు భృూఎతి ఇవ్వాలని నిర్ణయించిన ఘనత కూడా సీఎం చంద్రబాబునాయుడిదేనన్నారు. మత్స్యకారులకు 50 ఏళ్లకే ఫించన్లు అందజేసిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. 2014లో తొలిసారిగా వేట నిషేధ సమయంలో భృూఎతి అందజేశారన్నారు. 2014–19 మధ్య అయిదేళ్లో రూ.788 కోట్లు మత్స్యకారులకు భృూఎతి రూపంలో అందజేశామన్నారు. లీటర్ డీజిల్ పై రూ.9ల రాయితీ అందజేస్తున్నామన్నారు. వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు మృూఎతి చెందిన మత్స్యకారుని కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం అందజేస్తున్నామన్నారు.

**ఆదరణ 3.0లో ప్రాధాన్యం**

త్వరలో ప్రారంభించనున్న ఆదరణ 3.0 పథకంలోనూ మత్స్యకారులకు ప్రాధాన్యమివ్వనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. వేటకు కావాల్సిన ఆధునిక పరికరాలు అందజేసే ఆలోచన చేస్తున్నట్లు తెలిపారు. మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకోవడమే సీఎం చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. అంతకుముందు మంత్రి సవితను కలిసిన రాష్ట్ర మత్స్యకార అభివృూఎద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ కొల్లు పెద్దిరాజు ధన్యవాదాలు తెలిపారు. సీఎం చంద్రబాబు తనపై పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా కృూఎషి చేస్తానని తెలిపారు. దీనిపై మంత్రి సవిత స్పందిస్తూ, మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులకు అందేలా కృూఎషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మత్స్యకార సంఘ నాయకులు పాల్గొన్నారు.

# ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రం



అమరావతిః ఒక ఛాయాచిత్రం వేయి భావాల నేత్రమని.. వేల కథనాలకు సరిసాటి అని.. చరిత్రలో ఎన్నో చిత్రాలు ఇప్పటికీ మన మనసుల్లో పదిలంగా ఒదిగాయని, ఫొటో జర్నలిస్టులు భావితరాలకు ఫొటోల రూపం లో విలువైన విజ్ఞానాన్ని అందించే కార్య సాధకులని ఆంధ్రప్రదేశ్ సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్ అన్నారు. 186వ ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టుల అసోసియేషన్ (ఏపీపీజేఏ) ఆధ్వర్యంలో నగరంలోని గాంధీనగర్ ప్రెస్ క్లబ్లో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవ వేడుకలు సందర్భంగా నిర్వహించిన ఫొటోగ్రఫీ పోటీలకు మొత్తం తొమ్మిది రాష్ట్రాల నుంచి స్పాట్ న్యూస్, జనరల్ కేటగిరీలో 552 ఫొటోలు రాగా 50 ఫొటోలకు బహుమతులు లభించాయి. వీటికి సంబంధించిన ఫొటోగ్రాఫర్లకు సీఆర్ మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. జర్నలిస్టు, ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ల ప్రతినిధులతో కలిసి అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ ఛైర్మన్ ఆలపాటి సురేష్కుమార్ మాట్లాడుతూ తన బాల్యం నుంచి ఫొటోగ్రఫీ అంటే ప్రత్యేక ఆసక్తి అని.. ఫొటోగ్రఫీ పోటీల్లో గెలుపొందిన ప్రతి చిత్రం స్ఫూర్తిదాయకం, సందేశాత్మకమని పేర్కొన్నారు. ప్రతి సందర్భంలోనూ ఓ ప్రత్యేక కోణం తారసపడుతుందని.. ఆ సందర్భాన్ని పదునైన ఆలోచనలతో పట్టుకొని దృూఎశ్య రూపం ఇవ్వడంలోనే ఫొటోగ్రాఫర్ల చతురత ఉంటుందన్నారు. ది టెర్రర్ ఆఫ్ ది వార్, ది వల్చర్ అండ్ ది లిటిల్ గర్ల్ వంటి ఫొటోలు సృూఎష్టించిన సంచలనాన్ని వివరించారు. ఫొటోగ్రఫీ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ప్రపంచ వ్యాప్త ఫొటోగ్రాఫర్ల ఐక్యతను, వారి ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో ఏటా జరుపుకుంటున్న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం దోహదం చేస్తోందని సురేష్కుమార్ అన్నారు.

**ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఫొటో జర్నలిస్టులు: కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ.. లోటుపాట్లు ఉంటే సరిదిద్దడంలోనూ ఫొటో జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా నిలుస్తున్నారని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ఎన్నో వర్గాలు భాగస్వాములవుతున్నాయని.. ఈ క్రమంలో ఫొటో జర్నలిస్టులు కూడా కీలక భాగస్వాములే అని పేర్కొన్నారు.



అంతరాత్మ మనలను
మందలించే పనులు మనం
చెయ్యకూడదు.
అందం అన్నది సత్యం యొక్కభ.
అబ్బూరి రామకృష్ణారావు



అందమైన వస్తువు ఎప్పుడూ
ఆనందాన్నిస్తుంది.
అందమైనది మంచిగా ఉంటుంది.
మంచిగా ఉన్నవాడూ అందాన్ని
పొందుతాడు.
ఏలూరిపాటి అనంతరామయ్య



అందరి సంతోషంలో నీ
సంతోషాన్ని వెతుక్కో.
ఐతా చంద్రయ్య

# విశాఖ ఉక్కు ప్లాంట్‌పై దుష్ప్రచారానికి తెరదించాలి

● కార్మిక సంఘ నేతలు వీటిని ఆపాలి ● తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటీకరణపై దుష్ప్రచారానికి తెరదించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ "విశాఖ ఉక్కు ప్లాంట్ ప్రైవేటైజ్ అవుతుందంటూ వైసీపీకి అనుబంధంగా ఉన్న కొంతమంది నాయకులు, కార్మిక సంఘాల నేతలు చేస్తున్న ప్రచారం పూర్తిగా నిరాధారమని చెప్పారు. ఉక్కు ఆంధ్రులహక్కమనే నినాదాన్ని నమ్మి పోరాడిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు, విశాఖ ఉక్కు ప్లాంట్ ఎప్పటికీ ప్రైవేటీకరణ కాదు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు స్టీల్ ప్లాంట్ పరిరక్షణలో కీలకపాత్ర పోషించారు" అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.11,440 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం నుంచి రూ.2,600 కోట్లు సమకూర్చి మొత్తం రూ.14,000 కోట్లకు పైగా నిధులు తెచ్చి ప్లాంట్కి ఆర్థిక ఊపిరి ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు. ఈ నిధులతో ముడిసరుకు, విద్యుత్, నీటి అవసరాలు తీర్చేలా భరోసా కల్పించారని స్పష్టం చేశారు. 1998లో అటల్ బిహారీ వాజ్ పేయి గారు ప్రధాని ఉన్న సమయంలోనూ, విశాఖ ఉక్కు ప్లాంట్ కష్టాల్లో ఉన్నప్పుడు అప్పటి నేతలు కలసి రూ.1,350 కోట్లు తెచ్చి కాపాడిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు మళ్లీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, ఎంపీ భరత్తో పాటు కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వ సహకారంతో భారీ నిధులు సమకూర్చినందువల్లే ప్లాంట్ మళ్లీ లాభదాయక దిశగా పయనిస్తోందని వివరించారు. కొందరు కార్మిక సంఘ నేతలు ప్లాంట్ మొత్తం ప్రైవేటీకరణ అవుతుందని సృష్టిస్తున్న అపోహలకు వాస్తవ ఆధారం లేదని స్పష్టం చేశారు. కొంతమంది కాంట్రాక్ట్ వర్క్సను మెరుగైన సేవలు అందించేలా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం జరిగిందని, ఇది కొత్త విషయం కాదని, గతంలో కూడా ఇదే విధానం కొనసాగిందని తెలిపారు. ప్రస్తుతం ప్లాంట్లో 15 వేల మందికి పైగా కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారని, వారి సహకారంతోనే ఉత్పత్తి కొనసాగుతోందని వివరించారు. ప్లాంట్లో మూడు బ్లాస్ట్ ఫర్నేసులు ఉన్నాయి. అందులో రెండు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిస్తేనే బ్రేక్ఈవెన్ సాధ్యమవుతుందని, ప్రస్తుతం పూర్తి సామర్థ్యంతో పని చేయడం వల్ల లాభాల్లోకి ప్రవేశిస్తుందని పేర్కొన్నారు. నెలకు రూ.240 కోట్ల జీతభత్యాల భారం ఉన్నప్పటికీ, పూర్తి స్థాయి ఉత్పత్తితోనే నెలకు రూ.100 నుండి రూ.200 కోట్లు లాభాలు సాధ్యమని వివరించారు. ఇక వైసీపీ పాలనలో 2020%-%25 మధ్యకాలంలో ప్లాంట్ కేవలం 20%-%30 శాతం సామర్థ్యంతోనే నడిచిందని, ఒక్క బ్లాస్ట్ ఫర్నేస్ మాత్రమే రన్ చేయడం వల్ల నష్టాల్లో కూరుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాదు ఆ సమయంలో కొందరు కార్మిక నాయకులు కాంట్రాక్టు ఉద్యోగాల పేరుతో రూ.3 నుండి రూ.8 లక్షల వరకు వసూలు చేసి, వందలాది మంది "ఘోస్ట్ వర్కర్స్" పేరుతో జీతాలు తీసుకునేలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. ఈ అంశాలపై కఠిన విచారణ తప్పదని స్పష్టం చేశారు. ఇకనైనా ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఆపాలని తీవ్రస్థాయిలో హెచ్చరించారు. విశాఖ ఉక్కు ప్లాంట్ను పూర్తి స్థాయిలో లాభాల్లోకి తీసుకెళ్లడం కూటమ ప్రభుత్వ లక్ష్యమని, అది ఎప్పటికీ పబ్లిక్ సెక్టార్లోనే కొనసాగుతుందని హామీ ఇచ్చారు. నిర్వాసిత కుటుంబాలకు ఉద్యోగాలు కల్పించే దిశగా చర్యలు కొనసాగుతాయని, 8,000 మంది నిర్వాసితులకు న్యాయం జరిగేలా ఇప్పటికే కేంద్రాన్ని ఒత్తిడి తీసుకొచ్చామని పేర్కొన్నారు. అదేవిధంగా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు వార్తలు వ్యాప్తి చెందడం రాష్ట్రానికి ప్రమాదకరమని నేతలు హెచ్చరించారు. "అజ్ఞానం కన్నా తప్పుడు జ్ఞానం ప్రమాదకరం" అని చెబుతూ, ఎవరైనా సమాచారాన్ని పంచే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అమరావతి వరద ముంపు, విశాఖ స్టీల్ ప్రైవేటైజేషన్ వంటి దుష్ప్రచారాలు వైసీపీకి అనుబంధమైన వ్యక్తుల వల్లనే జరుగుతున్నాయని, ఇటువంటి ప్రయత్నాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, యువనేత, మంత్రి శ్రీ నారా లోకేష్ గార్ల పర్యవేక్షణలో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధి, పబ్లిక్ సెక్టార్ బలోపేతం, నిర్వాసితులకు న్యాయం, కార్మికుల సంక్షేమం అన్నీ సాధ్యమవుతాయని ఆయన స్పష్టం చేశారు. "ప్లాంట్ ప్రైవేటీకరణ అవుతుంది" అనే వాదనకు ఎలాంటి ఆధారాలు లేవని, ఎవరైనా ఇలాంటి ప్రచారం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## వివేకా కుమార్తె, అల్లుడిపై పెట్టిన కేసులు సుప్రీం క్వాష్



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ వివేకా హత్య కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ ఎం.ఎం. సుందరేశ్, జస్టిస్ ఎన్.కె. సింగ్ల ధర్మాసనం విచారణ చేపట్టింది. వివేకా కుమార్తె సునీతతోపాటు, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్రెడ్డి, అప్పటి సీబీఐ విచారణాధికారి రాంసింగ్పై పెట్టిన కేసులను క్వాష్ చేస్తామని ధర్మాసనం పేర్కొంది. వివేకా కుమార్తె సునీత తరఫున న్యాయవాది సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపించారు. అవినాష్ సహా ప్రధాన నిందితుల బెయిల్ రద్దు చేయాలని కోరారు. సుప్రీంకోర్టు గడువు వల్లే దర్యాప్తు ముగించినట్లు సీబీఐ చెబుతోందని లూథ్రా వివరించారు. వివేకా హత్య కేసులో మరింత లోతుగా దర్యాప్తు అవసరం ఉందని పేర్కొన్నారు. అసలు సూత్రధారులు, పాత్రధారులు ఎవరో బయటకు రావాల్సి ఉందన్నారు. సాక్షులను బెదిరించడం, సాక్ష్యాలను నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నారని లూథ్రా కోర్టుకు వెల్లడించారు. సునీత దంపతులతోపాటు రాంసింగ్పైనా కుట్రపూరితంగా కేసులు నమోదు చేశారని వివరించారు. దీంతో ఆ కేసులను సుప్రీంకోర్టు క్వాష్ చేసింది. సీబీఐ తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. "నిందితులను కాలపరిమితి లేకుండా జైలులో ఉంచడం మంచిది కాదు. కానీ.. హత్య తీరు చూస్తే నిందితులకు 2, 5 ఏళ్లు చాలా తక్కువే అనిపిస్తోంది. ఆధారాలు చెరిపేయడం, సాక్ష్యాధారాలు లేకుండా చేయడం నిరూపితమైంది. ముందు గుండెపోటు అని.. తర్వాత రక్తపు వాంతులని ప్రచారం చేశారు. హత్య అని తెలియకుండా అన్ని విధాలా ప్రయత్నం చేశారు. అన్ని వివరాలు దర్యాప్తులో పూర్తిగా బయటపడ్డాయి" అని ఎస్వీ రాజు కోర్టుకు వివరించారు.

ఏపీ ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాది హుజేఫా అహ్మదీ వాదనలు వినిపిస్తూ.."నిందితుడు శివశంకర్ రెడ్డి కొడుకు చైతన్య రెడ్డి మెడికల్ క్యాంప్ పేరుతో కడప జైలుకు వెళ్లారు. ఇందుకు సంబంధించి అన్ని ఆధారాలు ఫొటోలతో సహా ఉన్నాయి. జైలుకెళ్లి అప్రూవర్ దస్తగిరిని బెదిరించినట్లు సాక్ష్యాలున్నాయి" అని పేర్కొన్నారు. ఇక ఈ కేసులో కోర్టు మరణశిక్ష విధించే అవకాశం కూడా ఉందని సీబీఐ తరపు న్యాయవాది పేర్కొన్నారు

## రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు : రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్

● ప్రాజెక్టులన్నీ గ్రౌండింగ్ అయ్యేవిధంగా అధికారులు పనిచేయాలి ● పారిశ్రామికపార్కుల్లో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
● ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యం, జీ.యంలతో రివ్యూ మీటింగ్ నిర్వహించిన మంత్రి టి.జి భరత్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి ఏపీ లో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు ఎంతో ఆసక్తి చూపుతున్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ అన్నారు. మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో జెడ్.యంలు, జీ.యంలతో మంత్రి రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ కమిషనర్, ఏపీఐఐసీ ఎండీ అభిషిక్త్ కిశోర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గత ఎస్.ఐ.పి.బి సమావేశాల్లో ఆమోదించిన పెట్టుబడులకు చెందిన ప్రాజెక్టులపై చర్చించారు. జిల్లాల వారీగా ప్రాజెక్టుల ప్రస్తుత స్థితిపై చర్చించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.
అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు. పరిశ్రమలు పెట్టేందుకు అనుమతులు ఇచ్చే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదన్నారు. ప్రతి కంపెనీ ప్రతినిధులతో నిరంతరం మాట్లాడి గ్రౌండ్ అయ్యేవిధంగా పనిచేయాలన్నారు. ఇందుకు తమ తరపున పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఇండస్ట్రియల్ పార్కుల్లో సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రతి జిల్లాలో తప్పనిసరిగా డి.ఐ.పి.సి సమావేశాలు నిర్వహించాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు ఏమైనా ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇప్పటికే ల్యాండ్ కేటాయించి ఇంకా మొదలుపెట్టని ప్రాజెక్టులపై ఒకటికి రెండు సార్లు మాట్లాడాలన్నారు. అప్పటికీ ప్రాజెక్టు విషయంలో కదలిక లేకపోతే ల్యాండ్ క్యాన్సిల్



చేయాలని చెప్పారు. పరిశ్రమల కోసం తీసుకున్న భూముల్లో ఇతర కార్యకలాపాలు జరగకుండా చూడాలన్నారు. ఏపీఐఐసీ భూములకు సంబంధించి పూర్తి వివరాలు అందజేయాలని ఆదేశించారు. కోర్టు కేసులపై కూడా మంత్రి ఆరా తీశారు. న్యాయ వివాదాలు తలెత్తితే తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు.

## శ్రీవారికి 121 కేజీల బంగారం విరాళం

అజ్ఞాత భక్తుడి కానుక !



తిరుపతి : కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఆయనను దర్శించుకునేందుకు తిరుమల వస్తూంటారు. శ్రీవారి ఆశీస్సులతో జీవితంలో పైకి ఎదిగామని భావించే భక్తులు అందరూ.. ఆ స్వామికి ఎంతో కొంత మొక్కులు చెల్లించడం సహజంగానే జరుగుతూ ఉంటుంది. సంస్థల యజమానులు చాలా మంది కోట్లకు కోట్లు విరాళం ఇస్తూ ఉంటారు. కొంత మంది నాలుగైదు కేజీల బంగారంతో ఆభరణాలు చేయించి విరాళం ఇస్తూ ఉంటారు. కొంత మంది తమ కంపెనీల్లో తయారు చేసే బస్సులు, లారీలు వంటి వాహనాలనూ ఇస్తూంటారు.అయితే ఓ భక్తుడు ఏకంగా 121 కేజీల బంగారం విరాళంగా ఇచ్చాడు. ఈ విషయం ఇప్పటి వరకూ ఎవరికీ తెలియదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సమయంలో ఈ విషయం చెప్పారు. విరాళం ఇచ్చిన భక్తుడు తన దానం గుప్తంగా ఉండాలని కోరుకున్నారు. తెలుగు రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి కంపెనీ పెట్టి దాన్ని అద్భుతమైన స్థాయికి చేర్చారు. అందులో అరవై శాతాన్ని తర్వాత అమ్మేశారు. దానికి ఆరేడు వేల కోట్ల రూపాయలు వచ్చాయి. శ్రీవారిపై భక్తితో 121 కేజీల బంగారాన్ని విరాళంగా అందించారు. అయితే తన విరాళం అజ్ఞాతంగా ఉండాలని బయటకు రాకూడదని అనుకున్నారు. భక్తులు కోరుకుంటే వారి పేర్లను గోప్యంగా ఉంచుతుంది టీటీడీ. అలా.. ఈ భక్తుడు ఇచ్చిన విరాళం గురించి బయటకు తెలియలేదు. కానీ ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని బయట పెట్టారు కానీ ఎవరు అన్నది ఆయన లేదు.కానీ 121 కేజీలే ఎందుకు విరాళంగా ఇస్తున్నారని ఆ భక్తుడు తన వద్ద ప్రస్తావించినప్పుడు చంద్రబాబుకు డౌట్ వచ్చింది. దానికి మాత్రం ఆ భక్తుడు ఇచ్చిన సమాధానంతో చంద్రబాబు ఆశ్చర్యపోయారు. తిరుమల శ్రీవారికి నిత్యం చేసే పూజల్లో 120 కేజీల బంగారాన్ని ఉపయోగిస్తారని అందుకే తాను ఆ మొత్తానికి సరిపడా బంగారాన్ని ఇవ్వాలనుకుంటున్నట్లు చెప్పాడని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అంత మొత్తం బంగారం రోజువారీ అలంకరణకు ఉపయోగిస్తారని తనకు కూడా తెలియదన్నారు.

# సెప్టెంబర్ 24 నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు



అదేరోజు శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్న సిఎం చంద్రబాబు

తిరుమల: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టీటీడీ ఈవో సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు.. సెప్టెంబర్ 24వ తేదీనే పట్టు వస్త్రాలను సమర్పిస్తారని ఈవో వెల్లడించారు.

**తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు :** తిరుమలలో ఈ ఏడాది వార్షిక బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగనున్నాయి. ఈ నేపథ్యంలో టీటీడీ ఈవో శ్యామలారావు%శ% అధికారులతో కలిసి సోమవారం సాయంత్రం అన్నమయ్య భవనంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**తొలిరోజే పట్టు వస్త్రాల సమర్పణ :** రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీఎం చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24న బ్రహ్మోత్సవాల తొలి రోజు పట్టు వస్త్రాలను సమర్పిస్తారు. సెప్టెంబర్ 28న గరుడ సేవ, అక్టోబర్ 2వ తేదీన చక్రస్నానం ఉంటుందని టీటీడీ ఈవో తెలిపారు. రద్దీ నిర్వహణకు రద్దీని ముందుగా అంచనా వేసి ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు.అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహన రాకపోకలను అంచనా వేసేందుకు టెక్నాలజీ సాయం తీసుకోవాలని ఈవో నిర్ణయించారు. ఎక్కువమంది భక్తులు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఆలయంలో, గ్యాలరీల్లో, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో జిల్లా పోలీసులతో సమన్వయంతో భద్రత, బందోబస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. తిరుమలలో పార్కింగ్ స్థలాలను ఎంపిక చేసి ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని ఆదేశం.ఆలయ కైంకర్యాలు, వాహనసేవలు, ఇంజినీరింగ్ పనులు, వసతి గృహాలు, కళ్యాణకట్ట, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం, గార్డెన్ విభాగం అలంకరణలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించారు.

**శ్రీవారి బ్రహ్మోత్సవాలు 2025 - ముఖ్య తేదీలు :** 16-09-2025 కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం. 23-09-2025 శ్రీవారి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ. 24-09-2025 ధ్వజారోహణం. 28-09-2025 గరుడ వాహనం. 01-10-2025 రథోత్సవం. 02-10-2025 చక్రస్నానం.ప్రతిరోజూ ఉదయం 8 నుండి 10 గంటల వరకు, సాయంత్రం 7 నుండి 9 గంటల వరకు వాహన సేవలు ఉండనున్నాయి. బ్రహ్మోత్సవ రోజుల్లో భక్తుల రద్దీ దృష్టిలో ఉంచుకుని ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు చేస్తారు. వృద్ధులు, దివ్యాంగులు, చంటి పిల్లల తల్లిదండ్రులు, ఎన్ఆర్ఐ, దాతల దర్శనాలు కూడా రద్దవుతాయి.బ్రహ్మోత్సవాల నేపథ్యంలో 27-09-2025 రాత్రి 9 నుంచి 29-09-2025 ఉదయం 6 గంటల వరకు తిరుమల ఘాట్ రోడ్లలో ద్విచక్ర వాహనాలకు అనుమతి నిరాకరించాలని టీటీడీ అధికారులు నిర్ణయించన సంగతి తెలిసిందే. భక్తుల రద్దీకి తగినవిధంగా లడ్డూలు నిల్వ ఉంచుకునేలా కూడా చర్యలు చేపట్టారు

# 30న విశాఖలో జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం

● రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 15వేల మందికి ఆహ్వానం ● భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు డిప్యూటీ సీఎం పవన్ రోడ్ మ్యాప్
● విశాఖలో మీడియా సమావేశం నిర్వహించిన మంత్రి నాదెండ్ల



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ జనసేన పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం ఈ నెల 30న సాయంత్రం 3 గంటలకు విశాఖపట్నం మున్సిపల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల నుంచి 15 వేల మందికి పైగా పార్టీ నాయకులు, వీరమహిళలు, క్రియా వాలంటీర్లు హాజరవుతారని వెల్లడించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి 12 కమిటీలు నియమించామని, ప్రతి కమిటీలో శాసనసభ్యులు, కార్పొరేషన్ల చైర్మన్లు, సీనియర్ నాయకులను భాగస్వామ్యం చేశామని వివరించారు. ఈ వేదిక నుంచే పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కార్యకర్తలకి భవిష్యత్తు కార్యాచరణపై దిశానిర్దేశం చేస్తారని, పార్టీ కార్యక్రమాల నిర్వహణ, కూటమి స్ఫూర్తిని, కూటమి ప్రభుత్వ విధానాల్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడంపై కార్యకర్తలకి రోడ్ మ్యాప్ ఇస్తారని తెలిపారు. మంగళవారం సాయంత్రం విశాఖపట్నం పౌర గ్రంథాలయం లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "జనసేన పార్టీకి 12.43 లక్షల క్రియాశీలక సభ్యత్వం ఉంది. సభ్యత్వ నమోదుకు జన నాయకులు, వీర మహిళలు, క్రియా వాలంటీర్లు అహర్నిశలు కష్టపడ్డారు. వీరందరితో సమావేశం ఏర్పాటు చేయాలని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సూచనలు మేరకు విశాఖపట్నంలో సమావేశానికి ఏర్పాట్లు చేస్తున్నాం. రెండు, మూడు రోజులుగా మా పార్టీ నాయకులు విశాఖపట్నంలోని చాలా ప్రాంతాలను పరిశీలించి చివరకు మున్సిపల్ స్టేడియంను ఖరారు చేశారు. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ నుంచి వచ్చే కార్యకర్తలతో ఆ రోజు పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తాం.

**అరాచకపాలనకు ఎదురొడ్డి నిలబడ్డాం :** ఐదేళ్ల వైసీపీ పాలనలో వ్యవస్థలు పూర్తిగా నాశనమయ్యాయి. వారి అరాచక పాలనను బలంగా ఎదురొడ్డి ప్రజల పక్షాన నిలబడ్డాం. వైసీపీ అధికారంలోకి రాగానే కృత్రిమ ఇసుక కొరత సృష్టించి భవన నిర్మాణ కార్మికుల కడుపు కొట్టింది. వారు ఆత్మహత్యలు చేసుకునేలా చేసింది. వైసీపీ వచ్చిన నాలుగు నెలల్లోనే భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా పవన్ కళ్యాణ్ మద్దిలపాలెం నుంచి తెలుగు తల్లి విగ్రహం వరకు లాంగ్ మార్చ్ నిర్వహిస్తే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు మన రాష్ట్రమే కాకుండా దేశం మొత్తం ఇటు వైపు చూసేలా చేశారు. అటువంటి అనుబంధం ఉన్న విశాఖలోనే కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించాలని తలపెట్టాం. భవిష్యత్తులో ఏ విధంగా ముందుకు వెళ్లాలి? ఎటువంటి కార్యాచరణను అనుసరించాలి? రాష్ట్ర ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే విధంగా పవన్ శానిర్దేశం చేస్తారు.

**ప్రజలకు మేలు చేసేలా పాలన :** 2024 సార్వత్రిక ఎన్నికలకి ముందు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలనివ్వను అని పవన్ కళ్యాణ్ ఆ రోజు ప్రకటించి కూటమికి నాంది పలికారు. రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ముందుకు వెళ్లారు. ఎన్నికల్లో ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారు. జనసేన పార్టీ పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయాన్ని కట్టబెట్టారు. 21 శాసనసభ స్థానాలు, రెండు పార్లమెంట్ స్థానాల్లో గెలిపించి పార్టీకి వంద శాతం స్ట్రైక్ రేటుతో అఖండ విజయం అందించారు. ప్రజలు ఎంతో నమ్మకంతో అందించిన విజయాన్ని వారికి మరింత మేలు చేసే విధంగా పాలన చేసి చూపిస్తాం. కేంద్రం నుంచి అందుతున్న సహాయం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పనులను ప్రజల దగ్గరకు తీసుకెళ్తాం.

**చిత్తశుద్ధితో ఉన్నాం :** విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో అందరికంటే ముందు డిప్యూటీ సీఎం పవన్ ఢిల్లీ వెళ్లి బీజేపీ పెద్దలను కలిసి వినతిపత్రం అందించారు. విశాఖ ఉక్కు కర్మాగారం దేశంలోని మిగతా కర్మాగారాల లాగా కేవలం ఒక పరిశ్రమగా మాత్రమే చూడొద్దని, విశాఖ ఉక్కు ఆంధ్రుల ఆత్మ గౌరవం అని చెప్పారు. ఆనాడు కార్మికులతో సమావేశంలో కూడా అఖిలపక్ష నాయకులు అందరం కలిసి ఢిల్లీ వెళ్దామని పిలుపునిస్తే... ఒక్కరు కూడా ముందుకు రాలేదు. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారు. విశాఖ ఉక్కు పరిశ్రమ విషయంలో కేంద్ర ప్రభుత్వంతో చర్చించి మన ప్రాంతానికి, మన బిడ్డలకు మేలు జరిగే విధంగా పవన్ అండగా నిలబడతారు. మా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేద"న్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ పి.హరిప్రసాద్, శాసనసభ్యులు చెన్నుబోయిన వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, నిమ్మక జయకృష్ణ, రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ చైర్మన్ పాలవలస యశస్వి, తదితరులు పాల్గొన్నారు.

## నేడు రతన్ టాటా ఇన్నోవేషన్ ను ప్రారంభించనున్న సీఎం

మంగళగిరిలో ఏర్పాట్లు చేస్తున్న అధికారులు



ఏపీ స్టేట్ బ్యూ రో, కరస్పాండెంట్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు ఈ నెల 20 వ తేది మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ నందు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ( ఆర్ టీ ఐ ఎచ్ ) ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు. అందుకు సంబంధించి ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ , ముఖ్యమంత్రి కార్యక్రమాల కో ఆర్డినేటర్, శాసనమండలి సభ్యులు పెందుర్తి వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ ప్లానింగ్ శాఖ అనంత శంకర రావు, ఎండి , ఇన్నోవేషన్ సొసైటి సీఈఓ ఏ.సూర్య తేజ , సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజ , తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సింహ , సిఎంఓ కార్యాలయ అధికారి ఇక్బాల్ సాహెబ్ తో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి సంబంధించి సీటింగ్ , సభా స్థలి , పీఏ సిస్టమ్ ఏర్పాట్లు , మీడియా గ్యాలరీ , వాహనాల పార్కింగ్ , స్టాల్స్ ఏర్పాట్లు , పీఏ సిస్టమ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలు అందజేశారు. ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించేలా చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే కంపెనీలు రూపొందించిన రోబో ను పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని పకడ్బంధీగా నిర్వహించి విజయవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ పరిశీలనా కార్యక్రమంలో యంటీయంసీ కమిషనర్ అలీం బాషా, మంగళగిరి , కాకుమాను పొన్నూరు తహసిల్దార్లు కే. దినేష్ రాఘవ, వెంకట స్వామి , జియా ఉల్ హక్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి కుటుంబంలో విషాదం

● జయకృష్ణ భార్య పద్మజ కన్నుమూత.. ● సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ సంతాపం

హైదరాబాద్: నందమూరి కుటుంబం (ఎన్టీఆర్ కుటుంబం)లో విషాదం చోటుచేసుకుంది. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత నందమూరి తారక రామారావు పెద్ద కోడలు, నందమూరి జయకృష్ణ సతీమణి పద్మజ మంగళవారం (ఆగస్టు 19న) తెల్లవారుజామున కన్నుమూశారు. పద్మజ వయసు 73 సంవత్సరాలు కాగా, ఆమె గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది కలగడంతో నేటి తెల్లవారుజామున హుటాహుటిన ఆసుపత్రికి వచ్చింది. వైద్యులు చేసిన ప్రయత్నాలు ఫలించక చికిత్స పొందుతూ నందమూరి పద్మజ తుదిశ్వాస విడిచారు. జయకృష్ణ, పద్మజ దంపతుల కుమారుడే హీరో చైతన్యకృష్ణ.నందమూరి పద్మజ దగ్గుబాటి వెంకటేశ్వరరావుకు చెల్లెలు. పద్మజ మృతితో నందమూరి కుటుంబంలో విషాదఛాయలు అలుముకుంటున్నాయి. సమాచారం అందుకున్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మధ్యాహ్నానికి హైదరాబాద్కు చేరుకోనున్నారు. రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఢిల్లీ నుంచి హైదరాబాద్కు రానున్నారని సమాచారం. నందమూరి కుటుంబసభ్యులు ఒక్కొక్కరుగా హైదరాబాద్కు చేరుకుంటున్నారు.మంత్రి ఏపీ లోకేష్ సంతాపం మామయ్య నందమూరి జయకృష్ణ సతీమణి, నందమూరి పద్మజ అత్త కన్నుమూశారన్న వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందన్నారు ఏపీ మంత్రి లోకేష్. మాకు అన్నివేళలా అండగా నిలిచే పద్మజ అత్త ఆకస్మిక మృతి మా కుటుంబానికి తీరని లోటు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.



పెద్దమ్మ లేని లోటు తీరనిది..

పెద్దమ్మ పద్మజ హఠాన్మరణంతో నారా బ్రాహ్మణి దిగ్భ్రాంతికి కృషి చేశారు. పెద్దమ్మ ఆత్మకు శాంతి కలగాలని, కన్నీటి నివాళులు అర్పిస్తున్నాను. పెద్దమ్మ లేని లోటు తీరనిది. ఈ విషాద సమయంలో పెదనాన్న నందమూరి జయకృష్ణ, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించారు.

# వంద మార్కులతో హాస్టళ్ల పనితీరు అంచనా



● విభాగాల వారీగా మార్కులు కేటాయింపు ● విద్యార్థుల హాజరుకు 10 మార్కులు
● ఉత్తీర్ణతా శాతానికి 40 మార్కులు ● పీ-4 మోడ ల్ అమలుకు 6 మార్కులు అత్యధిక మార్కులు సాధించిన వార్డెన్లకు బదిలీలు, పదోన్నతుల్లో ప్రాధాన్యం
● బీసీ విద్యార్థులకు నాణ్యమైన విద్యే లక్ష్యం : మంత్రి సవిత

విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన బార్ పాలసీ దరఖాస్తుదారులకు వరంలా మారిందని, లైసెన్స్ ఫీజులో భారీ తగ్గింపుతో పాటు లైసెన్స్ ఫీజును బార్ యజమానులు ఆరు సులభ వాయిదాల్లో చెల్లించే సదుపాయం కల్పించడంతో వారికి ఆర్థికంగా లాభదాయకంగా మారనుందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. గతంలో బార్ లైసెన్స్ దారులు ఫీజు మొత్తాన్ని ఒకేసారి చెల్లించాల్సిరావడం వారికి ఆర్థికంగా భారమైందన్నది వాస్తవమన్నారు.
బార్ లైసెన్స్ ఫీజులో భారీ తగ్గింపు దరఖాస్తుదారులకు గొప్ప వరమని, అంతేకాకుండా ఎక్కువ మంది దరఖాస్తుదారులను ఆకర్షించే అవకాశం కల్పిస్తుందన్నారు. ఉదాహరణకు కడపలో బార్ లైసెన్స్ ఫీజు గతంలో రూ. 1.97 కోట్లు ఉండగా, ఇప్పుడు రూ. 55 లక్షలకు తగ్గించారు. అదేవిధంగా అనంతపురంలో లైసెన్స్ ఫీజు రూ. 1.79 కోట్ల నుండి రూ. 55 లక్షలకు, తిరుపతిలో రూ. 1.72 కోట్ల నుండి రూ. 55 లక్షలకు, ఒంగోలులో అంతకుమునుపు రూ. 1.4 కోట్ల నుండి రూ. 55 లక్షలకు తగ్గించడం జరిగిందన్నారు. అలాగే లైసెన్స్ దారులు ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించే సదుపాయం కల్పించారు. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరులో బార్ లైసెన్స్ ఫీజు గతంలో రూ. 71 లక్షల ఉండగా రూ. 35 లక్షలకు తగ్గించారని వివరించారు.
కొత్త బార్ విధానంలో దరఖాస్తు రుసుము రూ. 5 లక్షలకు తగ్గించగా, అంతకుమునుపు విధానంలో తొంభై శాతం పట్టణ స్థానిక సంస్థల్లోని బార్లు రూ.5 లక్షలకు మించి దరఖాస్తు రుసుము చెల్లించాల్సి వచ్చేదన్నారు.అంతకుమునుపు విశాఖపట్నం, విజయవాడ, రాజమహేం ద్రవరం, నెల్లూరు, గుంటూరులో 362 బార్లకు ప్రతి దరఖాస్తుకు రూ. 10 లక్షల దరఖాస్తు రుసుము ఉండేదని, మదనపల్లె, చీరాల, బాపట్ల, ఒంగోలు వంటి చిన్న మునిసిపాలిటీలలో దాదాపు 399 బార్లకు దరఖాస్తు రుసుము రూ. 7.5 లక్షలు ఉండేదని, ఇప్పుడు రాష్ట్రం అంతటా ఏకరూపంగా రూ. 5 లక్షల దరఖాస్తు రుసుము నిర్ధారించడం జరిగిందన్నారు. ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడానికి బార్ లైసెన్సులను బహిరంగ లాటరీ ద్వారా కేటాయిస్తామని చెప్పారు. బార్ కార్యకలాపాలను లాభదాయకంగా మార్చేందుకు లైసెన్స్ ఫీజుని నిర్ణయించామని అన్నారు. యాభై వేల జనాభా వరకు ఉన్న పట్టణాలకు రూ. 35 లక్షలు, యాభై వేలకు మించి ఐదు లక్షల వరకు జనాభా ఉన్న చోట్ల రూ. 55 లక్షలు మరియు ఐదు లక్షలకు మించిన జనాభా ఉన్న నగరాలకు రూ. 75 లక్షల ఫీజు నిర్ధారించామని, ఇది రిటైల్ ఎ4 షాపులతో పోలిస్తే 26% నుండి 48% వరకు తక్కువ అని తెలిపారు.

BRANCH SHIFTING
మా విలువైన కస్టమర్ల కోసం, మా
VIJAYAWADA - KAMAIAH THOPPU
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
20.11.2025 నుండి మార్చబడు
తుంది. నూతన చిరునామా క్రింద
ఇవ్వబడినది;
Muthoot Finance Ltd
Ground Floor, D.No. 17-6-360,
Uma Sankar Nagar,
Beside Rathnadeep Super Market,
Kamaiah Thoppu, NTR District,
Andhra Pradesh State, Pin - 520 007.
Phone No - 08662551966,
09188904204, 08138911157.
Email id - mgkam2118@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే
దయచేసి 0484 4804074
కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు
మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# మధ్యతరగతికి దీపావళి!

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించిన జీఎస్టీ పునర్వ్యవస్థీకరణ దేశ ఆర్థిక దిశలో కీలక మలుపు అని చెప్పవచ్చు. ఇప్పటి వరకు ఉన్న క్లిష్టమైన పన్ను స్లాబ్లు, అధిక రేట్లు, వర్గీకరణ సమస్యలు మధ్యతరగతి కుటుంబాలపై భారం మోపుతున్నాయి. ముఖ్యంగా విద్యుత్ పరికరాలు, గృహోపకరణాలు, కార్లు, ఇన్సూరెన్స్ ప్రీమియంల వంటి రోజువారీ అవసరాలపై అధిక జీఎస్టీ కారణంగా మధ్యతరగతి ప్రజలు ఎక్కువ ఖర్చు చేయాల్సి వస్తోంది. కొత్తగా ప్రతిపాదించిన జీఎస్టీ సంస్కరణలతో ఈ భారం తగ్గి, సరళమైన పన్ను విధానం, తక్కువ ధరల వస్తువులు, సులభమైన ప్రక్రియలు అందుబాటులోకి రానున్నాయి. ఈ సంస్కరణలు కేవలం పన్ను వ్యవస్థను సులభతరం చేయడమే కాకుండా, మధ్యతరగతి జీవనశైలిని మెరుగుపరచే దిశగా గొప్ప ఉపశమనాన్ని అందించనున్నాయి.భారతదేశ అభివృద్ధి యాత్రలో మధ్యతరగతి అనేది ఎప్పుడూ వెన్నెముకలాంటిదే. పన్నులు క్రమం తప్పకుండా చెల్లిస్తూ, విద్య, వైద్యం, ఇల్లు, గృహోపకరణాలు అన్నీ తమ శ్రమతో సమకూర్చుకునే ఈ వర్గం, ఎన్నాళ్లుగానో అధిక పన్నుల భారంతో ఇబ్బంది పడుతోంది. ఏ వస్తువు కొనాలన్నా జీఎస్టీ రూపంలో అదనపు ఖర్చు చేయాల్సి రావడం, ఆర్థిక ప్రణాళికలో పెద్ద అడ్డంకిగా మారింది. విద్యుత్ పరికరాల నుండి చిన్న కార్ల వరకు, ఇన్సూరెన్స్ ప్రీమియం నుండి నిత్యావసర వస్తువుల వరకు ప్రతి దానిపైన అధిక పన్నులు మధ్యతరగతి జీవన ప్రమాణాలను తగ్గించాయి.ఇలాంటి సమయంలో ప్రధానమంత్రి మోడీ ప్రకటించిన తాజా జీఎస్టీ సంస్కరణలు మధ్యతరగతికి నిజమైన "దీపావళి బహుమతి' 'గా మారబోతున్నాయి. పన్ను స్లాబ్లు తగ్గడం, వస్తువుల ధరలు చౌక కావడం, సులభమైన విధానాలు అమల్లోకి రావడం వంటివి, ఈ వర్గానికి ఆర్థిక ఊరటను అందించడమే కాకుండా భవిష్యత్తుపై నమ్మకాన్ని కూడా పెంచుతున్నాయి. ఈ పునర్వ్యవస్థీకరణ కేవలం ఆర్థిక నిర్ణయం మాత్రమే కాదు, కోట్లాది మధ్యతరగతి కుటుంబాల కలల జీవనానికి కొత్త వెలుగును నింపే ఆరంభం కూడా.తాజా జీఎస్టీ పునర్వ్యవస్థీకరణ లో ముఖ్యమైన అంశం పన్ను స్లాబ్ల సరళీకరణ. ఇప్పటి వరకు 5%, 12%, 18% మరియు 28% అనే నాలుగు ప్రధాన స్లాబ్లు ఉండేవి. దీని కారణంగా అనేక వస్తువులు ఎక్కువ పన్ను కిందకి వచ్చి, వినియోగదారులు అధిక ఖర్చు చేయాల్సి వచ్చేది. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 12% మరియు 28% స్లాబ్లను తొలగించి, 5% మరియు 18% అనే రెండు ప్రధాన స్లాబ్లను మాత్రమే కొనసాగించాలని నిర్ణయించింది. లగ్జరీ వస్తువులు మరియు మద్యపాన పదార్థాలపై మాత్రం 40% 'సిన్ టాక్స్' కొనసాగుతుంది. ఈ మార్పు వల్ల ఇంతవరకు అధిక పన్ను కింద ఉన్న అనేక వస్తువులు తక్కువ పన్ను స్లాబ్లోకి వస్తాయి. దీని ద్వారా మధ్యతరగతి కుటుంబాల ఖర్చు గణనీయంగా తగ్గుతుంది. కరోనా మహమ్మారి ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఒక విపత్తులా 2019-22 మధ్య విరుచుకుపడింది. దీనితో వాణిజ్య వ్యవహారాలు ఆగిపోయి, సరుకు సరఫరా చైన్లలో విఘాతం ఏర్పడింది. అనేక మధ్యతరగతి కుటుంబాలు తమ ఆదాయాన్ని కోల్పోయి, రుణాలు తీసుకోవలసి వచ్చింది. చిన్న వ్యాపారాలు మూతపడిపోయి, ఉద్యోగాలు లేకపోవడంతో మధ్యతరగతికి ఆర్థిక ఒత్తిడి తీవ్రంగా పెరిగింది. ఈ సమయంలో వారిలో నిత్యావసర వస్తువుల కొనుగోలుకు కూడా తగిన సామర్థ్యం ఉండడం లేదు.తర్వాత , రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మధ్య ప్రభుత్వాల విధించిన రవాణా నియంత్రణలు మరియు టారిఫ్ల కారణంగా అంతర్జాతీయ సరుకు సరఫరా ఖర్చులు పెరిగా యి. ఇంధన, ఆహారం, ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలు గణనీయంగా పెరిగాయి. ఇది మధ్యతరగతి కుటుంబాల జీవన ఖర్చులను మరింత పెంచింది. సాధారణ వ్యక్తులు నెల చివరికి అవసర వస్తువులను కొనుగోలు చేయడానికి కూడా కష్టపడే పరిస్థితి వచ్చింది.ఇలాంటి పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం పన్ను విధానంలో సులభతరం, సరళీకరణ, మరియు తక్కువ రేట్ల మార్గాన్ని తీసుకోవడం ద్వారా మధ్యతరగతికి ఉపశమనాన్ని అందించే అవకాశాన్ని సృష్టించింది. కొత్త జీఎస్టీ రిఫార్మ్స్ 5% మరియు 18% ప్రధాన స్లాబ్లను మాత్రమే కొనసాగించడం ద్వారా, అధిక పన్ను కింద ఉన్న వస్తువులు ఇప్పుడు తక్కువ పన్ను కిందకి వస్తాయి. చిన్న కార్లు, గృహోపకరణాలు, విద్యుత్ పరికరాలు, ఇన్సూరెన్స్ వంటి వస్తువుల ధరలు తగ్గడం వలన మధ్యతరగతి కుటుంబాలు తాము కోల్పోయిన ఆర్థిక సామర్థ్యాన్ని తిరిగి పొందగలుగుతాయి. అలాగే, రిటర్న్ సులభతరం కావడం, ముందే నింపబడిన ఫార్మ్స్, రిఫండ్ల వేగవంతం చేయడం వంటి ప్రక్రియలు వ్యాపారవేత్తలకు, చిన్న మధ్యతరగతి వ్యాపారులకు తక్షణంగా లాభాలను అందిస్తాయి. ఈ విధంగా వారు తక్కువ ఖర్చుతో ఎక్కువ వస్తువులు, సేవలను పొందగలుగుతారు. దీని ఫలితంగా వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి, పొదుపు మరియు వినియోగ సామర్థ్యం పెరుగుతుం ది.మొత్తానికి, కరోనా, యుద్ధాలు, అంతర్జాతీయ టారిఫ్ల వల్ల మధ్యతరగతి పడిన ఆర్థిక ఒత్తిడి ఈ జీఎస్టీ రిఫార్మ్స్ ద్వారా కొంతమేర ఉపశమనం పొందబోతోంది. పన్ను భారం తగ్గడం, సరళమైన వ్యవహార ప్రక్రియలు, చౌకగా వస్తువులు అందుబాటులోకి రావడం వలన మధ్యతరగతి కుటుంబాలు సులభంగా జీవనవిధిని కొనసాగించగలుగుతాయి. ఇది కేవలం ఖర్చు తగ్గించడం మాత్రమే కాదు, భవిష్యత్తుపై నమ్మకాన్ని, ఆర్థిక స్థిరత్వాన్ని మరియు సామాజిక సౌభాగ్యాన్ని కూడా పెంచుతుంది. ప్రతి మధ్యతరగతి కుటుంబానికి జీఎస్టీ రిఫార్మ్స్ నేరుగా లాభాలు అనేక రకాలుగా ఉంటాయి. మొదటగా, చిన్న గృహోపకరణాలు, విద్యుత్ పరికరాలు, చిన్న కారు వంటి వస్తువుల ధరలు తగ్గడం వల్ల, ఈ కుటుంబాలు తక్కువ ఖర్చుతో అవసరాలను తీర్చగలుగుతాయి. ఉదాహరణకి, ఒక చిన్న మధ్యతరగతి కుటుంబం కొత్త ఫ్రిజ్ కొనుగోలు చేయాలని భావిస్తే, జీఎస్టీ తగ్గింపుతో ఇప్పటికే ₹10,000-₹15,000 వర కు ఆదా అవుతుంది. ఇలాంటివి కేవలం గృహోపకరణాలకే కాకుండా, పిల్లల చదువు, ఆరోగ్య బీమా, చిన్న ఇన్సూరెన్స్ పాలసీలపై కూడా వర్తిస్తాయి.కొత్త విధానాల్లో రిటర్న్ సులభతరం కావడం, రిఫండ్ వేగవంతం కావడం వల్ల, చిన్న వ్యాపారాలు, గృహోపాధ్యాయులు, ఫ్రీలాన్స్ ఉద్యోగులు తక్షణంగా ఆర్థిక లాభాన్ని పొందగలుగుతారు. ఉదాహరణకి, ఒక చిన్న వ్యాపారి తన వస్తువుల అమ్మకాలపై జీఎస్టీ రిఫండ్ కోసం నెలల తరహా వేచిచూడాల్సి ఉండేది, ఇప్పుడు రిటర్న్ ఫార్మ్స్ ముందే నింపబడినవిగా రావడం వల్ల కొన్ని రోజుల్లోనే రిఫండ్ పొందవ చ్చు. ఇది వారి వర్కింగ్ క్యాపిటల్ పెంచి వ్యాపారం మరింత మెరుగ్గా నడిపే అవకాశం కల్పిస్తుంది.

మూడవది, ధరలు తగ్గడం వలన, మధ్యతరగతి కుటుంబం పొదుపు చేయగలిగే సామర్థ్యం పెరుగుతుంది. ఆదాయం అలాగే ఉండి, ఖర్చులు తగ్గితే, పిల్లల భవిష్యత్తు కోసం పొదుపు, రుణాలను చెల్లించడం, లేదా కొత్త బృహత్తర ప్రాజెక్టులు మొదలు పెట్టడం వంటి అవకాశాలు ఏర్పడతాయి. ఉదాహరణగా, చిన్న కుటుంబం రోజువారీ అవసర వస్తువులపై ₹2,000-₹3,000 ఆదా చేస్తే, ప్రతి నెల ఆ పొదుపుతో పిల్లల చదువుకు, ఆరోగ్య ఖర్చులకు ఉపయోగించుకోవచ్చు.అదనంగా, దేశ ఆర్థిక వ్యవస్థలో సానుకూల ప్రభావం వలన, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి. వినియోగం పెరగడం, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందడం వలన, మధ్యతరగతి ఉద్యోగస్థుల స్థిరమైన ఆదాయం పెరుగుతుంది. దీని ఫలితంగా, వారి ఆర్థిక స్థిరత్వం మాత్రమే కాకుండా, సామాజిక స్థిరత్వం, కుటుంబాల ఆనందం కూడా పెరుగుతుంది.మొత్తానికి, కొత్త జీఎస్టీ రిఫార్మ్స్ కేవలం పన్ను తగ్గింపులు మాత్రమే కాదు, మధ్యతరగతి జీవనశైలిని మెరుగుపరచడం, వారిని కొత్త ఆర్థిక అవకాశాలకు అనుగుణంగా తయారు చేయడం, భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంచడం వంటి విస్తృత ప్రయోజనాలను కూడా అందిస్తున్నాయి. గత కరోనా, యుద్ధాలు, టారిఫ్ల కారణంగా పడిన ఆర్థిక ఒత్తిడి ఈ సంస్కరణల ద్వారా తగ్గి, మధ్యతరగతి ప్రజలు సులభంగా, స్థిరంగా జీవించగలుగుతున్నారు.మోడి ప్రభుత్వం ఇలాంటివే మరికొన్ని చేపడితే భారత దేశ మధ్యతరగతి ప్రజల పురోగతి వేగంగా ఉంటుంది.

తాజా జీఎస్టీ రిఫార్మ్స్ మధ్యతరగతికి నిజమైన ఆర్థిక ఉపశమనం. పన్ను స్లాబ్లు తగ్గించడం, వస్తువుల ధరలు చౌకగా మారడం, ప్రక్రియలు సులభతరం కావడం వలన వారి ఖర్చులు తగ్గి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. చిన్న వ్యాపారాలు, మధ్యతరహా పరిశ్రమలు అభివృద్ధి చెందడం ద్వారా ఉద్యోగాలు పెరుగుతూ కుటుంబాలకు స్థిరమైన ఆదాయం వస్తుంది. ఈ సంస్కరణలు మధ్యతరగతిని ఆర్థిక ఒత్తిడినుండి విముక్తం చేసి, భవిష్యత్తుపై నమ్మకాన్ని పెంపొందించే సమగ్ర మార్గం అవుతాయి.

# కొత్త జిల్లాలు వద్దు .. ఎంపి నియోజకవర్గ హద్దే ముద్దు


రామ్ గోపాల్
హైదరాబాద్


- జిల్లాలంటూ కూటమి కొత్త పల్లవి దేనికి సంకేతం
- ఇప్పటికీ అనేక జిల్లాలలో కార్యాలయాలు కరువు
- దూరాభారాలను సాంకేతికతతో అధిగమించాల్సిన అవసరం
- అయినా లేని ఇబ్బందులు కొని తెచ్చుకుంటున్న చంద్రబాబు సర్కారు
- జనంలో అసంతృప్తి ని అందిపుచ్చుకునేందుకు విపక్షం సిద్ధం
- పారిశ్రామికవర్గాలలోనూ ఆందోళనలు అధికమయ్యే ఆస్కారం

ప్రజలకు వివిధ పనులకోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూతిరగటం, ఎన్ని సార్లు వెళ్లినా, రేపు మాపంటూ అధికారుల విదిలింపులు, పని కావాలంటే చేతులు తడపాల్సిందేనన్న అప్పటి క్రింది స్థాయి ఉద్యోగుల హూంకరింపులు, ఛీంకరింపులతో ప్రజలకు పెరుగుతున్న వ్యయ ప్రయాసలు గమనించిన అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు తాలూకాలు తీసివేసి మండల వ్యవస్థ ఏర్పరచడంతో పాటు, కార్యాలయాల చుట్టూ తిరిగే వెతలు తగ్గించేలా కార్యాలయాలన్నీ ఒకే చోట ఉండేలా చూస్తూ ఆఫీస్ కాంప్లెక్సు నిర్మాణంతో ప్రజల కష్టాలు కొంత మేరైనా తీరాయి. పాలన ప్రజలకు చేరువ కావటంతో చాలా మేలు జరిగిందన్నదీ వాస్తవం . అంతవరకు కార్యాలయాలకే పరిమిత మైన అధికారులు అందుబాటులోకి వచ్చే పరిస్థితులు కల్పించబడ్డాయన్నది వాస్తవం. దీనికి తోడు అనేకమంది రాజకీయ ఆసక్తి ఉన్నావరికి గ్రామ స్థాయి నుంచి ఎంపీటీసీలు, జెడ్ పిటిసిలుగా పదవులు లభించాయి. నాటి రాజకీయం కొత్త పుంతలు తొక్కేందుకు బాటలు పడ్డాయి కూడా. నిరుద్యోగులకు కొత్త ఉద్యోగాల కల్పన జరిగటంతో కార్యాలయాలకు వచ్చి పోయేవారు పెరగటంతో రియల్ ఎస్టేట్ అభివృద్ధి తో పాటు పలు వ్యాపారాలలోనూ అభివృద్ధి పెరిగిందన్నది నిజం. .ప్రజలు ఎన్టీఆర్ని పాలనని, నాటి వ్యవస్థని చిరకాలం గుర్తు పెట్టుకున్నారన్నది జగమెరిగిన సత్యం.

అయితే తదుపరి పాలకులు కూడా ప్రజలకు పాలనా వ్యవస్థలను అందుబాటులో ఉంచేందుకు పలు మార్పులు చేసినా ఇప్పటికీ ఎక్కడా మండల వ్యవస్థలో మాత్రం మార్పు చేయలేదు. మండల వ్యవస్థని వ్యతిరేకించిన కాంగ్రెస్ సర్కారులు సైతం ఆ వ్యవస్థని కదిలించకుండానే తాలుకా వ్యవస్థని తిరిగి తీసుకువచ్చింది. ఏది ఏమైనా ఏ ప్రభుత్వమైనా తమ పాలనా పరిమళాలు ప్రజలకు చేరువు చేసేందుకు తమదైన శైలిలో ప్రయత్నాలు చేస్తూనే వచ్చాయి.

**ఇక అసలు విషయానికి వస్తే...** ఏపీలో ఇప్పుడు మళ్లీ కొత్త జిల్లాల ఏర్పాటుపై చంద్రబాబుసర్కారు ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఏపీలో ప్రస్తుతం ఉన్న 26 జిల్లాలు 32కి పెంచాలన్న భావనలో చంద్రబాబు ఉన్నట్టు వినిపిస్తోంది. పలు జిల్లాల పేర్లతో సహా.. సరిహద్దుల మార్పు దిశగా కసరత్తు జరుగుతోంది. మండలాల విషయంలోనూ అభ్యంతరాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం డిసైడ్ అయింది. ఇందులో భాగంగానే కొత్త జిల్లాల ఏర్పాటు కోసమంటూ ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసింది. ఈ . జిఒఎంలో సభ్యులుగా మంత్రి అనగానితో పాటు నారాయణ, అనిత, బిసి జనార్ధనరెడ్డి, నిమ్మల రామానాయుడు, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ యాదవ్ లను నియమించారు. ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మేధావుల నుంచి జిల్లాల పునర్విభజనకు సంబంధించిన అంశాలపై ఈ కమిటీ వినతులు స్వీకరించనుందని ప్రకటించింది. అలాగే వివిధ ప్రాంతాలలో పర్యటించి జిల్లాల ఏర్పాటు, భౌగోళిక పరిస్థితులను పరిశీలించి ఓ నివేదిక రూపొందించి ప్రభుత్వానికి ఇవ్వనున్నారని ప్రభుత్వ వర్గాలు చెపుతున్నాయి.

కాగా ప్రతిపాదిత కొత్త జిల్లాలుగా పలాస, అమరావతి, మార్కాపురం, గూడూరు, మదనపల్లె, రాజంపేట మారనున్నట్లు తెలిసింది. ముఖ్యంగా రాజధాని అమరావతిని ఒక ప్రత్యేక జిల్లాగా ప్రకటించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే అమరావతిని జిల్లాగా ప్రకటించడం ద్వారా రాజధాని ప్రాంత అభివృద్ధికి మరింత ప్రాధాన్యత లభిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ ప్రతిపాదన వరల్డ్ బ్యాంక్, ఆసియా డెవలప్మెంట్ బ్యాంక్ (ఏడీబీ) నిధులతో అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులకు మరింత ఊతం ఇస్తుందని అంచనా వేస్తున్నారు.

**జిల్లాల ఏర్పాటుకు ఉపసంఘం**

ఇందుకు ప్రధాన కారణం చంద్రబాబు ఎన్నికల పర్యటనల్లో జిల్లాల ఏర్పాటు తీరుపై అనేక సమస్యలు రావటంతో వైసిపి పాలనలో కొన్ని జిల్లాల పేర్లు, రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు, మండలాల విలీనంతోపాటు భౌగోళిక అంశాల ఎంపిక ప్రక్రియ లోప యిష్టంగా జరిగిందని తాము అధికారంలోకి వస్తే లోపాలను సరిచేస్తామని హామీలు ఇచ్చారు. జిల్లాల పునర్విభజన ప్రక్రియలో భాగంగా లోపాలను సరిచేసి, సూచనలతో కూడిన నివేదిక అందించాలని తొలుత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలనుకున్నా, మంత్రులకు భాగస్వామ్యం కల్పించడం ద్వారా ఇటు ప్రజలను, అటు కూటమి పార్టీలకూ కొంత బాధ్యత పంచినట్టు అవుతుందని భావించి అందుకు అనుగుణంగానే మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించారన్నది వాస్తవం. నెలలోగా ఇవ్వాలని సిఎం ఆదేశాలతో ఇప్పటికే తమ బృందాలతో ప్రయత్నాలు ఆరంభించింది. సెప్టెంబర్ 2 నాటికి ఈ గ్రీవెన్స్ సేకరణ ప్రక్రియ పూర్తవుతుందన్న లక్ష్యంతో పనిచేయటం ప్రారంభించింది. ఇందులో ఒకట్రెండు స్థానాల్లో మార్పులు, చేర్పులు ఉండొచ్చన్న గుసగుసలు ఇప్పటికే వినిపిస్తున్నాయి.

**గత సర్కారు హయాంలో**

అయితే జగన్ సర్కారు హయాంలో కొత్త జిల్లాల ఏర్పాటుకు అడుగు పడినపుడు తొలుత చాలా ప్రతి పాదనలు వచ్చినప్పటికీ పార్ల మెంటు నియోజకవర్గాన్ని యూనిట్ గా తీసుకుని జిల్లాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. 13 ఉమ్మడి జిల్లాలను.. 26 జిల్లాలుగా విభజించారు. అప్పట్లో జిల్లాల విభజన లో హేతుబద్ధత పాటించలేదన్న విమర్శ ఉంది. ప్రజాభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోకుండా జిల్లాల విభజన చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. కొన్ని చోట్ల వచ్చిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని 12 నియోజకవర్గాల్లో మండలాలను కొంత విభజించి కొన్ని మండలాలను ఒక జిల్లాలోనూ, కొన్ని మండలాలను మరొక జిల్లాల్లోనూ కలిపినప్పటికీ అసంతృప్తుల వెల్లువ తప్పలేదు. గత ప్రభుత్వం చేపట్టిన జిల్లాల విభజన వల్ల కొన్ని ప్రాంతాలు జిల్లా కేంద్రాలకు 150 కిలోమీటర్ల దూరంలో ఉండిపోయాయని, జిల్లాల ఏర్పాటును లోక్సభ నియోజకవర్గాల ఆధారంగా చేపట్టినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో స్థానిక అవసరాలు, భౌగోళిక సౌలభ్యం పరిగణనలోకి తీసుకోలేదనే విమర్శలు వచ్చాయి. ఉదాహరణకు, అరకు లోక్సభ నియోజకవర్గాన్ని పార్వతీపురం మన్యం, పాడేరు జిల్లాలుగా విభజించారు. ఇప్పుడు ఈ కమిటీ స్థానిక అవసరాలను, పరిపాలనా సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మార్పులు చేయనుందని అధికార వర్గాల నుంచి చెపుతున్న మాట.

**సర్కారు వాదనలు**

ప్రతి ఒక్క జిల్లాలో ఏర్పాటయ్యే కార్యాలయాలతో పాటు వ్యాపార, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా బాగా పెరుగుతాయన్నది వాస్తవం పరిపాలనకు సంబంధించి డీసెంట్రలైజేషన్ జరుగుతుంది . కొత్త జిల్లాల వల్ల ప్రజలకు మరింత మెరుగైన పాలన, శాంతిభద్రతలు, పారదర్శకత లభింభించే అవకాశం ఉందన్నది ప్రభుత్వ వాదన. కొత్త జిల్లాల ఏర్పాటు సంగతి సరే. ఇప్పుడున్న జిల్లాలలో చాలా వరకు జిల్లా కలెక్టరేట్, జిల్లా ఎస్పీ కార్యాలయాలు, మిగిలిన కేంద్రాలు పరాయి పంచలలో దేకుతున్నాయి. ఇప్పుడున్న జిల్లాలన్నింటికీ అధికారిక కేంద్రాల ఏర్పాటుపై దృష్టి కేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. కనీసం 15 ఎకరాల విస్తీర్ణంలో అన్నీ ఒకేచోట ఏర్పాటు కాబోతున్నాయి. వీటిని ఇంటిగ్రేటెడ్ గా ఏర్పాటు చేస్తే... అన్ని కార్యాలయాలు ఒకే చోట కనిపిస్తాయి. వీటికోసం ఎక్కడెక్కడో తిరగాల్సిన అవసరం లేకుండా ఒకేచోట ఉండేలా గొప్ప వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది వాస్తవం. కానీ ఆదిశగా అడుగు పడుతున్నట్టు కనిపించడంలేదు. భవిష్యత్ లో నూ ఇది జరుగుతుందా? కొటరీల సలహాలతో కొట్టుకుపోతుందా? అన్న సంశయం కూడా ఉంది

**తెలంగాణలో ...**

ఏపీలో కొత్త జిల్లాలల విషయంపై మల్లగుల్లాలు పడుతుంటే మన పక్కనున్న తెలంగాణ రాష్ట్రంలో 2016 అక్టోబర్లో కొత్త జిల్లాల ఏర్పాటు జరిగిన విషయాన్ని కూడా పరిగణలోనికి తీసుకోవాలి. ఎందకంటే ఇక్కడ అవసరం లేకున్నా.. ప్రజల డిమాండ్లకు అనుగ ుణంగా కొన్ని జిల్లాలను ఏర్పాటు చేశారనే వాదన ఉంది. ఉదాహరణకు ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్న సికింద్రాబాద్ లోక్ సభ స్థానాన్ని జిల్లాగా ఏర్పాటు చేయలేదన్న విమర్శ ఉంది. ఈ లోక్ సభ స్థాన పరిధిలోని ప్రజలు అధికారుల దర్శనం కోసం కిలోమీటర్ల కొలది పరుగులు తీస్తూ కార్యలయాల ముందు పడిగాపులు పడుతుండటం ఒక చిత్రం అయితే తొమ్మిది మండలాలతో ములుగును మాత్రం కొత్త జిల్లాగా ఏర్పాటు చేయటం మరో విచిత్రం. ఇలాంటి నిర్ణయాల కారణంగా తెలంగాణాలో కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల ఆశించిన స్థాయిలో ప్రయోజనాలు సిద్దించ లేదన్నది చేదు నిజం. పొలిటికల్ మైలేజ్ పెంచుకునే ప్రక్రియలో భాగంగా నాడు కేసీఆర్ సర్కారు తీసుకున్న ఈ జిల్లాల ఏర్పాటు కారనంగా వారు అనుకున్నది తగినంత రాలేదు సరికదా , ఆయా జిల్లాలలో ఆర్థిక అభివృద్ధి కూడా అంతగా జరగలేదన్నదీ వాస్తవం.

ఈ నేపథ్యంలోనే రేవంత్ రెడ్డి తన ఎన్నికల ప్రచారంలో జిల్లాల ఏర్పాటు ప్రక్రియ సరిదిద్దుతానంటూ హామీలు గుప్పించారు. ఈ క్రమంలో అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులకే జిల్లాల స్వరూపాన్ని మార్చేస్తామనే దిశగా సంకేతాలిచ్చారు. జిల్లాలు, రెవెన్యూ డివిజన్ల విభజన, మండలాల పునర్విభజనపై ఓ కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎం పగ్గాలు చేపట్టిన తొలి నాళ్లలో రేవంత్ రెడ్డి చెప్పినా ఇప్పటికీ అధికార పార్టీలో హడావిడి తప్ప ఆదిశగా ప్రయత్నాలు జరగలేదనిపిస్తోంది.

**పటిష్టమైన విద్యావ్యవస్థ**

ప్రతి జిల్లా కేంద్రంలో 200 ఎకరాలలో విద్యా వ్యవస్థకు సంబంధించి అధునాతనంగా కార్పొరేట్ విద్యావ్యవస్థను తలదన్నే విధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రజలకు అవసరమైన రవాణా వ్యవస్థ ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి జిల్లా కేంద్రంలో సమీకృత భవనాలు ఏర్పాటు చేసి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రకుల పేదలకు ఉపయోగపడే విధంగా ప్రైవేటు విద్యా వవస్థను తలదన్నే విధంగా ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ డిగ్రీ పీజీ కళాశాలలతో పాటు ఇంజనీరింగ్ ఐఐటి మెడికల్ విద్యా వ్యవస్థకు సంబంధించి పలు కళాశాలలు ఏర్పాటు చేస్తే సమాజంలో నెలకొన్న అసమానతలు రూపుమాపడంతో పాటు ప్రస్తుతం కొనసాగుతున్న పోటీ తత్వంలో మధ్యతరగతి నిరుపేద ప్రజలు ఎదుర్కొని వాళ్లకాళ్లపై వాళ్లు బతకాల్సిన అద్భుతమైన అవకాశం కల్పించిన వారవుతారు ఈ దిశగా అటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటు తెలంగాణ ప్రభుత్వాలు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.




నిజానికి తెలంగాణలో 17 లోక్ సభ నియోజకవర్గాలను జిల్లాలుగా ఏర్పాటు చేసే యోచనలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని అధికార పార్టీలోనే వినిపిస్తున్న మాట.. అంటే ప్రస్తుతం ఉన్న 33 జిల్లాలను కాస్తా 17కి కుదించాలన్న భావనలో అధికార గణం ఉందనిపిస్తోంది. జిల్లాల సంఖ్య తగ్గించడం మంచి ఆలోచనే కావచ్చు కానీ.. లోక్ సభ నియోజకవర్గాలను జిల్లాలుగా మార్చడం ద్వారా కొత్త సమస్యలు తలెత్తే అవకాశమూ లేకపోలేదు. ఉదాహరణకు మహబూబాబాద్ లోక్ సభ స్థానాన్ని తీసుకుంటే.. ఈ నియోజకవర్గం పరిధిలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లెందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు వస్తాయి. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను ములుగు జిల్లాలో కలిపడం ఇక్కడ ప్రస్తావనార్హం.

ఇప్పుడు మహబూబాబాద్ లోక్ సభ స్థానాన్ని జిల్లాగా మార్చే అవకాశం ఉంది. అంతెందుకు వాజేడు వాసులు మహబూబాబాద్ వెళ్లాలంటే 165 కి.మీ. ప్రయాణించాల్సిన అగత్యం. ఏర్పడుతుంది. ఇక భద్రాచలం, మహబూబాబాద్ మధ్య దూరం 110 కి.మీ. పైనే ఉంటుంది. ఇది ఖమ్మం, భద్రాచలం పట్టణాల మధ్య ఉన్న దూరానికి దాదాపు సమానం. ఇలాంటి సందర్భాల్లో జిల్లాల విభజనకు అర్థం గానీ, దాని వల్ల వచ్చే ప్రయోజనం కానీ ఉండదు. జిల్లాలను పునర్విభజించే యోచనలో గనుక ప్రభుత్వం ఉంటే.. పార్లమెంట్ నియోజకవర్గాలను జిల్లాలుగా మార్చడమే కాకుండా.. జిల్లా కేంద్రం నుంచి జిల్లాలోని చివరి మండలానికి ఉన్న దూరాన్ని పరిగణనలోకి తీసుకుంటే బాగుంటుందనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

**ఇప్పుడు తిరిగి ఏపీ జిల్లాల ఏర్పాటు విషయంలోకి వస్తే...**

అసలే ఆర్థికంగా కుదేలై పోయిన స్థితితో అధికారం అందుకున్న చంద్రబాబు ఉన్న జిల్లాలలో లోపాలు దిద్దుకుంటునే వాటి ఆర్థిక అభివృద్ధి తద్వారా రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నది ఎందుకు గమనించడంలేదె జనాలకు అర్థం కాలేదనుకుంటే పొరపాటే. అసలు భారతావనిలో విజన్ ఉన్న నాయకుడిగా, అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్గా పేరెన్నిక కగన్న చంద్రబాబు లాంటి నేతలు కూడా మేజువాణి బృందాల బారిన గత కొంత కాలంగా పడుతున్నట్టు కనిపిస్తోంది. గత సర్కారు కు 60కి పైగా ఎలాంటి చేతలు, మాటలు లేని సలహాదారులు రాష్ట్రానికి ఎలాంటి ఉపయోగం లేకున్నా... అనవసర సలహాలతో రాష్ట్రాలన్ని ఆర్థికంగా దిగజార్చార్చన్నది కళ్లముందు కనిపించే నిజం. అందుకే వైసిపి ప్రతిష్ఠ పూర్తి స్థాయి లో దిగజారి అధికార పగ్గాలను అందుకోలేక పోయింది సరికదా కనీసం ప్రతిపక్ష హోదాను కూడా దక్కించుకోలేక పోయిందన్నదీ వాస్తవం.

ఇలాంటి వాటి నుంచి గుణపాఠాలు నేర్చుకోవాల్సింది పోయి కింద పడ్డాక అప్పుడు అవకాశాలను వెతుక్కుందామన్నట్టు గత పల్లవినే చంద్రబాబు మళ్లీ అందుకోవచ్చనట్టుంది. తన చుట్టూ చేరిన కోటరీల మధ్య వారిస్తున్న అనవసర సలహాలతో ఇప్పటికే అనేక తప్పుడు నిర్ణయాలతో అనవసర రాద్ధాంతాలు ఎదుర్కొంటున్నారు. అది నిన్నటి పి4 విధానం కావచ్చు. తాజాగా కొత్త జిల్లాల ఏర్పాటు ప్రక్రియ కావచ్చు. వీటి కారణంగా జనంలో సంతృప్తి కొంత ఉంటుందన్నా, అసంతృప్తులు పెంచుకోవటం వల్ల తదుపరి పరిణామాలతో ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందన్నది వాస్తవం. చంద్రబాబు లాంటి మేధావి వీటిని ఓరకంట గమనించలేదనుకోలేం. ఐనా లేని ఊహాలోలాలలో విహరించేలా చేస్తు భ్రమలలో ఉంచగలిగే పక్కవాయిద్యకారులు కారణంగా మసిబారుతోంది.

**ఎక్కువ జిల్లాలతో ప్రజలకు ఇబ్బందులే**

పాలనా వికేంద్రీకరణలను భాగంగా కర్ణాటక రాష్ట్రంలో విస్తరించిన జిల్లాలలో పాలనా సౌలభ్యం కాకపోవడంతో పాటు ప్రజలకు మరిన్ని ఇబ్బందులు తలెత్తుతున్నాయని చెప్పవచ్చు. నిర్దిష్టమైన ప్రణాళికలతో కొత్త జిల్లాలు ఏర్పాటు చేయకపోవడం వలన ప్రజలకు కొత్త సమస్యలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా తెలంగాణ రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం పేరుతో 13 జిల్లాలను 33 జిల్లాలుగా విస్తరించి పరిపాలన వ్యవస్థలో ఇబ్బందులకు దళిత విధంగా తయారయింది. ఒక జిల్లాను రెండు జిల్లాల నుండి ఐదు జల్లాల వరకు విస్తరించి పరిపాలన సౌలభ్యం పేరుతో జిహెచ్ఎంసి పరిధిలో ఒక డివిజన్ రెండు పార్లమెంట్ నియోజకవర్గాలు రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోకి వచ్చే విధంగా చేశారు. అంటే ఒక డివిజన్ సంబంధించిన కార్పొరేటర్ వారు రెండు జిల్లాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలు సమీక్ష సమావేశాలు ఇతర సమావేశాల్లో పాల్గొనాల్సి ఉంటుంది. నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టరేట్ భవనాలు ప్రజలకు అనువైన చోట లేకపోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కలెక్టరేట్ ఇతర భవనాలు దూరంగా ఉండటంతో పాటు వ్యవసాయ ఆధారిత భూముల ప్రాంతంలో కలెక్టరేట్లు నిర్మించడంతో అక్కడి వరకు బస్సు సౌకర్యం లేకపోవడంతో నాన్న ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఏర్పడింది. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కనీసం గమనించకుండా పాలన వ్యవస్థ కొనసాగుతుంది. అయితే ఇలాంటి పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నూతనంగా మరికొన్ని జిల్లాలు ఏర్పాటు చేస్తామని నిర్ణయం తీసుకోవడం అక్కడ కూడా కొత్త గమనించాల్సిన అవసరం లేదా?

**మరింత గుదిబండగా మారే అవకాశం**

అందిన కాడికి అప్పులన్నీ గత సర్కారు వాడేసిన నేపథ్యంలో ఆర్థికంగానూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సర్కారు తాజా జిల్లాలల ప్రక్రియ కూడా మరింత గుదిబండగా మారే అవకాశం ఉందన్నది నిజం. ఇప్పుడిప్పుడే వైసిపి హయాంలో ఏర్పడిన జిల్లాలలో చాలా వరకు భవనాలు సమకూర్చుకునే దిశగా అడుగులు పడ్డాయి. అధికారులు సైతం నిలదొక్కుకునే ప్రయత్నాలూ చేస్తున్నారు. వీరికి మరిన్ని వసతులు అందించడం ద్వారా పాలనని ప్రజల ముంగిటకు మరింతగా తీసుకువచ్చే అవకాశం ఉంది. కానీ వాటిని గాలికి వదిలేసి, కొత్త జిల్లాలంటూ పాత పాటలు పాడటం ఎంత వరకు సహేతుకం.? పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాలకన్నా వాటి పరిధిలో కొత్త రెవెన్యూ డివిజన్లు తీసుకురావటం, జిల్లా కేంద్రాలలో జరిగే కార్యాలయ ప్రక్రియలన్నీ అక్కడే అంతర్జాలం ద్వారా అందుబాటులోకి తీసుకురావటం మరింత సులభతరం చేసుకోవచ్చున్నది వాస్తవం.

ఎందుకంటే సాంకేతికతకు తానే బ్రాండ్ అంబాసిడర్ అని చెప్పుకునే చంద్రబాబు ఈ విషయాన్ని ఎందుకు పరిగణలోనికి తీసుకోవటం లేదన్నది ఓ యక్ష ప్రశ్నగా కనిపస్తోంది.

**జిల్లాలపై ఉన్న ప్రేమ అభివృద్ధిపై ఎందుకు లేదు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త జిల్లాలపై చూపుతున్న ఉత్సాహం అభివృద్ధిపై ఎందుకు చూపడం లేదని ప్రజల నుండి ప్రశ్న తలెత్తుతుంది. నూతన రాజధాని నిర్మాణం, పారిశ్రామికరణ, ప్రాజెక్టుల నిర్మాణం లాంటి అభివృద్ధి పనులపై దృష్టి సారించకుండా కేవలం గతంలో కంటే ఇప్పటికే పెరిగిన జిల్లాలు సరిపోవని మరో ఆరు జిల్లాలు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఉత్సాహం చూపడం పట్ల మేధా వర్గాల్లో చర్చ జరుగుతుంది. ప్రజలకు రాజధాని నిర్మాణం, పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే నూతన రాజధాని పరిసర ప్రాంతాల్లో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయి తద్వారా నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇతర వర్గాలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిపై దృష్టి సారిస్తామని ప్రకటించి కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ ఆ దిశగా అడుగులు వేయకుండా అంతకంటే ఉత్సాహంగా మరి కొన్ని కొత్త జిల్లాలు ఏర్పాటు చేయడం పైన దృష్టి సారించడంలో ఆంతర్యం ఏమిటని మేధావులు ప్రశ్నిస్తున్నారు. కొత్త జిల్లాల ఏర్పాటుపై పెట్టిన దృష్టి ఆంధ్రప్రదేశ్ సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటే ప్రజలు ఆశిస్తున్న అభివృద్ధి జరుగుతుందని చెప్పవచ్చు.అంతెందుకు మరోవైపు గత ప్రభుత్వ హయాంలో పడకేసిన పారిశ్రామికీకరణ ఇప్పుడిప్పుడే పట్టాలెక్కుతోంది. సిఎంగా చంద్రబాబు, మంత్రిగా లోకేష్లు పడుతున్న శ్రమకు తోడుగా ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , కేంద్ర సర్కార్ తోడుగా ప్రధాని మోడీ అందిస్తున్న సహకారం ఎనలేనిదన్నది ప్రజలు గమనించారు.

పారిశ్రామిక వేత్తలకు తక్కువ ధరలకే భూములను అప్పనంగా ఇచ్చేస్తున్నారంటూ జగన్ పార్టీ గ్గోలు పెడుతున్నా పట్టించుకోని జనం తమ కుటుంబ సభ్యులకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్న భావన వ్యక్తమవుతున్నందునే అని అందరి మాట. కానీ తాజా గా చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా తను, తన కూటమి పారిశ్రామికీకరణకు, ఉద్యోగాల కల్పనలకు పడుతున్న శ్రమ బూడిదలో పోసిన పన్నీరు అవుతుందన్న ఆందోళన జనంలో కనిపిస్తోంది ఇప్పుడు. తాజా నిర్ణయాలు ప్రజలలో అసంతృప్తి పెరిగే అవకాశాలను విపక్ష వైసిపి అందిపుచ్చుకునేందుకు సిద్ధంగా ఉన్నదని గమనార్హం. దీనిని రాజేసి తన రాజకీయ పబ్బం గడుపుకునేందుకు విపక్షం అందుకు అనుగుణంగా అడుగులు వేస్తుందన్నదీ వాస్తవం. మరి చంద్రబాబుతో పాటు కూటమి సభ్యులు కూడా జిల్లాల ఏర్పాటు ప్రక్రియ ప్రక్షాళన అంటూ తేనె తుట్టను అనవసరంగా కదుపుకుని కుట్టించుకోవాలని చూస్తే... ఆ వాపులు తమకి చేదు జ్ఞాపకాలుగా కూర్చుంటాయన్నది గమనించాలి. మరేం జరగనుందో? చూడాలి.


పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# పండుగ సీజన్‌ను పెంపుడు జంతువులతో ప్రత్యేకంగా జరుపుకోండి

పండుగ సమయం వచ్చినప్పుడు, కుటుంబ సభ్యుల్లా మారిన పెంపుడు జంతువులను కూడా ఉత్సవాలలో భాగం చేయాలనేది ఇప్పుడు చాలా మంది తల్లిదండ్రుల అభిలాష. వారికోసం ప్రత్యేకమైన దుస్తులు, ఆహారాలు, మరియు ఆరోగ్యపరమైన ఉత్పత్తులను అమెజాన్ అందుబాటులోకి తీసుకువచ్చింది. డాగ్ సన్‌గ్లాసెస్, ఎథ్నిక్ కుర్తాలు, క్యాట్ స్కిన్‌కేర్ ఫుడ్ వంటి వినూత్న ఉత్పత్తులు ఇప్పుడు 40% వరకు తగ్గింపుతో లభ్యమవుతున్నాయి. వా‌స్త్రమయ్, ప్యూరిపెట్, రాయల్ కానిన్, ఫుడ్ పప్పీస్ వంటి ప్రముఖ బ్రాండ్లు అందిస్తున్న ఈ ఉత్పత్తులు నగరాల నుంచీ గ్రామాల వరకు డోర్‌డెలివరీ ద్వారా అందుతాయి. ప్రత్యేకంగా ప్రైమ్ సభ్యులకు త్వరితగతిన డెలివరీ, అదనపు డిస్కౌంట్లు కూడా లభిస్తాయి. పండుగల్లో కుక్కల కోసం ప్రత్యేకంగా రూపొందించిన కుర్తాలు, బో టైలు, మాంసాహార ట్రీట్స్ వంటి వాటికి వినియోగదారుల నుంచి అద్భుత స్పందన వస్తోంది. పిల్లుల కోసం చర్మ సంరక్షణకు రాయల్ కానిన్ ఫుడ్, కొత్త పెంపుడు జంతువుల యజమానుల కోసం స్టార్టర్ కిట్, క్యాల్షియం చికెన్ నగ్గెట్స్, ఫెస్టివ్ స్పెషల్ బిర్యానీ ఫ్లేవర్ డాగ్ ఫుడ్ వంటి ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయి. ఇవన్నీ జంతువుల ఆరోగ్యం, ఆనందం మరియు సంరక్షణను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడ్డాయి. ఇవి సరదాగా చూడటానికి మాత్రమే కాకుండా, రోజువారీ అవసరాలను తీర్చేలా ప్రత్యేకంగా రూపొందించబడ్డాయి. ఈ పండుగ సీజన్‌లో మీ పెంపుడు జంతువులకు సురక్షితంగా, ఆనందంగా, ఆరోగ్యంగా ఉంచే ఉత్పత్తులను ఎంపిక చేసుకోవటానికి అమెజాన్ ఉత్తమ స్థానం.



## సెల్‌బే ఆవిష్కరించిన కొత్త వివో వి60 ఫోన్

**హైదరాబాద్‌లో గ్రాండ్ లాంచ్‌తో ముందుకొచ్చిన ప్రీమియం స్మార్ట్‌ఫోన్**



తెలంగాణలో ప్రముఖ మొబైల్ రీటైల్ బ్రాండ్ అయిన సెల్‌బే, ఎంతో ఆసక్తిగా ఎదురుచూసిన వివో వి60 స్మార్ట్‌ఫోన్‌ను హైదరాబాద్ గచ్చిబౌలిలోని తన ప్రధాన స్టోర్‌లో ఆవిష్కరించింది. సినీ నటి సుభశ్రీ రాయగురు ఈ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా హాజరై ఫోన్‌ను ఆవిష్కరించారు. సెల్‌బే టాప్ మేనేజ్‌మెంట్ మరియు వీ-డ్రీమ్ ప్రతినిధులు ఈ సందర్భంగా పాల్గొన్నారు.

వివో వి60 డిజైన్, కెమెరా మరియు పనితీరులో నూతన ప్రమాణాలను స్థాపించింది. అత్యంత సన్నని శరీరం, భారీ 6500 ఎంఏహెచ్ బ్యాటరీ, హెచ్‌డిఆర్10ం డిస్‌ప్లేతో ఇది సినీమాటిక్ అనుభవాన్ని అందిస్తుంది. జీస్ కెమెరా, సోనీ సెన్సార్, 100ఎక్స్ జూమ్ వంటి అధునాతన ఫీచర్లు ఫోటోగ్రఫీ అభిమానులకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఫోన్‌లో అత్యాధునిక ప్రాసెసర్, వేగవంతమైన చార్జింగ్, గరిష్ట మన్నికతో కూడిన ప్లాటినం కోటెడ్ పోర్ట్స్ ఉన్నాయి. నీటిలో కూడా పని చేసే సామర్థ్యం కలిగిన ఐపీ68, ఐపీ69 సర్టిఫికేషన్లు దీన్ని మరింత ప్రత్యేకంగా చేస్తాయి. హీటింగ్ సమస్యల లేకుండా లాంగ్ లాస్టింగ్ పనితీరును అందిస్తుంది. సెల్‌బే 9వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లతో ఈ ఫోన్‌ను లాంచ్ చేసింది. ప్రతి వినియోగదారునికి 9 ఉచిత బహుమతులు మరియు 10% వరకు నగదు రాయితీలు లభించనున్నాయి. 50కు పైగా స్టోర్ల ద్వారా ఈ ప్రీమియం ఫోన్‌ను తెలంగాణవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకొచ్చారు.

## కాటియోకు 3 మిలియన్ డాలర్ల ఫండింగ్ పూర్తి

**రోడ్డు భద్రత కోసం కాటియోకు పెట్టుబడిదారుల మద్దతు మరింత బలంగా లభిస్తోంది.**



హైదరాబాద్‌లో ఆధారంగా ఉన్న ఎఐ ఆధారిత వీడియో టెలీమాటిక్స్ స్టార్టప్ కాటియో, రోడ్డుపై ప్రయాణాలను మరింత సురక్షితంగా మార్చాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఇటీవల ఈ సంస్థ 1.8 మిలియన్ డాలర్ల అదనపు పెట్టుబడులను సమీకరించి, మొత్తం సీడ్ రౌండ్‌ను 3 మిలియన్ డాలర్లకు ముగించింది. ఈ రౌండ్‌కు అమల్ పరీఖ్ నాయకత్వం వహించగా, 8ఐ వెంచర్స్, ఏయూ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్, చెరవీ వెంచర్స్, వెంచర్ క్యాటలిస్ట్, మల్టిప్లై వెంచర్స్, బౌన్స్, జార్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. కాటియో అభివృద్ధి చేసిన టెక్నాలజీ, ఎఐ ఆధారిత డాష్ కెమెరాలు మరియు భద్రతా ప్లాట్‌ఫాం సహాయంతో ప్రయాణ సమయంలో ప్రమాదాలను ముందే గుర్తించి నివారించగలదు. ఈ విధానం కేవలం రికార్డ్ చేయడం మాత్రమే కాదు, ప్రమాదాలను అంచనా వేసి అప్రమత్తం చేయగలదు. ఇది పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్, స్కూల్ వాహనాలు మరియు వాణిజ్య రవాణా రంగాల్లో ఉపయోగపడుతోంది. ఈ పెట్టుబడులతో కాటియో తన పరిశోధన మరియు అభివృద్ధిని బలోపేతం చేయాలని, ఎఐ సామర్థ్యాలను మెరుగుపర్చాలని, దేశవ్యాప్తంగా వ్యాపార విస్తరణను లక్ష్యంగా పెట్టుకుంది. అంతే కాకుండా, సంస్థ లక్షణంగా సంస్థాపన మరియు సేవల సామర్థ్యాలను పెంచే పనిలో ఉంది. ప్రస్తుతం కాటియో 46 నగరాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ, 608 పైగా వినియోగదారులను పొందగలిగింది.

## కేంబ్రిడ్జ్ ఫలితాల్లో అంతర్జాతీయ విద్యకు పెరుగుతున్న ఆసక్తి

**2025 జూన్ పరీక్ష ఫలితాల్లో భారత విద్యార్థుల విశేష పురోగతి కనిపించింది**

CAMBRIDGE

2025 జూన్ పరీక్ష ఫలితాలను కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ విడుదల చేసింది. ప్రపంచవ్యాప్తంగా 6.8 లక్షల మందికిపైగా విద్యార్థులకు ఫలితాలు అందగా, ఇది గత ఏడాదితో పోల్చితే 9 శాతం వృద్ధిని సూచిస్తోంది. భారతదేశంలో 4500 మందికి పైగా విద్యార్థులు ఐజీసీఎస్‌ఈ మరియు %ా% లెవెల్ పరీక్షల ఫలితాలను అందుకున్నారు. మొత్తం పరీక్షల ఎంట్రీలు 5 శాతం పెరిగాయి. కేంబ్రిడ్జ్ ఇంటర్నేషనల్ ఎఎస్ %ం% ఎ లెవెల్ ఫలితాలు ఇప్పటికే 5300 మందికి పైగా భారతీయ విద్యార్థులు విడుదలయ్యాయి. వీటిలో మ్యాథమేటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బిజినెస్, ఎకనామిక్స్ వంటి సబ్జెక్టులు అత్యధికంగా ప్రాధాన్యం పొందాయి. విద్యార్థులు ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి ఈ అర్హతలను ఉపయోగించుకుంటున్నారు. కేంబ్రిడ్జ్ విద్యా పద్ధతులు విద్యార్థుల్లో విశ్లేషణాత్మక ఆలోచన, పరిశోధనా సామర్థ్యం మరియు గ్లోబల్ దృక్పథాన్ని పెంపొందించేందుకు సహాయపడతాయి. గ్లోబల్ పెర్స్పెక్టివ్ వంటి సబ్జెక్టులకు 17 శాతం వృద్ధి నమోదవడంతో, భవిష్యత్ ఉద్యోగాలకు సిద్ధంగా ఉండే నైపుణ్యాలపై ఆసక్తి స్పష్టమవుతోంది. ప్రపంచవ్యాప్తంగా గత ఐదేళ్లలో జూన్ పరీక్షలలో పాల్గొనే పాఠశాలల సంఖ్య 38 శాతం పెరిగింది. 149 దేశాల్లో 5500 పైగా పాఠశాలలు ఈ సంవత్సరం పరీక్షల కోసం నమోదు చేశాయి. ఈ గణాంకాలు అంతర్జాతీయ స్థాయి విద్యపై పెరుగుతున్న విశ్వాసాన్ని మరియు అవకాశాన్ని చూపిస్తున్నాయి.

## ఐఐఐటీ హైదరాబాద్‌లో ఏఐ/ఎంఎల్ శిక్షణ కార్యక్రమం

**సండే క్లాసులతో 6 నెలల శిక్షణ కార్యక్రమం సెప్టెంబర్ 28న ప్రారంభం**



ఐఐఐటీ హైదరాబాద్‌కు చెందిన ఐహబ్-డేటా, సైన్స్, కామర్స్, బిజినెస్ విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మరియు మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) అంశాలపై 6 నెలల వారాంత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. సెప్టెంబర్ 28, 2025 నుంచి ప్రారంభమయ్యే ఈ కోర్సు ప్రతి ఆదివారం క్లాసులతో సాగుతుంది. ఇంజినీరింగ్ కాకుండా ఇతర విభాగాలలో డిగ్రీ చదివే విద్యార్థులకు డేటా ఆధారిత నిర్ణయాలలో అవసరమైన టూల్స్, టెక్నిక్స్ నేర్పించేందుకు ఈ కార్యక్రమం రూపొందించబడింది. న్యాచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, న్యూరల్ నెట్‌వర్క్స్ వంటి ప్రాక్టికల్ అప్లికేషన్‌లతో విద్యార్థులను సిద్ధత కల్పించడమే లక్ష్యం. డాక్టర్ సి కె రాజు ప్రకారం, ఈ కోర్సు విద్యార్థులకు బిగ్ డేటా నైతికత, అల్గోరిథమిక్ పక్షపాతాలు వంటి అంశాలపై విమర్శనాత్మక ఆలోచన పెంపొందించడంలో సహాయపడుతుంది. ఇది అనలిటిక్స్, ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్, పాలసీ మేకింగ్ రంగాలలో అవకాశాల కోసం వారికి సిద్ధత కల్పిస్తుంది. కోర్సుకు కోఆర్డినేటర్ గా ఫహీమా వీ వీ వ్యవహరిస్తున్నారు. పూర్తి సమాచారం కోసం విద్యార్థులు ihub-data.ai వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

## ఏంజెల్ వన్ గోల్డ్ ఇటీఎఫ్- ఎఫ్ఓఎఫ్ ప్రారంభం

ఏంజెల్ వన్ ఆస్తి నిర్వహణ సంస్థ పరిపూర్ణంగా ఏంజెల్ వన్ లిమిటెడ్ సొంత సంస్థగా, రెండు కొత్త బంగారపు నిధులు %-% ఏంజెల్ వన్ గోల్డ్ ఇటీఎఫ్ మరియు గోల్డ్ ఇటీఎఫ్ %ం% ఎఫ్ఓఎఫ్ ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈ నిధులు ఆగస్టు 20 నుంచి ప్రారంభమై, సెప్టెంబర్ 2, 3 తేదీలలో న్యూ ఫండ్ ఆఫర్ ముగుస్తుంది. ఈ పథకాలు దేశీయ బంగారపు ధరను అనుసరించి, పెట్టుబడిదారులకు సులభంగా బంగారం పెట్టుబడి చేసే అవకాశాన్ని ఇస్తాయి. ఏంజెల్ వన్ గోల్డ్ ఇటీఎఫ్ ద్వారా ₹1,000 నుంచి పెట్టుబడి చేయవచ్చు, ఎన్ఎస్ఇలో లిస్టింగ్ తరువాత సులభంగా ట్రేడింగ్ చేసుకోవచ్చు.



## నాలుగో రోజూ లాభాల్లో సూచీలు..

### 25 వేలకు చేరువలో నిఫ్టీ-రాణించిన ఆటోమొబైల్ షేర్లు

ముంబయి: జీఎస్టీ విషయంలో కేంద్రం తలపెట్టిన సంస్కరణలు, రష్యా- ఉక్రెయిన్ మధ్య శాంతి చర్చల్లో పురోగతి కారణంగా దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా నాలుగోరోజూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్ సూచీలను ముందుండి నడిపించాయి. ఇతర ఆటోమొబైల్ షేర్లు కూడా రాణించడం సూచీలకు కలిసొచ్చింది. గడిచిన నాలుగు సెషన్లలో సెన్సెక్స్ 1400 పాయింట్లకు పైగా లాభపడగా.. నిఫ్టీ మళ్లీ 25 వేల స్థాయికి చేరువైంది. సెన్సెక్స్ ఉదయం 81,319.11 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 81,273.75) స్వల్ప లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లో కొనసాగిన సూచీ.. ఇంట్రాడేలో 81,755.88 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 370.64 పాయింట్ల వద్ద 81,644.39 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 103.70 పాయింట్ల లాభంతో 24,980.65 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 86.95గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా మోటార్స్, అదానీ పోర్ట్స్, రిలయన్స్, ఎటెర్నల్, టెక్ మహీంద్రా షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, బీఈఎల్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 65.81 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3343 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లు చాలా వరకు నష్టాల్లో ముగియగా.. ఐరోపా మార్కెట్లు లాభాలతో ట్రేడింగ్‌ను ఆరంభించాయి.

## రేపటి అవసరాలకు సిద్ధమైన ఆర్ఆర్ కేబుల్ వైర్లు

**వృద్ధి చెందిన ఉష్ణోగ్రతలు, విద్యుత్ లోడ్‌లకు సమాధానంగా ఆధునిక వైర్ల శ్రేణి ఆవిష్కరణ.**

భారతదేశంలో ప్రముఖ వైర్లు మరియు కేబుల్ తయారీ సంస్థ అయిన ఆర్ఆర్ కేబుల్, స్మార్ట్ హోమ్స్ పెరుగుదల మరియు గ్లోబల్ వార్మింగ్ దృష్ట్యా అధిక ఉష్ణోగ్రతలు, విద్యుత్ భారం వంటి సవాళ్లను ఎదుర్కొనే తరం-తరానికి పనికివచ్చే మూడు నూతన వైర్ల శ్రేణిని ప్రవేశపెట్టింది. ఈ శ్రేణిలో ఫ్లేమెక్స్ హెచ్ఆర్ఎఫ్ఆర్, సూపర్‌ఎక్స్ గ్రీన్ హెచ్ఆర్ఎఫ్ఆర్ మరియు ఫైరెక్స్ ఎల్ సోహ్-ఇబిఎక్స్ఎల్ అనే మూడు వైర్లు ఉన్నాయి. ఫ్లేమెక్స్ హెచ్ఆర్ఎఫ్ఆర్ వైర్ అధిక ఉష్ణోగ్రతలతో కూడిన వాతావరణంలో పని చేయడానికి అనుకూలంగా రూపొందించబడింది. ఇది 20% అధిక విద్యుత్ వాహక సామర్థ్యాన్ని కలిగి ఉండి,



సాధారణ ఎఫ్ఆర్ వైర్ల కంటే ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద పని చేయగలదు. దీనిలో యాంటీ ఎలుకలు, చెదపురుగుల రక్షణ ఉండడం వల్ల దీర్ఘకాలిక మన్నికను కలిగి ఉంటుంది. సూపర్‌ఎక్స్ గ్రీన్ హెచ్ఆర్ఎఫ్ఆర్ వైర్ పర్యావరణ అనుకూలంగా ఉండి, హానికర రసాయనాలులేని నిర్మాణంతో రూపొందించబడింది. ఇది అధిక ఉష్ణోగ్రతలకు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండి, తక్కువ విద్యుత్ నష్టంతో అధిక లోడ్ అప్లికేషన్‌లకు అనుకూలంగా ఉంటుంది. దీని ప్రత్యేకమైన ప్యాకేజింగ్ పర్యావరణ జాగ్రత్తను ప్రతిబింబిస్తుంది. ఫైరెక్స్ ఎల్ సోహ్-ఇబిఎక్స్ఎల్ వైర్ అత్యధిక భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండి, అగ్ని ప్రమాద సమయంలో తక్కువ పొగతో కూడిన విషరహిత దుమ్మును మాత్రమే విడుదల చేస్తుంది. ఇది 900%ం% వరకు తట్టుకునే సామర్థ్యం కలిగి ఉండి, దీర్ఘకాలిక జీవితకాలం కలిగి ఉంటుంది. ఎత్తైన భవనాలు, ఆసుపత్రులు వంటి ప్రాంతాలకు ఇది సురక్షితమైన పరిష్కారం.

## టయోటా క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ - స్ప్రింట్ ఎడిషన్ విడుదల

**ఐకానిక్ లగ్జరీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ సెడాన్ స్పోర్టియర్**





బెంగళూరు : టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ ఐ క్యామ్రీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ వెహికల్ - స్ప్రింట్ ఎడిషన్‌ను ప్రారంభించింది, ఇది దాని ఐకానిక్ లగ్జరీ హైబ్రిడ్ ఎలక్ట్రిక్ సెడాన్ యొక్క స్పోర్టియర్ మరియు మరింత డైనమిక్ వ్యక్తీకరణ. అద్భుతమైన డ్యూయల్-టోన్ బాహ్య డిజైన్, మ్యాట్ బ్లాక్ మెరుగు లు మరియు ప్రత్యేకమైన స్పోర్ట్స్ కిట్‌లతో, ఈ కొత్త వేరియంట్ డైనమిక్ సౌందర్యాన్ని శుద్ధి చేసిన పనితీరుతో మిళితం చేస్తుంది. క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్ ఉత్సాహభరితమైన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది - స్పోర్టీ అధునాతనతతో చుట్టబడిన సరదాగా డ్రైవ్ చేసే అనుభవాన్ని కోరుకునే వారి కోసం రూపొందించబడింది. టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్ సేల్స్-సర్వీస్-యూజ్డ్ కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా మాట్లాడుతూ, "టయోటా కిర్లోస్కర్ మోటార్ ప్రైవేట్ లిమిటెడ్‌లో, మా కస్టమర్-కేంద్రీకృతత నేటి వినియోగదారుల మారుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా మా పరిణామానికి మార్గనిర్దేశం చేస్తూనే ఉంది. క్యామ్రీ స్ప్రింట్ ఎడిషన్ ఈ విధానాన్ని ప్రతిబింబిస్తుంది - ధైర్యంగా, స్పోర్టీ క్యారెక్టర్‌తో, ఆకర్షణీయమైన డ్యూయల్-టోన్ స్టైలింగ్, బోల్డ్ బ్లాక్ మ్యాట్ అల్లాయ్ వీల్స్ మరియు వాహనానికి చురుకైన వైఖరి మరియు కమాండింగ్ రోడ్ ఉనికిని అందించే ప్రత్యేకమైన స్పోర్ట్స్ కిట్‌తో హైలైట్ చేయబడింది. ఈ కొత్త వేరియంట్‌తో, స్ప్రింట్ ఎడిషన్ ఆధునిక వినియోగదారులతో ప్రతిధ్వనిస్తుందని మరియు స్థిరమైన చలనశీలత టయోటా యొక్క నిబద్ధతను బలోపేతం చేస్తుందని మేము

## హ్యుందాయ్ డిజిటల్ కీకి పెరుగుతున్న ఆదరణ

**33 శాతం యజమానులు డిజిటల్ కీని ఉపయోగిస్తున్నారు, సౌకర్యానికి ప్రాధాన్యం పెరుగుతోంది.**

హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ప్రకటించిన ప్రకారం, అల్కాజార్ మరియు క్రెటా ఎలక్ట్రిక్ వేరియంట్లలో అందుబాటులో ఉన్న డిజిటల్ కీ ఫీచర్‌ను 33 శాతం కారు యజమానులు ఉపయోగిస్తున్నారు. సెప్టెంబర్ 2024లో ప్రారంభమైన ఈ సాంకేతికత, ఒకే సంవత్సరం లోనే వినియోగదారుల నుండి మంచి స్పందన పొందింది. స్మార్ట్‌ఫోన్ లేదా స్మార్ట్‌వాచ్ ద్వారా కారు తాళం వేసేందుకు, తీయేందుకు మరియు స్టార్ట్ చేయేందుకు ఈ ఫీచర్ తోడ్పడుతుంది. ఈ డిజిటల్ కీ, ఎన్ఎఫ్‌సి సాంకేతికతపై ఆధారపడి పనిచేస్తుంది. హ్యుందాయ్



బ్లూలింక్ యాప్ ద్వారా వర్చువల్ కీని సృష్టించవచ్చు. అవసరమైతే కుటుంబసభ్యులు, స్నేహితులతో కీని పంచుకునే అవకాశాన్ని ఇది కలిగిస్తుంది. సుమారు 35 శాతం వినియోగదారులు ఈ ఫీచర్‌ను ఇతరులతో పంచుకుంటున్నారు, ఇది వినియోగదారుల అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తోంది. డిజిటల్ కీ వినియోగంలో 68 శాతం మంది ఐఓఎస్ పరికరాలను ఉపయోగిస్తున్నట్లు సంస్థ తెలిపింది, మిగిలిన 32 శాతం మంది ఆండ్రాయిడ్ పరికరాలను ఉపయోగిస్తున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ సౌకర్యం అందించే విధంగా ఇది పనిచేస్తోంది. ఒకేసారి మల్టిపుల్ వరకు వినియోగదారులు లేదా ఏదు పరికరాలు అనుసంధానించవచ్చు. హ్యుందాయ్ సంస్థ 2019లో భారతదేశంలో కనెక్టెడ్ కార్ సాంకేతికత ప్రవేశపెట్టిన తొలి తయారీదారుగా పేరుగాంచింది. వినియోగదారుల కోసం మరిన్ని అభివృద్ధి చెందిన సౌకర్యాలు అందించాలన్న లక్ష్యంతో ఈ డిజిటల్ కీను విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని సంస్థ వెల్లడించింది.

## క్రిప్టో పెట్టుబడిదారులకోసం భద్రతే ప్రధానం

**కాయిన్‌స్విచ్ సర్వేలో పెట్టుబడిదారుల భద్రతపై ప్రధానంగా దృష్టి**

coinswitch

భారతదేశంలో క్రిప్టో పెట్టుబడిదారుల భద్రతపై పెరుగుతున్న శ్రద్ధను కాయిన్‌స్విచ్ నిర్వహించిన "క్రిప్టో సేఫ్టీ పల్స్: 2025" అనే సర్వే వెల్లడించింది. సుమారు 3000 మందికి పైగా క్రిప్టో వినియోగదారుల అభిప్రాయాలను ఈ సర్వే సేకరించింది. దాదాపు మూడో వంతు మంది భద్రతా చర్యలు పెరిగితే తమ నమ్మకం బలపడుతుందని తెలిపారు. ధనలాభం మరియు దీర్ఘకాల ప్రయోజనాలను పాజిటివ్ భావించే పెట్టుబడిదారులు ప్రధానంగా పేర్కొనగా, కేవలం 8.2 శాతం మంది మాత్రమే భద్రత కారణంగా నమ్మకం వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి భద్రతపై ఉన్న లోటును సూచిస్తుంది. నెగటివ్ లేదా న్యూట్రల్ అభిప్రాయం కలవారు భద్రతా లోపాలు, గత నెగటివ్ అనుభవాలు, బలహీనమైన పరిష్కార వ్యవస్థలపై ఆందోళన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులు భద్రతకు సంబంధించి ముఖ్యంగా కోరిన అంశం హ్యాక్ అయిన సందర్భంలో పునరుద్ధరణ ప్రోగ్రామ్ (25.8%) వంటివి, ఇది ఇతర సదు-పాయాల కంటే ఎక్కువ ప్రాధాన్యం పొందింది. గత సంవత్సరం రెండు ప్రముఖ క్రిప్టో ఎక్స్ఛేంజీలపై సైబర్ దాడుల నేపథ్యంలో వినియోగదారులలో భద్రత అనేది ఇకపై చర్చ విషయంగా కాకుండా అవసరంగా మారింది. కాయిన్‌స్విచ్ సంస్థ భద్రతను ప్రధాన ధ్యేయంగా తీసుకొని, ఎంటర్‌ప్రైజ్ గ్రేడ్ కస్టడీ, ఐఎస్ఓ సర్టిఫికేషన్, మల్టీ-పార్టీ కంప్యూటేషన్, రిస్క్ మేనేజ్‌మెంట్ వంటి పలు చర్యలు చేపడుతోంది. 95 శాతానికి పైగా యూసెట్లు కోల్డ్ వాలెట్లలో భద్రంగా ఉంచడం ద్వారా వినియోగదారుల నిధులను రక్షించడంలో అధిక నిబద్ధత చూపుతోంది.

## అమెజాన్ సీజనల్ ఉద్యోగాలు 1.5 లక్షలు ప్రకటించింది

**దేశవ్యాప్తంగా 400 నగరాల్లో ఉత్సవ కాలానికోసం ఉద్యోగ అవకాశాలు**

ఆమెజాన్ ఇండియా వచ్చే పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకుని దేశవ్యాప్తంగా 1.5 లక్షల సీజనల్ ఉద్యోగాలు ప్రకటించింది. డెలివరీ మరియు ఇన్వెంటరీ‌లో ఈ అవకాశాలు 400కు పైగా నగరాల్లో అందుబాటులో ఉన్నాయి. ముంబయి, బెంగళూరు, హైదరాబాద్ వంటి మెట్రో నగరాలతో పాటు జల్నాథ్, అనంతనాగ్, రాయ్‌పూర్, జోధ్‌పూర్ వంటి చిన్న పట్టణాల్లోనూ ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయి. ఈ ఉద్యోగాల్లో పెద్ద సంఖ్యలో మహిళలు మరియు 2000 మందికి పైగా వికలాంగులైన అభ్యర్థులు కూడా భాగమయ్యారు. ఈ ఉద్యోగులు నెరవేర్పు సెంటర్లు, సార్ట్ సెంటర్లు మరియు డెలివరీ స్టేషన్లలో పని చేయనున్నారు. చాలా మంది ఈ సీజనల్ కాలానికి మించి కూడా అమెజాన్‌తో కొనసాగుతున్నారని సంస్థ పేర్కొంది. ఉద్యోగులకు అనేక లాభాలు కల్పిస్తున్నామని కంపెనీ వెల్లడించింది. వారానికి రెండు సెలవులు, ఆరోగ్య బీమా, ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐసి, ఉమ్మెద్ సదు-పాయాలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, షిఫ్టులలో విశ్రాంతి కేంద్రాలు, వేడేసిటీ సరఫరా వంటి సౌకర్యాలు అందిస్తున్నామని తెలిపింది. వెల్లింపుకు ముందస్తు యాక్సెస్ ద్వారా జీతం ముందుగా తీసుకునే వెసులుబాటు కూడా ఉంది. అమెజాన్ పండుగల సమయంలో వినియోగదారుల డిమాండ్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు నెట్‌వర్క్ విస్తరణకు ప్రాధాన్యత ఇస్తోంది.





## కడపలో థింక్ గ్యాస్ పైప్‌లైన్‌లకు నష్టం - త్వరితంగా పునరుద్ధరణ



కడపలో అనధికార తవ్వకాల కారణంగా రెండు థింక్ గ్యాస్ సిటీ గ్యాస్ పైప్‌లైన్‌లు దెబ్బతినగా, సంస్థ అత్యవసర బృందం తక్షణమే స్పందించి వాయు సరఫరాను పునరుద్ధరించింది. కడపలో ఈ నెలలో రెండు థింక్ గ్యాస్ పైప్‌లైన్‌లు అనధికార తవ్వకాల వల్ల దెబ్బతిన్నాయి. ఒకటి మారుతి నగర్‌లోని నాగార్జున స్కూల్ సమీపంలో డ్రైనేజ్ పనుల సమయంలో, రెండోది వైఎస్ఆర్ కాలనీలో గంగమ్మ ఆలయం వద్ద రోడ్ తవ్వకాల్లో దెబ్బతిన్నాయి. ఈ రెండు ఘటనల్లోనూ స్పష్టమైన హెచ్చరికా బోర్డులున్నప్పటికీ, కాంట్రాక్టర్లు థింక్ గ్యాస్ ను ముందుగా సమాచారపరచలేదు.

థింక్ గ్యాస్ అత్యవసర బృందం ప్రమాద స్థలాలకు నిమిషాల్లో చేరుకొని లీకేను నియంత్రించి, పైప్‌లైన్ జాయింట్ పనులు పూర్తి చేసి వాయు సరఫరాను తిరిగి ప్రారంభించింది. సంస్థ సురక్షితతకు పెద్దపీట వేస్తూ "తవ్వే ముందు డయల్ చేయండి" (1800 2022 999) ద్వారా తవ్వకాలకు ముందు సమాచారమివ్వాలని సూచించింది. ఇలాంటి అజాగ్రత్త చర్యలు భద్రతకు ముప్పు కలిగిస్తాయని సంస్థ హెచ్చరిస్తోంది. ఐపీసి సెక్షన్లు 285 మరియు 336 ప్రకారం ఇలాంటి నిర్లక్ష్యమైన చర్యలు ఫిర్యాదు పూర్వక నేరాలు, కావడంతో మూడు సంవత్సరాల జైలుశిక్ష లేదా ₹25 కోట్ల జరిమానా వరకు విధించవచ్చు. థింక్ గ్యాస్ ప్రజలకు నైతిక రాష్ట్రాల్లో గ్యాస్ సరఫరా చేస్తున్న ఈ రంగంలో భారీ విదేశీ పెట్టుబడులు కలిగిన సంస్థగా దృఢంగా కొనసాగుతోంది.

## వర్షాకాలంలో హైజీనుకు కెఏఐ ఇండియా నుంచి నెయిల్ క్లిప్పర్

**మాన్సూన్‌లో మనహాయించలేని వ్యక్తిగత పరిశుభ్రత**



వర్షాకాలంలో గాలి తేమ ఎక్కువగా ఉండటం వల్ల నఖాల దగ్గర బ్యాక్టీరియా, ఫంగస్ పెరిగే ప్రమాదం ఉంటుంది. అలాంటి వేళలో కెఏఐ ఇండియా విడుదల చేసిన 100% స్టెయిన్‌లెస్ స్టీల్ నెయిల్ క్లిప్పర్ వ్యక్తిగత పరిశుభ్రతను మెరుగుపరిచే అద్భుతమైన సాధనం. ఇది జపనీస్ నైపుణ్యాన్ని, భారతీయ అవసరాలతో మిళితం చేసిన డిజైన్‌తో తయారయ్యింది. ఈ క్లిప్పర్‌లో ఇంటిగ్రేటెడ్ నెయిల్ ఫైల్, గ్రిమ్ రిమూవర్, మరియు ఎర్గోనామిక్ లివర్ ఉండటం వల్ల నఖాల కట్టడం సులభం, సురక్షితం. తేమతో కూడిన వాతావరణంలో కూడా దీనికి రస్ట్ రెజిస్టెన్స్ ఉండటంతో దీర్ఘకాలం ఉపయోగించవచ్చు.

₹199 ధరకే లభించే ఈ నెయిల్ క్లిప్పర్ %www.kaiindiaonline.com%, ఇతర ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, ఆఫ్లైన్ స్టోర్లలో కూడా లభ్యమవుతుంది. ఇది ఏదు రంగుల్లో అందుబాటులో ఉంది. క్రమమైన నఖాల సంరక్షణ వల్ల ఆరోగ్యంగా ఉండడమే కాకుండా, శుభ్రమైన వ్యక్తిత్వం కోసం ఇది వర్షాకాల "గో-టు" హెల్త్ హాక్ అవుతుంది.

## తిరుపతిలో స్విగ్గీ ₹99 స్టోర్‌కు గట్టి బావుట్టు

**తక్కువ ధర, మంచి రుచితో వినియోగదారులకు కొత్త భోజన అనుభవం.**

స్విగ్గీ ఇటీవల తిరుపతిలో ప్రారంభించిన ₹99 స్టోర్‌కు వినియోగదారుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. జూలైలో ప్రారంభమైన ఈ ఆఫర్‌లో ఎకో సేవర్ డెలివరీ ద్వారా నగదు ఖర్చు లేకుండా, స్థిరమైన రూ.99 ధరకే పలు పాపులర్ డిష్‌లు అందుబాటులో ఉన్నాయి. తక్కువ ఖర్చుతో రుచికరమైన భోజనం కోరుకునే జెన్-జీ వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ ఆఫర్ నగరంలో దూసుకుపోతుంది. తిరుపతి వినియోగదారుల ప్రాధాన్యతలకు అనుగుణంగా పులిహోర, ఆంధ్రా థాలీ, బిసి బెల్ బాత్, బిర్యాని వంటివి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ప్రముఖ హోటల్స్ 'ది ప్యారడైజ్', 'హాట్ స్పాట్', 'కాలికట్ స్పైస్ ఫ్యామిలీ రెస్టారెంట్'లు ఈ స్టోర్‌లో భాగస్వాములుగా చేరి తమ సిగ్నేచర్ డిష్‌లు అందిస్తున్నాయి. వినియోగదారులు ఈ ఆఫర్‌ను మెచ్చుకుంటున్నారు. వారంలో ఎక్కువగా లంచ్ బ్రేక్, కాలేజ్ స్టూడెంట్స్, సాయంత్రం ఆకలికే తక్కువ ధరకే మంచి ఎంపికగా నిలుస్తోంది. డెలివరీ, రుచి, ధర అన్నింటిలోనూ బాగా అనిపించుకుంటోంది. స్విగ్గీ వ్యాపార విభాగాధిపతి సిద్ధార్థ్ భాకు మాట్లాడుతూ, ఇది ఓ ఆఫర్ కాదు, కస్టమర్లకు మంచి ఆహారం తక్కువ ధరకే అందించాలన్న కమిట్‌మెంట్ అన్నారు. ఇది స్విగ్గీని ప్రతి రోజూ వినియోగించదగిన ఎంపికగా మార్చే దిశగా ముందడుగు అని చెప్పారు. హోటల్స్ యజమానులు కూడా వినియోగదారుల నుంచి పెరిగిన రెస్పాన్స్‌తో సంతోషం వ్యక్తం చేశారు.

## ఫ్రెడరిక్ కాన్స్టంట్ వింటేజ్ ర్యాలీ హీలీ మళ్లీ వచ్చేసింది



**2025లో రెండు ప్రత్యేక మోడళ్లతో క్లాసిక్ కలెక్షన్ తిరిగి వచ్చింది**

ప్రపంచ ప్రఖ్యాత స్విస్ బ్రాండ్ ఫ్రెడరిక్ కాన్స్టంట్ తన ప్రసిద్ధ వింటేజ్ ర్యాలీ హీలీ వాచ్ లైన్‌ను 2025లో తిరిగి ప్రవేశపెట్టింది. ప్రతి రెండేళ్లకు ఒక్కసారి మాత్రమే విడుదలయ్యే ఈ ప్రత్యేక మోడల్స్ ఈసారి రెండు డిజైన్లలో లభించనున్నాయి. మొదటి మోడల్ 36 మిల్లీమీటర్ల స్టీల్ కేసుతో, తెల సూచికతో, "హీలీ బ్లూ" డయల్ కలిగి ఉంది. ఇది ఆస్టిన్-హీలీ 3000 ఎంకెటూ యొక్క మెటాలిక్ బ్లూ రంగును ప్రతిబింబిస్తుంది. రెండవ మోడల్ మాత్రం 42 మిల్లీమీటర్ల క్రోనోగ్రాఫ్ రూపంలో మరింత స్పోర్టీ డిజైన్‌తో రూపొందించబడింది. ప్రతి మోడల్‌ను 1,888 పరిమిత ఎడిషన్‌లలో తయారు చేస్తున్నారు. వాటి వెనుక భాగంలో హీలీ కారు ఆకృతిను చెయబడి ఉంటుంది. 36 మిల్లీమీటర్ల మోడల్‌లో ఎరుపు సెకండ్స్ హ్యాండ్ ఉంటుంది, ఇది ఈ సంవత్సరపు స్పోర్టీతనానికి చిహ్నం. సన్‌బర్స్ట్ ఫినిష్‌తో కూడిన డయల్, తేజాన్ని ప్రతిబింబించేలా ఉంటుంది. "ఫ్రెడరిక్ కాన్స్టంట్" మరియు "హీలీ" లోగోలు డయల్‌పై ఉంటాయి. 42 మిల్లీమీటర్ల క్రోనోగ్రాఫ్ మోడల్ స్పోర్టీ లుక్‌ను ప్రతిబింబిస్తుంది. హీలీ బ్లూ డయల్, నేవీ బ్లూ ఫ్లాంక్ కలయికతో రెండు కౌంటర్లు (స్మాల్ సెకండ్స్, 30 నిమిషాల కౌంటర్) మరియు రెండు పుష్షర్లు ఉంటాయి. ఇది ఓపెన్ కేస్‌బ్యాక్‌తో వస్తుంది. నేవీ బ్లూ కాఫ్‌స్కిన్ స్ట్రాప్ మరియు వైట్ స్టిచింగ్ కలిగి ఉంటుంది.

## పోకో ఎం 7 ప్లస్ 5జి సేల్ ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభం

**7000ఎమ్ఏహెచ్ బ్యాటరీతో శక్తివంతమైన ఫోన్ ₹12,999కే**



పోకో సంస్థ తన తాజా స్మార్ట్‌ఫోన్ పోకో ఎం 7 ప్లస్ 5జి ను ఫ్లిప్‌కార్ట్‌లో ప్రత్యేకంగా విడుదల చేసింది. ₹12,999 ప్రారంభ ధరతో లభ్యం కానున్న ఈ ఫోన్ సూపర్ ఫీచర్లు కలిగి ఉండటంతో వినియోగదారుల నుంచి విశేష స్పందన అందుకుంటోంది. ఈ ఫోన్ 6జిబి128జిబి వేరియంట్ ₹12,999కి, 8జిబి128జిబి ₹13,999కి అందుబాటులో ఉంది. హెచ్‌డీఎఫ్‌సీ, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్ కార్డులతో కొనుగోలు చేస్తే రూ.1,000 తక్షణ డిస్కౌంట్ లభిస్తుంది. పాత ఫోన్ ఎక్స్చేంజ్ చేస్తే అదనంగా ₹1,000 తగ్గింపు కూడా లభిస్తుంది. పోకో ఎం 7 ప్లస్ 5జి ప్రధాన ఆకర్షణ 7000ఎమ్ఏహెచ్ సిలికాన్-కార్బన్ బ్యాటరీ, 6.9 అంగుళాల ఎఫ్‌హెచ్‌డి+ 144హెర్ట్జ్ డిస్‌ప్లే, స్నాప్‌డ్రాగన్ 6 ఎస్ జెన్ 3 ప్రాసెసర్. దీని వల్ల వీడియోలు, గేమింగ్, యాప్స్ అన్నీ సాఫీగా నడుస్తాయి. టర్బో ర్యామ్ టెక్నాలజీ ద్వారా మెరుగైన మల్టీటాస్కింగ్ సాధ్యమవుతుంది. 2 ఆండ్రాయిడ్ జనరేషన్ అప్‌డేట్స్, 4 ఏళ్ల భద్రతా అప్‌డేట్స్, ఐపీ64 డస్ట్, వాటర్ రెసిస్టెన్స్‌తో దీర్ఘకాలిక వినియోగానికి అనువుగా రూపుదిద్దుకుంది. ఈ ఫోను ఫ్లిప్‌కార్ట్‌లో ఆగస్టు 19న మధ్యాహ్నం 12 గంటల నుంచి కొనుగోలు చేయొచ్చు. "మేడ్ ఆఫ్ ఎమ్ఏడ్" (మైండ్స్, ఆటిట్యూడ్, అండ్ డిటర్మినేషన్) సిద్ధాంతంతో, పోకో తన సమాజాన్ని అధిక-పనితీరు సాంకేతికతతో శక్తివంతం చేస్తూ, స్మార్ట్‌ఫోన్ పరిశ్రమను పునర్నిర్వచించే తన ప్రయాణాన్ని కొనసాగిస్తోంది. ప్రతి ప్రొడక్టు ద్వారా అద్భుతమైన విలువ మరియు పనితీరును అందించి, వినియోగదారులను ప్రేరేపించడం మరియు వారితో మరింత బలమైన అనుసంధానాన్ని నిర్మించడం పోకో లక్ష్యం.

# శ్రీవారికి 121 కేజీల బంగారం విరాళం అజ్ఞాత భక్తుడి కానుక !



**తిరుపతి :** కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వరస్వామి. ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులు ఆయనను దర్శించుకునేందుకు తిరుమల వస్తూంటారు. శ్రీవారి ఆశీస్సులతో జీవితంలో పైకి ఎదిగామని భావించే భక్తులు అందరూ.. ఆ స్వామికి ఎంతో కొంత మొక్కులు చెల్లించడం సహజంగానే జరుగుతూ ఉంటుంది. సంస్థల యజమానులు చాలా మంది కోట్లకు కోట్లు విరాళం ఇస్తూ ఉంటారు. కొంత మంది నాలుగైదు కేజీల బంగారంతో ఆభరణాలు చేయించి విరాళం ఇస్తూ ఉంటారు. కొంత మంది తమ కంపెనీల్లో తయారు చేసే బస్సులు, లారీలు వంటి వాహనాలనూ ఇస్తూంటారు.
అయితే ఓ భక్తుడు ఏకంగా 121 కేజీల బంగారం విరాళంగా ఇచ్చాడు. ఈ విషయం ఇప్పటి వరకూ ఎవరికీ తెలియదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పీ4 ప్రారంభ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సమయంలో ఈ విషయం చెప్పారు. విరాళం ఇచ్చిన భక్తుడు తన దానం గుప్తంగా ఉండాలని కోరుకున్నారు.
తెలుగు రాష్ట్రానికి చెందిన ఓ వ్యక్తి కంపెనీ పెట్టి దాన్ని అద్భుతమైన స్థాయికి చేర్చారు. అందులో అరవై శాతాన్ని తర్వాత అమ్మేశారు. దానికి ఆరేడు వేల కోట్ల రూపాయలు వచ్చాయి. శ్రీవారిపై భక్తితో 121 కేజీల బంగారాన్ని విరాళంగా అందించారు.
అయితే తన విరాళం అజ్ఞాతంగా ఉండాలని బయటకు రాకూడదని అనుకున్నారు. భక్తులు కోరుకుంటే వారి పేర్లను గోప్యంగా ఉంచుతుంది టీటీడీ. అలా.. ఈ భక్తుడు ఇచ్చిన విరాళం గురించి బయటకు తెలియలేదు. కానీ ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు ఈ విషయాన్ని బయట పెట్టారు కానీ ఎవరు అన్నది ఆయన లేదు.
కానీ 121 కేజీలే ఎందుకు విరాళంగా ఇస్తున్నారని ఆ భక్తుడు తన వద్ద ప్రస్తావించినప్పుడు చంద్రబాబుకు డౌట్ వచ్చింది. దానికి మాత్రం ఆ భక్తుడు ఇచ్చిన సమాధానంతో చంద్రబాబు ఆశ్చర్యపోయారు. తిరుమల శ్రీవారికి నిత్యం చేసే పూజల్లో 120 కేజీల బంగారాన్ని ఉపయోగిస్తారని అందుకే తాను ఆ మొత్తానికి సరిపడా బంగారాన్ని ఇవ్వాలనుకుంటున్నట్లు చెప్పాడని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. అంత మొత్తం బంగారం రోజువారీ అలంకరణకు ఉపయోగిస్తారని తనకు కూడా తెలియదన్నారు.

# నెహ్రూ వల్లే రెండు సార్లు విభజన

**సింధూ జలాల ఒప్పందం వల్ల భారత్‌కు ఒరిగిందేమీ**

**రైతు వ్యతిరేక ఒప్పందాల ఘన కాంగ్రెస్ పార్టీదే**

**42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్య ఇష్టానుసారం పెంచారు**

**సరళ స్వభావి, నిబద్ధత కలిగిన నేత అని రాధాకృష్ణన్ ను ఎన్నుకోవాలి**



**న్యూఢిల్లీ:** పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందం వల్ల భారత్‌కు ఒరిగిందేమీ లేదని మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అంగీకరించారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. భారతదేశాన్ని నెహ్రూ రెండుసార్లు విభజించారని ఆరోపించారు. ఒకసారి రాడ్‌క్లిఫ్ లైన్‌తో విభజిస్తే, 80 శాతం జలాలు పాకిస్థాన్‌కు ఇస్తూ సింధూ జలాల ఒప్పందంతో రెండోసారి విభజించారని, ఇది రైతు వ్యతిరేక ఒప్పందమని అన్నారు. జీఎంసీ బాలయోగి ఆడిటోరియంలో మంగళవారంనాడు జరిగిన ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మాట్లాడారు.
'నెహ్రూ దేశాన్ని ఒకసారి, మళ్లీ మరోసారి విభజించారు. సింధూ జలాల ఒప్పందం కింద 80 శాతం జలాలు పాక్‌కు ఇచ్చారు. ఆ తర్వాత ఈ ఒప్పందం వల్ల భారత్‌కు ఎలాంటి ప్రయోజనం చేకూరలేదంటూ తన సెక్రటరీ ద్వారా పొరపాటును ఒప్పుకున్నారు' అని మోదీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక విధానాలకు ఇదే నిదర్శనమని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు వ్యతిరేకి అనే దానికి ఆయన తీసుకున్న నిర్ణయాలే నిదర్శనమన్నారు.
ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల సంఖ్యను పెంచేశారని ఆరోపించారు. వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేయలేదని, తమ ప్రభుత్వం అధికారం చేపట్టాకే వారి అభివృద్ధి మొదలయ్యిందని..ఎన్డీఏ పాలనలో దేశం మూడో ఆర్థిక శక్తిగా ఎదిగే దిశగా అడుగులు వేస్తోందన్నారు.
కాగా, ఇదే సమావేశంలో ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ఎంపీలకు మోదీ పరిచయం చేశారు. ఓబీసీ కమ్యూనిటీ నుంచి వచ్చిన సరళ స్వభావి, నిబద్ధత కలిగిన నేత అని రాధాకృష్ణన్‌ను ప్రశంసించారు. అనంతరం రాధాకృష్ణన్‌ను ప్రధాని, ఎంపీలు సన్మానించారు

# అంతరిక్ష కేంద్రంలో వాతావరణం ఎలా ఉంటుంది?

**భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లాను అడిగిన మో ప్రధాని మోడీ భేటీ-గగన్‌యాన్ ప్రాజెక్టుకు శుభాంశు శుక్లా సేవలు వాడుకుంటాం-అనేకమంది శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారన్న మోడీ- భేటీ వివరాలను విడుదల చేసిన పీఎంఓ**



**న్యూఢిల్లీ :** భవిష్యత్తులో భారత్ చేపట్టబోయే గగన్‌యాన్ ప్రాజెక్టుకు భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా (Shubhanshu Shukla) అంతరిక్ష అనుభవాలు చాలా అవసరమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2040లోపు మనం మరో 40 నుంచి 50 మంది వ్యోమగాములను తయారుచేసుకోవాల్సిన అవసరముందని తెలిపారు. భారత్ చేపట్టబోయే గగన్‌యాన్ ప్రాజెక్టుపై ప్రపంచం మొత్తం ఆసక్తి కనబరుస్తోందని.. ఇందులో భాగం కావడానికి అనేకమంది శాస్త్రవేత్తలు ఎదురుచూస్తున్నారని శుక్లా ప్రధానికి తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీతో జరిగిన భేటీకి సంబంధించి మంగళవారం శుక్లా సోషల్ మీడియాలో షేర్ చేశారు అందులో ప్రధాని మాట్లాడుతూ.. గగన్‌యాన్ ప్రాజెక్టుకు శుంభాంశు అంతరిక్ష యాత్రతో తొలి అడుగు పడిందన్నారు. భారత్ నిర్వహించే గగన్‌యాన్ మిషన్ గురించి ప్రపంచవ్యాప్తంగా ఆసక్తి నెలకొందని, చాలా మంది శాస్త్రవేత్తలు మిషన్లో భాగం కావడానికి ఆసక్తి చూపుతున్నారని వ్యోమగామి శుభాంశు శుక్లా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి తెలిపారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లి సురక్షితంగా వచ్చిన తొలి భారతీయ వ్యోమగామి శుభాంశు శుక్లా సోమవారం ప్రధాని నరేంద్రమోదీతో భేటీ అయ్యారు. ఈ భేటీ వివరాలను మంగళవారం పీఎంఓ విడుదల చేసింది. ఈ సందర్భంగా మోదీ, శుభాంశు శుక్లా కొన్ని ప్రశ్నలు అడిగారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వాతావరణం ఎలా ఉంటుందని ప్రధాని మోదీ శుక్లాను అడిగారు. యుద్ధ విమానంలో కాక్ పిట్ కంటే ఎక్కువ చోటు ఉంటుందా? అని ప్రశ్నించారు. ఐఎస్ఎస్లో వ్యోమగాములు ఎలా ఉంటారనే వివరాలను ప్రధాని మోదీకి శుభాంశు శుక్లా వివరించారు.
అంతరిక్షం నుంచి తీసిన కొన్ని చిత్రాలను చూపిస్తూ వాటి గురించి శుక్లా ప్రధానికి వివరించారు. అంతరిక్ష అనుభవాలు, శాస్త్ర-సాంకేతిక రంగ పురోగతి, గగన్‌యాన్ మిషన్ వంటివాటిపై మోదీతో చర్చించారు. వ్యోమగాములు ధరించే ప్రత్యేక జాకెట్‌తో లోక్ కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసానికి శుభాంశు వెళ్లినప్పుడు మోదీ స్వాగతం పలికి ఆప్యాయంగా హత్తుకున్నారు. భుజంపై చేయివేసి ఆయనతో కలిసి నడుస్తూ ముచ్చటించారు. ఐఎస్ఎస్‌కు తీసుకువెళ్లిన త్రివర్ణ పతాకాన్ని, యాక్సియం-4 మిషన్‌కు సంబంధించిన జ్ఞాపికను శుక్లా ప్రధాని మోదీకి అందజేశారు. ఈ మేరకు శుభాంశు శుక్లా అంతరిక్షం నుంచి తీసిన దృశ్యాలను ప్రధాన మంత్రి కార్యాలయం విడుదల చేసింది.
యాక్సియం- 4 మిషన్లో భాగంగా శుభాంశు శుక్లా పలు అంశాలను మోదీతో పంచుకున్నారు. అంతర్జాతీయ అంతరిక్షకేంద్రానికి తన ప్రయాణం, అక్కడి గురుత్వాకర్షణ పరిస్థితులను తనకు అనుగుణంగా మార్చుకోవడం, ఆర్బిటాల్ ల్యాబ్లో తాను నిర్వహించిన ప్రయోగాల గురించి వివరించారు. తనతో కలిసి పనిచేసిన చాలా మంది సిబ్బంది అంతరిక్ష ప్రయాణం చేయాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోదీ ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో నిర్వహించే అంతరిక్ష కార్యకలాపాల కోసం 40 నుంచి 50 మంది వ్యోమగాముల బృందం సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన తెలిపారు.చైనా సరిహద్దు వెంబడి శాంతి, ప్రశాంత నెలకొంది ..

# ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మన తెలుగోడు

**సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును ఖరారు- ఇండియా కూటమి తరపున రంగంలోకి -ఇప్పటికే ఎన్డీయే అభ్యర్థి గా రాధాకృష్ణన్ పేరు ప్రకటన**

**న్యూఢిల్లీ:** ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎవరనేదానిపై ఊహాగానాలకు ఇండియా కూటమి తెరదించింది. ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి జాతీయస్థాయిలో విపక్ష కూటమి కీలక నిర్ణయం తీసుకుంది. తమ అభ్యర్థిగా సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసింది. ఈమేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటన చేశారు. ఇందుకు విపక్ష పార్టీలన్నీ మద్దతు తెలిపాయన్నారు. ఎన్డీయే అభ్యర్థి రాధాకృష్ణన్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని అధికార పక్షం విజ్ఞప్తి చేసిన సమయంలోనే విపక్ష పార్టీలు తమ అభ్యర్థిని ప్రకటించాయి.
" దేశంలోని ప్రఖ్యాత న్యాయనిపుణుల్లో బి.సుదర్శన్ రెడ్డి ఒకరు. ఆంధ్రప్రదేశ్, గువాహటి హైకోర్టులతోపాటు సుప్రీంకోర్టులో సేవలందించారు. సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయంపై స్పష్టమైన అవగాహన కలిగిన వ్యక్తి. ఉమ్మడి అభ్యర్థిని నిలబెట్టాలని ఇండియా కూటమిలోని పార్టీలన్నీ ఓ అభిప్రాయానికి వచ్చి ఏకగ్రీవంగా ఈ నిర్ణయం తీసుకున్నాయి" అని ఖర్గే పేర్కొన్నారు. ప్రతిపక్షాలన్నీ ఒకే పేరును అంగీకరించడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది ప్రజాస్వామ్యానికి అతిపెద్ద విజయమన్నారు.



ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా మన తెలుగోడు కావడంతో అందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బి. సుదర్శన్ రెడ్డి జూలై 8, 1946 జన్మించారు. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి, గోవా రాష్ట్రపు తొలి లోకాయుక్త చైర్మన్‌గా పేరుపొందిన ప్రముఖ న్యాయవేత్త. రంగారెడ్డి జిల్లా అకుల మైలారం గ్రామంలోని వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆయన, ఒస్మానియా విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసి 1971లో న్యాయవాదిగా నమోదు అయ్యారు. కె. ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో వృత్తి ప్రారంభించి, రాజ్యాంగ, సివిల్, రెవెన్యూ చట్టాలపై నైపుణ్యం సాధించారు. గవర్నమెంట్ ప్లీడర్, అడిషనల్ స్టాండింగ్ కౌన్సెల్, అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటి పదవుల్లో సేవలందించారు.
1995లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జడ్జిగా, 2005లో గౌహతి హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా, 2007లో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులై 2011లో పదవీ విరమణ చేశారు. తన పదవీకాలంలో రాజ్యాంగం, మానవహక్కులు, బ్లాక్ మనీ కేసులపై కీలక తీర్పులు ఇచ్చారు. పదవీ విరమణ తర్వాత గోవా లోకాయుక్తగా, అలాగే కర్ణాటక మైనింగ్ పర్యావరణ పర్యవేక్షణ కమిటీ చైర్మన్‌గా పనిచేసి న్యాయవ్యవస్థలో విశిష్ట ముద్ర వేశారు

# చైనా సరిహద్దు వెంబడి శాంతి



**షాంఘై :** ఆగస్టు చివరలో తియాంజిన్ వేదికగా జరగనున్న షాంఘై సహకార సదస్సు (ఎస్సీఓ)కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హాజరుకానున్నారని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ తెలిపారు. మంగళవారం దిల్లీలో చైనా విదేశాంగమంత్రి వాంగ్ యీతో భేటీ సందర్భంగా ఈ విషయాన్ని తెలిపారు. సరిహద్దు వెంబడి శాంతి, ప్రశాంతత నెలకొందని వెల్లడించారు. అలాగే పలు అంశాలపై చర్చలు జరిపినట్లు తెలిపారు.
'భారత్-చైనా సంబంధాల్లో కొత్త ఉత్సాహం, శక్తి కనిపిస్తున్నాయి. సరిహద్దుల్లో శాంతి నెలకొంది. రెండు దేశాల మధ్య సంబంధాలు ఇప్పుడు మరింత బలోపేతం అయ్యాయి. ఎస్సీఓ శిఖరాగ్ర సమావేశానికి మన ప్రధానమంత్రి చైనాను సందర్శించనున్నారు. అందుకే ఈ రోజు చర్చలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి' అని మీడియాకు అజిత్ డోభాల్ తెలిపారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1 రెండు రోజుల పాటు జరిగే ఎస్సీఓ సమావేశంలో మోదీ పాల్గొననున్నట్లు తెలిపిన మొదటి అధికారిక ధ్రువీకరణ ఇదే.
అంతకుముందు అజిత్ డోభాల్ అహ్వానం మేరకు రెండు రోజులు పాటు భారత్ పర్యటనకు వచ్చినట్లు వాంగ్ యీ తెలిపారు. భారత్-చైనా సరిహద్దు వివాదంపై 24వ ప్రత్యేక ప్రతినిధుల చర్చలను జరపడం ఈ పర్యటన ఉద్దేశమని పేర్కొన్నారు. నియంత్రణ రేఖ వద్ద పరిస్థితులపై చర్చలు జరపుతున్నామని తెలిపారు. 'ఇరు పక్షాల నేతలు వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అనుసరించాలి. సరిహద్దుల్లోని సమస్యలను పరిష్కరించుకోని రెండు దేశాల మధ్య మెరుగైన సంబంధాలను ఏర్పాటు చేసుకోవాలి. ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, మరింత వృద్ధిని సాధించడాని అవసరమైన పరిస్థితులను సృష్టించదానికి చైనా సిద్ధంగా ఉంది' అని వాంగ్ యీ పేర్కొన్నారు.
ఇక రెండు పర్యటన నిమిత్తం సోమవారం భారత్కు వచ్చిన వాంగ్ యీ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్తో ద్వైపాక్షిక సమావేసం నిర్వహించారు. ఈ క్రమంలోనే భారత్‌కు ఎరువులు, బోరింగ్ యంత్ర పరికరాలు, రేర్ ఎర్త్ మినరల్స్ సరఫరాపై ఉన్న పరిమితులను ఎత్తివేసేందుకు అంగీకరించారు. 2023లో భారత్‌కు రావాల్సిన యూరియాను చైనాకు చెందిన రెండు బడాసంస్థలు నిలిపివేశాయి. జూన్‌లో నిబంధనలను కొంత మేర సడలించినా, తాజా భేటీతో ఎరువుల సరఫరాకు మార్గం సుగమం అయింది. మంగళవారం సాయంత్రం లోక్‌కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసంలో మోదీని వాంగ్ యీ కలవనున్నారు. అలాగే ఇరుదేశాల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందాలు, ఇంతకుముందు జరిపిన చర్చల్లో తీసుకున్న నిర్ణయాలతో భారత్‌తో కలిసి పనిచేయడమే వాంగ్ యీ పర్యటన లక్ష్యమని చైనా ఓ ప్రకటనలో పేర్కొంది.

# ఉక్రెయిన్ రష్యా యుద్ధం ఆపేస్తా

**ఉక్రెయిన్ త్వరలో శాంతిని చూడబోతుంది- యుద్ధానికి దౌత్యపరమరమైన పరిష్కారం కనుగొనాలి- జెలెన్స్కీతో ట్రంప్ సంచలన భేటీ..**

వాషింగ్టన్ ఉక్రెయిన్-రష్యా యుద్ధం ముగింపు దిశగా మరో కీలక ముందడుగుగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్స్కీలు వైట్‌హౌస్‌లో ఆగస్టు 18, 2025న ఒక ముఖ్యమైన భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో యూరోపియన్ యూనియన్ నాయకులు నాటో ప్రతినిధులు కూడా పాల్గొన్నారు, ఇది యుద్ధానికి దౌత్యపరమైన పరిష్కారం కనుగొనేందుకు ఒక అసాధారణ సంఘటనగా నిలిచింది. ఈ భేటీ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ట్రంప్ ఇటీవల అలస్కాలో జరిపిన సమావేశం తర్వాత జరిగింది. ఇది శాంతి చర్చలకు ఒక కీలక అడుగుగా పరిగణించబడుతోంది.
ట్రంప్ ఈ సమావేశంలో యుద్ధాన్ని ముగించేందుకు ఒక దౌత్యపరమైన పరిష్కారం కనుగొనాలని పిలుపునిచ్చారు. "ప్రపంచం ఈ యుద్ధంతో అలసిపోయింది. ఉక్రెయిన్ త్వరలో శాంతిని చూడబోతోంది," అని ఆయన అన్నారు. ఈ సమావేశంలో జెలెన్స్కీతో పాటు ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయెల్ మాక్రాన్, జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్, యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, ఫిన్‌లాండ్ అధ్యక్షుడు అలెగ్జాండర్ స్టబ్, ఈయూ కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయన్, నాటో కార్యదర్శి మార్క్ రట్టేలు పాల్గొన్నారు. ఈ నాయకులు ఉక్రెయిన్‌కు భద్రతా హామీలను అందించడంపై చర్చించారు. ఇది శాంతి ఒప్పందంలో కీలకమైన అంశంగా పరిగణించారు.



ఈ సమావేశంలో ట్రంప్, జెలెన్స్కీ పుతిన్‌ల మధ్య ఒక త్రైపాక్షిక సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించారు. జర్మనీ ఛాన్సలర్ ఫ్రెడరిక్ మెర్జ్ ప్రకారం, ఈ సమావేశం రాబోయే రెండు వారాల్లో జరగవచ్చని తెలిపారు. అయితే, రష్యా ఇంకా ఈ సమావేశాన్ని అధికారికంగా ధ్రువీకరించలేదు. జెలెన్స్కీ ఈ సమావేశాన్ని "చాలా ఉత్పాదకమైనది"గా అభివర్ణించారు, గతంలో ఫిబ్రవరిలో జరిగిన ట్రంప్‌తో జరిగిన వివాదాస్పద సమావేశంతో పోలిస్తే ఈ భేటీ సౌహార్ద్రపూరితమైనదని తెలిపారు.
జెలెన్స్కీ ఉక్రెయిన్ భూభాగాన్ని వదులుకోవడాన్ని వ్యతిరేకిస్తూ.. రష్యాతో శాంతి చర్చలకు భద్రతా హామీలు అవసరమని నొక్కి చెప్పారు. ఈ హామీలలో అమెరికా నుండి సుమారు 90 బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాల కొనుగోలు ఉండవచ్చని, ఇవి యూరోపియన్ దేశాల ఆర్థిక సహాయంతో రూపొందించబడతాయని తెలిపారు. ట్రంప్ కూడా ఈ భద్రతా హామీలను సమన్వయం చేయడంలో అమెరికా పాత్ర పోషిస్తుందని చెప్పారు. అయితే యూరోపియన్ దేశాలు ప్రధాన బాధ్యత వహించాలని సూచించారు.

**కాల్పుల విరమణ కావాలి.. శాంతి కావాలి ట్రంప్**

ఈ భేటీలో కాల్పుల విరమణ అవసరం లేదని ట్రంప్ పేర్కొన్నారు. ఇది గతంలో ఆయన వ్యక్తం చేసిన సీజ్‌ఫైర్ పిలుపుకు విరుద్ధంగా ఉంది. ఈ వైఖరి రష్యాతో అలస్కాలో జరిగిన చర్చల ప్రభావంగా ఉండవచ్చని భావిస్తున్నారు. అయితే, ఈయూ నాయకులు, ముఖ్యంగా మాక్రాన్, మెర్జ్, శాంతి చర్చలకు ముందు కాల్పుల విరమణ అవసరమని వాదించారు.
మొత్తంగా.. ఈ సమావేశం ఉక్రెయిన్-రష్యా యుద్ధాన్ని ముగించే దిశగా ఒక ముఖ్యమైన అడుగుగా పరిగణించబడుతోంది. అయితే రష్యా స్పందన, భద్రతా హామీలపై స్పష్టత రాబోయే రోజుల్లో కీలకం కానుందన్నారు.

# ముస్లింలు ఇకపై కట్నం తీసుకోవద్దు

**నిలబడి భోజనం చేయవద్దు'- ఆల్ ఇండియా**




**న్యూఢిల్లీ :** ఆల్ ఇండియా ముస్లిం జమాత్ కీలక నిర్ణయం తీసుకుంది. ముస్లింలు ఇక నుంచి కట్నం తీసుకోవద్దని, నిలబడి విందు చేయొద్దని నిర్ణయించింది. ఉత్తర్రప్రదేశ్ బరేలీలోని ఇస్లామియా ఇంటర్ కాలేజ్ మైదానంలో ఆలా హజ్రత్ ఉలమా జరిగింది.
ఈ క్రమంలో ముస్లిం అజెండాను ఆల్ ఇండియా ముస్లిం జమాత్ జాతీయ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ ప్రకటించారు.
**కీలక నిర్ణయాలు తీసుకున్న ఆల్ ఇండియా ముస్లిం జమాత్ :**ఆలా హజ్రత్ ఉలమా సోమవారం బరేలీలోని ఇస్లామియా ఇంటర్ కాలేజ్ మైదానంలో ప్రారంభమైంది. 107వ ఉర్సులో ఆల్ ఇండియా ముస్లిం జమాత్ జాతీయ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ ముస్లిం అజెండాను సమర్పించారు. ఈ క్రమంలో ముస్లిం సమాజంలో వ్యాప్తి చెందుతున్న దురాచారాలకు వ్యతిరేకంగా ఇది ఒక ఉద్యమాన్ని నడపాలని సూచించారు.
అంతేకాకుండా బరేలీ రైల్వే జంక్షన్, విమానాశ్రయం పేరును దర్గా ఆలా హజ్రత్‌గా మార్చాలని డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం జమాత్తో సంబంధం ఉన్న ఉలమాలు ఒక అజెండాను విడుదల చేశారని పేర్కొన్నారు.

**అజెండాలో ఏముందంటే?**

వరకట్నం తీసుకోవడం, పార్టీల్లో నిలబడి తినడం ఖురాన్కు విరుద్ధమని ఆల్ ఇండియా ముస్లిం జమాత్ జాతీయ అధ్యక్షుడు మౌలానా షహబుద్దీన్ రజ్వీ పేర్కొన్నారు. ముస్లింలలో ప్రబలంగా ఉన్న చెడులను తొలగించాలని అజెండాలో నిర్ణయించామన్నారు. "పెళ్లిళ్ల కోసం వరకట్నం తీసుకోకూడదు. అలాగే వివాహం వంటి ఇతర కార్యక్రమాలలో నిలబడి తినడం ఆపాలి. అది ఖురాన్కు విరుద్ధం. యువతలో మాదకద్రవ్య వ్యసనం చాలా పెరిగింది. ముస్లింలు డబ్బు వచ్చే వ్యాపారం ఎక్కువగా చేస్తున్నారు. దీనిని నిషేధించాలి. ముస్లింలలో వ్యాప్తి చెందుతున్న ఈ దురాచారాలను అంతం చేయడానికి భారతదేశం అంతటా ఒక ఉద్యమం నడపాలి. బరేలీ అంటే ఆలా హజ్రత్ నగరం అని అర్థం.
అందుకే బరేలీని ప్రపంచవ్యాప్తంగా బరేలీ షరీఫ్ అని పిలుస్తారు. ఈ క్రమంలో బరేలీ రైల్వే స్టేషన్‌కు బరేలీ షరీఫ్ ఆలా హజ్రత్ రైల్వే జంక్షన్ అని, విమానాశ్రయానికి ఆలా హజ్రత్ విమానాశ్రయం అని పేరు పెట్టాలి."
అని రజ్వీ పేర్కొన్నారు. చెందుతున్న దురాచారాలకు వ్యతిరేకంగా ఉలేమా ఏడాది పొడవునా ఉద్యమం నిర్వహిస్తుందని స్పష్టం చేశారు.

# విదేశీ విద్యార్థులకు అమెరికా బిగ్ షాక్

**ఏకంగా 6 వేల వీసాల రద్దు..!**

**వాషింగ్టన్:** అమెరికాలో రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి వలసదారులతో పాటు విదేశీ విద్యార్థులపై ఉరుముతున్న డొనాల్డ్ ట్రంప్.. వారిని సాగనంపేందుకు ఏ చిన్న అవకాశం దొరికినా వదులుకోవడం లేదు. ఇప్పటికే కొత్తగా జారీ చేసే వీసాలు, గ్రీన్ కార్డులపై తీవ్రమైన ఆంక్షలు విధిస్తున్న ట్రంప్.. ప్రస్తుతం వీసాలు, గ్రీన్ కార్డులు కలిగిన వారిని కూడా వదలడం లేదు. ఇదే క్రమంలో తాజాగా భారీ ఎత్తున విదేశీ విద్యార్థులకు ట్రంప్ సర్కార్ షాకిచ్చింది. అందుకే చైనాను వదిలి భారత్ ను టార్గెట్ చేశాం.!

**అసలు విషయం చెప్పిన అమెరికా..**వీసా గడువు ముగిసినా అమెరికాలోనే ఉండిపోవడం, ఆ దేశ చట్టాల్ని ఉల్లంఘించడం, తీవ్రమైన నేరాలు, ఉగ్రవాద చర్యలకు పాల్పడటం వంటి కారణాలు చూపుతూ ట్రంప్ సర్కార్ ఏకంగా 6 వేల మంది విదేశీ విద్యార్థుల వీసాల్ని రద్దు చేసింది. ఇందులో మూడింటి రెండొంతుల మంది నేరుగా నేరాలు చేసిన వారే ఉన్నట్లు తేల్చారు. దీంతో ఈ నాలుగు వేల మంది వీసాలు రద్దయ్యాయి. తీవ్రవాదం, తీవ్రవాదానికి మద్దతు వంటి ఆరోపణలపై 200 నుంచి 300 అంతర్జాతీయ విద్యార్థి వీసాల్ని రద్దు చేశారు.అయితే ఇలా భారీ ఎత్తున అంతర్జాతీయ విద్యార్థి వీసాలు రద్దు చేసి వెనక్కి పంపుతున్నా.. వారంతా ఏయే దేశాల వారు అన్న వివరాలు మాత్రం ప్రభుత్వం బయటపెట్టడం లేదు. అలాగే ఇలా వీసాలు రద్దయిన వారు ఇంకా అమెరికాలో ఉన్నారా లేదా అన్న వివరాలు కూడా ఇవ్వడం లేదు. జాతీయ భద్రతా కోణంలో తీసుకుంటున్న చర్యల్లో భాగంగా ఈ వీసాలు రద్దయినట్లు ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. అయితే విద్యార్థి వీసాల దుర్వినియోగం కారణంగా వీటిని రద్దు చేయలేదని తెలుస్తోంది.

# తదుపరి ప్రధాని రాహుల్ గాంధీనే

**రాహుల్ గాంధీ తోపాటు మూడో రోజు ఓటర్ అధికార్ యాత్రలో పాల్గొన్న తేజస్వీ యాదవ్**




పట్నా : వచ్చే లోక్సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీనే ప్రధానమంత్రి అవుతారని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ అన్నారు. ఆయనను ప్రధాని చేయడమే లక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. బిహార్లో బలహీనమైన ఎన్డీఏ ప్రభుత్వాన్ని గద్దె దించాలని యువతకు పిలుపునిచ్చారు. బిహార్లో ఓటర్ అధికార్ యాత్ర మంగళవారం మూడో రోజుకు చేరుకుంది. ఈ క్రమంలోనవాడాలో నిర్వహించిన ర్యాలీలో రాహుల్ గాంధీతో కలిసి పాల్గొన్న తేజస్వీ యాదవ్ ఈ మేరకు మాట్లాడారు.
'రాష్ట్రవ్యాప్తంగా ఈ యాత్రను చేపట్టి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నిద్రలేని రాత్రులు ఇచ్చిన నాయకుడు రాహుల్ గాంధీ. గత 20 ఏళ్లుగా పాత కారును నడుపుతున్న ఎన్డీఏ ప్రభుత్వాన్ని రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో తప్పక ఓడిస్తాం. అలాగే వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేస్తాం. కొత్త బిహార్ కోసం మాకు స్పష్టమైన విజన్ ఉంది' అని తేజస్వీ యాదవ్ తెలిపారు.
'కాపీక్యాట్గా నీతీశ్ ప్రభుత్వం'
ఇదే ర్యాలీలో ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్కు తెలివి లేదంటూ తేజస్వీ యాదవ్ విమర్శించారు. 'ఆయన బిహార్ను పరిపాలించలేకపోతున్నారు. నీతీశ్ ప్రభుత్వం కాపీక్యాట్గా మారింది. ఉచిత విద్యుత్, స్థిర నివాసం, సామాజిక భద్రత, పెన్షన్ పెంపు, యువజన కమిషన్ ఏర్పాటుకు నేను హామీ ఇచ్చా. కానీ రాష్ట్ర ప్రభుత్వం వాటినే కొత్త పథకాలుగా రూపొందించి ప్రజలకు చూపించింది. అయితే విద్య, ఆరోగ్యం, ఉపాధి, సాగునీటి సదుపాయాలు, బాధ్యతాయుత పాలన వంటి రాష్ట్రానికి అత్యవసరమైన అంశాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసింది" అని విమర్శించారు.
ఇక బతికే ఉన్న చాలా మందిని చనిపోయినట్లు ప్రకటించి, వారి పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగిస్తున్నారని తేజస్వీ యాదవ్ పేర్కొన్నారు. ఎన్నికల సంఘంతో కుమ్మక్కై బిహార్ ప్రజల ఓటు హక్కును దోచుకోవాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎస్ఐఆర్ అంటేనే ఓట్ల దోపిడీ అని పేర్కొన్న తేజస్వీ యాదవ్, దాన్ని జరగనివ్వమని తెలిపారు. బిహార్‌లో ఓట్లను తొలగించడానికి పాలక వర్గం కుట్ర చేస్తోందని విమర్శించారు. బీజేపీ, ఈసీ కలిసి ప్రజలను మోసం చేయగలమని భావిస్తోందని ఎద్దేవా చేశారు. కానీ బిహార్లో ఖైనీతో సున్నం కలిపి ఎలాంటి హడావిడి లేకుండా మింగేస్తామని వారు తెలుకోవాలని అన్నారు. తాము బిహారీలని, ఎవరినైనా ఎదుర్కొవచ్చని చెప్పారు.



అజ్ఞానం అనేది అభివృద్ధికీ, మార్పుకూ ఎప్పుడూ అడ్డుగోడే.
కప్పగంతుల లక్ష్మణశాస్త్రి



అజ్ఞానాన్ని కప్పిపెడితే మరింత ఎక్కువవుతుంది. నిజాయితీగా అంగీకరిస్తే ఎప్పటికైనా దాన్ని తొలగించుకోగలమన్న ఆశ ఉంటుంది.
కాశీనాథుని నాగేశ్వరరావు



అజ్ఞానులు గతాన్ని గురించి, బుద్ధిమంతులు వర్తమానాన్ని గురించి, మూరు?లు భవిష్యత్తును గురించి మాట్లాడతారు.
కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి

# ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైకాపా నేత జగన్ ఆంతర్యం ఏమిటి..!

● వైకాపా మద్దతిచ్చినా , ఇవ్వకపోయినా బీజేకి నష్టం లేదంటున్న నేతలు ● రాజ్‌నాథ్‌సింగ్ పలకరింపుకు లొంగి మద్దతిస్తారా. ● రాష్ట్రంలో తెదేపా, జనసేనతో కూటమి గట్టి జగన్‌తో చెలిమా..● తెదేపా, జన సే న నేత ల్లో అసంతృప్తి ● రాజకీయాలు ఎటు నుంచి ఎటు వైపు అయినా మారవచ్చు



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ బిజెపి సీనియర్ నేత కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇటీవల ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి మాజీ ముఖ్యమంత్రి వైకాపా అధినేత వైయస్ జగన్ మద్దతు కోసం ఫోన్ చేసినట్లు సమాచారం. దీనిపై జగన్ ఎలాంటి సమాధానం ఇచ్చారో బయటకు రాలేదు. అయితే కేంద్రంలో అధికారులు ఉన్న బిజెపి ఇతర పార్టీలపై ఆధారపడాల్సి ఉండటంతో వైసిపి కున్న ఎంపీల మద్దతు కోరుతూ జగన్ కి ఫోన్ చేసి ఉండవచ్చని అభిప్రాయం కూడా రాజకీయ పరిశీలకుల్లో వ్యక్తమవుతోంది. జగన్ కూడా కేసుల నుంచి బయటపడటానికి, తన పార్టీ వారిని కాపాడుకోవడానికి అవసరమైతే బీజేపీతో లోపాయి కారిగా అంట కాగినా. ఆశ్చర్యపడాల్సిన అవసరం లేదు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవడం బిజెపికి చాలా ఈజీనే. అయినా కీడేంచి మెలెంచమన్న చందంగా బిజెపి ముందుగా. వ్యూహరచన చేసుకుటోంది. రాష్ట్ర, కేంద్ర రాజకీయాల్లో ఇవి షరా మామూలే. ఇక వైకాపా అధినేత జగన్ ఇప్పటికీ కేంద్రంలో బిజెపి నేతలతో కలివిడిగా ఉంటున్నారనే సమాచారం కూడా ఉంది. దీంతో బిజెపి పిలుపును అందుకొని ఆయన ఆ పార్టీ నిర్ణయించిన ఉపరాష్ట్రపతి అభ్యర్థికి ఓటు వేస్తారనటంలో ఎలాంటి సందేహము లేదు. జగన్ బిజెపికి ఈ విషయంలో మద్దతు ఇస్తారని రాష్ట్రంలో కూటమి లో భాగస్వాములుగా ఉన్న తేదేపా, జనసేన అధినేతలు చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూడా భావిస్తున్నారు. విచిత్రం ఏమిటంటే రాష్ట్రంలో తెదేపా, జనసేన, బిజెపి కూటమిగా పాలన సాగిస్తుంటే మరో ప్రక్క కేంద్రంలోని బిజెపి పెద్దలు రాష్ట్రంలో ఉన్న వైకాపా నేత జగన్మోహన్ రెడ్డితో లోపాయి వ్యవహరించటం బిజెపి రాజకీయ స్ట్రాటజీ ఇట్టే అర్థం చేసుకోవచ్చు. మరి రాజకీయాల్లో కూడా చాలా పిలుపులు , చక్కటి పలకరింతలు ఉంటాయి. వివిధ రాజకీయ పార్టీలు తమ.అవసరాల కోసం తలుపులు తెరవడాలు రాచ మార్గాలు కూడా ఉంటాయి. కొన్ని ఈక్వేషన్స్ కూడా ఈ ఈ విధానంలో చక్కగా కుదురుతాయి. ఇపుడు. ఏపీలో రాజకీయం చూస్తే అలాంటిదే ఒకటి జరుగుతుందా అన్నదే చర్చగా ఉంది. ఏపీలో వైసీపీ న్యూట్రల్ పార్టీగా ఉంటోంది. కేంద్ర స్థాయిలో బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమితో కానీ అలాగే కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండియా కూటమితో కానీ వైసీపీకి రాజకీయ బంధం అయితే లేదు అని ఆ పార్టీ వారు చెప్పుకుంటారు. అయితే కాంగ్రెస్ పార్టీ మాత్రం వైసీపీకి బీజేపీకి మధ్య లోపాయి కారీ ఒప్పందం ఉందని తరచూ ఆరోపిస్తూ వస్తుంది. ముఖ్యంగా ఏపీ పీసీసీ చీఫ్ గా షర్మిలా రెడ్డి అయ్యాక జగన్ మీద నేరుగానే ఈ తరహా కామెంట్స్ చేస్తూ వీలు చిక్కినప్పుడల్లా అన్న జగన్ ను ఏకిపారేస్తోంది. ఏపీలో వైసీపీ ఎంపీలు అంతా బీజేపీకే సపోర్టు అని ఆమె ఇటీవలనే అన్నారు. సరిగ్గా ఇదే సమయంలో బీజేపీ పెద్దల నుంచి వైసీపీకి ఫోన్ వచ్చింది. రాజ్ నాథ్ కాల్ తో : ఉప రాష్ట్రపతి ఎన్నికను బీజేపీ ఎంతో ప్రతిష్టగా తీసుకుంటోంది. నిజానికి బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే కూటమికి ఎలక్టోరల్ కాలేజిలో పూర్తి మెజారిటీ ఉంది. కానీ ఇది చాలదు బంపర్ విక్టరీ కొట్టాలి ఇండియా కూటమిని ఓడించాలి. అంతే కాదు ఎక్కువ పార్టీలు పరోక్షంగా అయినా తమతోనే ఉన్నాయని చెప్పుకోవాల్సి వస్తోంది.. అలా జాతీయ రాజకీయాల్లో ఇండియా కూటమిని దెబ్బ తీయాలి. ఈ ఎత్తుగడతోనే బీజేపీ జగన్ కి టచ్ లోకి వచ్చింది. కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్ కే ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి విపక్షాలను కో ఆర్డినేట్ చేసుకునే బాధ్యతను అప్పగించింది. దాంతో ఆయన జగన్ కి ఫోన్ చేసి మాట్లాడారు. తమ అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు జగన్ ఏమి చేస్తారో : ఇప్పటికే ఏపీలో చూస్తే బీజేపీ నేతలు అంతా వైసీపీ మీద భారీ స్థాయిలో విమర్శిస్తున్నారు. మరీ ముఖ్యంగా లిక్కర్ స్కాం విషయంలో బీజేపీ రాష్ట్ర కొత్త అధ్యక్షుడు మాధవ్ సైతం జగన్ జైలుకి వెళ్తారు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇంకో వైపు ఏపీలో పదిహేను నెలలుగా కూటమి ప్రభుత్వం వైసీపీ మీద దూకుడుగా ఉన్నా బీజేపీ కేంద్ర స్థాయిలో అయితే పెద్దగా రియాక్ట్ అయిన దాఖలాలు లేవు. పైగా 2029 ఎన్నికల్లోనూ మూడు పార్టీలూ కలసి పోటీ చేయడానికే చూస్తున్నాయి. 2014 నుంచి 2019 దాకా అయితే ఈ పరిస్థితి లేదు. కానీ ఇపుడు సీన్ మారింది.దాంతో బీజేపీకి మద్దతు ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తే తమకేమిటి లాభం అనే ఆలోచనలో వైకాపా వుంది.. దీనిపై వైకాపాస్ సీనియర్ నేతలు చర్చించుకుంటున్నారు.. అంతే కాదు ఏపీలో బలపడడానికి కాంగ్రెస్ చూస్తోంది. బీజేపీతో బంధం అంటే వైసీపీ హార్డ్ కోర్ ఓటు బ్యాంక్ కి గండి పెట్టడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంది అని అంటున్నారు. దాంతో వైసీపీ అయితే ఆలోచనలోనే ఉంది అంటున్నారు ఎవరికీ మద్దతు లేదు అని న్యూట్రల్ గా ఉండడం ఉత్తమం అన్న మాట కూడా ఉంది అయితే ఉప రాష్ట్రపతి పదవి రాజ్యాంగ పదవి కాబట్టి ఇందులో రాజకీయం చూడకూడని అనుకుంటే మాత్రం బీజేపీ అభ్యర్థికే మద్దతు ఇవ్వవచ్చు అన్నది మరో వాదనగా ఉంది అంటున్నారు.. గతంలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో వైకాపా బీజేపీ అభ్యర్థికి మద్దతు కూడా ఇచ్చింది. ఈసారి రాజ్ నాథ్ సింగ్ మాటకు విలువనిచ్చి జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారు లేచి చూడాలి. వైకాపాకు ఉన్న ఎంపీలు ఓటు వేయనంతమాత్రాన, ఓటు వేసినా ఉపరాష్ట్రపతి అభ్యర్థికి వచ్చే నష్టమంటూ ఏమీ ఉండదు.

# అనంతలో గంజాయి చాక్లెట్ల కలకలం

● అనంతపురంలో గత కొన్ని రోజులగా గంజాయి చాక్లెట్ల విక్రయాలు కొనసాగిస్తున్న, డ్రగ్స్ ముఠా ● గంజాయి మత్తులో విద్యార్థులు ● తెలిసి తెలియని వయసులో గంజాయి సేవిస్తూ తమ భవిష్యత్తును పోగొట్టుకుంటున్న విద్యార్థులు ● పోలీసులు కౌన్సిలింగ్ తో పాటు అధికారులు ఎన్నిసార్లు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ మారని విద్యార్థులు



ఏపీ స్టేట్ క్రైమ్ బ్యూరో, మేజర్ న్యూస్, ఆగస్టు 19 అనంతపురం నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఆరవ తరగతి నుంచే గంజాయి సేవిస్తూ తమ బంగారు భవిష్యత్తును పోగొట్టుకుంటున్నారు అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లోని ప్రభుత్వ పాఠశాలలో సుమారు 20 మంది విద్యార్థులు గంజాయిని సేవిస్తూ పెడదోవ పడుతున్నారు. కలెక్టర్ ఆఫీస్ సమీపంలోని మున్సిపల్ హై స్కూల్ లో విద్యార్థులు గంజాయిని సేవిస్తూ, ప్రతిరోజు తోటి విద్యార్థులతో గొడవపడుతూ ఉపాధ్యాయులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. ముఖ్యంగా వీరికి గంజాయి ఎక్కడి నుంచి వస్తుంది అనే విషయంపై లోతుగా పరిశీలన,చేయాల్సిన అవసరం గట్టి, నిఘా ఏర్పాటు చేయాల్సింది. అనంతపురం పాతూరులోని ప్రభుత్వ పాఠశాలలో ప్రతిరోజు విద్యార్థులు, గోడదూకి బయటకు వచ్చి సిగరెట్లు తాగుతూ ఎంజాయ్ చేస్తూ చుట్టుపక్కల ఉన్నవారికి ఇబ్బందులు కలిగిస్తున్నారు. ముఖ్యంగా వీరికి గంజాయి విక్రయాలు నగరంలో పలుచోట్ల నుంచి వచ్చిన ఏజెంట్లు 50 రూపాయల నుంచి 200 రూపాయల వరకు చాక్లెట్ల రూపంలో సిగరెట్ల రూపంలో విక్రయిస్తున్నట్లు సమాచారం. ముఖ్యంగా గుంతకల్లు నుంచి రైళ్ల ద్వారా అనంతపురంకి వచ్చి టీవీ టవర్ సమీపంలోనూ, బుడ్డప్ప నగర్ ఏరియాలోను,రాణి నగర్ వినాయక నగర్ సమీపంలో ఉన్న ఏజెంట్లకు అమ్మి వారి ద్వారా విద్యార్థులకు, గంజాయిని, అమ్ముతున్నట్లు సమాచారం.అర్ధరాత్రి సినిమా వదిలిన తర్వాత ఈ విద్యార్థులు గంజాయి మత్తులో, ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని హొటల్ కి వెళ్లి అక్కడ ప్రతిరోజు అడ్డు వచ్చిన వారిని తీవ్రంగా కొట్టి, ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితులలో ఇబ్బందులు పెడుతున్న పరిస్థితి.. అనంతపురం నగరంలో చోటుచేసుకుంది. రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే పట్టాల మీదుగా గోడల వద్ద ఏజెంట్లు ఈ విద్యార్థులకు గంజాయి అమ్ముతున్నట్లు పక్కా సమాచారం. నగరంలో సుమారు 20 మంది ఏజెంట్లు గంజాయి విక్రయాలను కొనసాగిస్తూ విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నట్లు సమాచారం. పూర్తిస్థాయిలో పోలీసులు అధికారులు ప్రతి స్కూలును సందర్శించి విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి, ఆల్రెడీ గంజాయ్ మత్తుకు అలవాటు పడిన విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహిస్తే విద్యార్థుల జీవితాలు మెరుగుపడే అవకాశం ఉంది. పూర్తిస్థాయిలో అధికారులు చొరవ చూపి విద్యార్థుల భవిష్యత్తులను తీర్చిదిద్దాలని గంజాయి సేవిస్తున్న తల్లిదండ్రులు కోరుకుంటున్న పరిస్థితి.

# రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీస్తున్న వైసీపీ

**రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ విమర్శ**

ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా వైసీపీ నాయకులు, ఆ పార్టీ అనుబంధ మీడియా సంస్థలు, సాక్షి మీడియా, వైసీపీ సోషల్ మీడియా నడుపుతున్న వ్యక్తులు ఏమాత్రం సిగ్గు, శరం, లజ్జ, మానం లాంటివి వదిలేసి బరితెగించి అబద్ధాలు, దుష్ప్రచారాలు ప్రచారం చేస్తూ ప్రజల్ని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... అమరావతిలో రూ.52 వేల కోట్లతో జరుగుతున్న నిర్మాణాలను చూసి ఓర్వలేక వైసీపీ నేతలు ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎక్కడో వాగులు పొంగిన దృశ్యాలను అమరావతితో కలిపి బ్లూ మీడియా తప్పుడు కథనాలు ప్రసారం చేస్తోందని మండిపడ్డారు. అవాస్తవాలను వాస్తవాలుగా చిత్రీకరించేందుకు వైసీపీ నాయకులు పడరాని పాట్లు పడుతున్నారని, సొంత మీడియాతో అమరావతి రాజధానిపై నిత్యం విషం చిమ్ముతున్నారని, అదిగో పులి అంటే ఇదిగో తోక అన్నట్లు... జగన్ తెరవెనుకుండి వరద భయాన్ని ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు. విజయవాడ, పొన్నూరు మునిగిపోయిందని బులుగు మీడియా ప్రచారం చేస్తుందని, ప్రకాశం బ్యారేజ్లో ఒక్క గేటుకు చిన్న రిపేర్ వస్తే దానిపై రాద్ధాంతం చేస్తున్నారని, బ్యారేజ్లో 69 గేట్లు బాగానే పనిచేస్తున్నాయని అన్నారు. 400 ఏళ్ల చరిత్ర గల హైదరాబాదే చిన్నపాటి వర్షానికి అతలాకుతలం అవుతుంటే... సముద్ర మట్టానికి అత్యంత దగ్గరగా ఉండే అమరావతిలో చిన్నపాటి వర్షం కురిస్తే.. ఆ వర్షానికే అమరావతి మునిగిందని జగన్ చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ తన సొంత ఇంటిని తాడేపల్లిలో కట్టుకున్నాడని.. తాడేపల్లిలో జగన్ ఇల్లు మునిగిందా అని సూటిగా ప్రశ్నించారు. ధైర్యం ఉంటే అమరావతి వచ్చి సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ చూసి వెళ్లాలని జగన్ అండ్ కోకు సవాల్ విసిరారు. ఏపీవ్యాప్తంగా విశేష ఆదరణ పొందుతున్న అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2 పథకాలతో పాటు విద్య పథకాల ద్వారా కూటమి ప్రభుత్వానికి వస్తున్న ఆదరణే జగన్ అసహనానికి కారణమని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ఇలాంటి సంక్షేమ పథకాలను చూసి జగన్ అండ్ కో ఓర్వలేక పోతున్నారని, సూపర్ సిక్స్ లోని హామీలు అద్భుతంగా అమలౌతున్నాయని మోహనకృష్ణ పేర్కొన్నారు. కడప 'మా అడ్డా' అని చెప్పుకునే జగన్ కు ఎదురు దెబ్బ తిగిలింది. పులివెందుల వారి జాగీరనుకున్నారు.. జడ్పీటీసీ ఎన్నికల్లో పులివెందుల ప్రజలు వైసీపీకి తగిన బుద్ధి చెప్పారు. పులివెందుల ప్రజానీకం వైసీపీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కకుండా చేశారు. జగన్ కు ప్రజలపట్ల ఏమాత్రం గౌరవం లేదు, దేశం పట్ల భక్తి భావాలు లేవు. ఆయనకు ఎప్పుడు చూసినా స్వార్థం, కుట్రలు-కుతంత్రాలు, విధ్వంసకాండ మాత్రమే కావాలి. కూటమి ప్రభుత్వానికి రోజురోజుకీ జనాల్లో పెరుగుతున్న ఆదరణ... చూసి తట్టుకోలేకపోతున్నారని, రాజకీయంగా ఎదుర్కోలేక రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ను దెబ్బతీసేందుకు యత్నిస్తున్నారని, ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై రాజద్రోహం కేసులు నమోదు చేయాలని మోహనకృష్ణ డిమాండ్ చేశారు.



# ఏపి బార్‌ల లైసెన్స్ దరఖాస్తు రుసుము భారీ తగ్గింపు

**కొత్త బార్ విధానం ప్రకారం బార్‌ల కేటాయింపులో పారదర్శకత పెద్దపీట - బార్ లైసెన్స్ దరఖాస్తు రుసుము రూ. 5 లక్షలుగా నిర్ణయం**



విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నూతన బార్ పాలసీ దరఖాస్తుదారులకు వరంలా మారిందని, లైసెన్స్ ఫీజులో భారీ తగ్గింపుతో పాటు లైసెన్స్ ఫీజును బార్ యజమానులు ఆరు సులభ వాయిదాల్లో చెల్లించే సదుపాయం కల్పించడంతో వారికి ఆర్థికంగా లాభదాయకంగా మారనుందని ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్ తెలిపారు. గతంలో బార్ లైసెన్స్ దారులు ఫీజు మొత్తాన్ని ఒకేసారి చెల్లించాల్సిరావడం వారికి ఆర్థికంగా భారమైందన్నది వాస్తవమన్నారు.
బార్ లైసెన్స్ ఫీజులో భారీ తగ్గింపు దరఖాస్తుదారులకు గొప్ప వరమని, అంతేకాకుండా ఎక్కువ మంది దరఖాస్తుదారులను ఆకర్షించే అవకాశం కల్పిస్తుందన్నారు. ఉదాహరణకు కడపలో బార్ లైసెన్స్ ఫీజు గతంలో రూ. 1.97 కోట్లు ఉండగా, ఇప్పుడు రూ. 55 లక్షలకు తగ్గించారు. అదేవిధంగా అనంతపురంలో లైసెన్స్ ఫీజు రూ. 1.79 కోట్ల నుండి రూ. 55 లక్షలకు, తిరుపతిలో రూ. 1.72 కోట్ల నుండి రూ. 55 లక్షలకు, ఒంగోలులో అంతకుమునుపు రూ. 1.4 కోట్ల నుండి రూ. 55 లక్షలకు తగ్గించడం జరిగిందన్నారు. అలాగే లైసెన్స్ దారులు ఫీజును ఆరు వాయిదాల్లో చెల్లించే సదుపాయం కల్పించారు. అదేవిధంగా పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరులో బార్ లైసెన్స్ ఫీజు గతంలో రూ. 71 లక్షల ఉండగా రూ. 35 లక్షలకు తగ్గించారని వివరించారు. కొత్త బార్ విధానంలో దరఖాస్తు రుసుము రూ. 5 లక్షలకు తగ్గించగా, అంతకుమునుపు విధానంలో తొంభై శాతం పట్టణ స్థానిక సంస్థల్లోని బార్లు రూ. 5 లక్షలకు మించి దరఖాస్తు రుసుము చెల్లించాల్సి వచ్చేదన్నారు. అంతకుమునుపు విశాఖపట్నం, విజయవాడ, రాజమహేంద్రవరం, నెల్లూరు, గుంటూరులో 362 బార్లకు ప్రతి దరఖాస్తుకు రూ. 10 లక్షల దరఖాస్తు రుసుము ఉండేదని, మదనపల్లె, చీరాల, బాపట్ల, ఒంగోలు వంటి చిన్న మునిసిపాలిటీలలో దాదాపు 399 బార్లకు దరఖాస్తు రుసుము రూ. 7.5 లక్షలు ఉండేదని, ఇప్పుడు రాష్ట్రం అంతటా ఏకరూపంగా రూ. 5 లక్షల దరఖాస్తు రుసుము నిర్ధారించడం జరిగిందన్నారు. ఆరోగ్యకరమైన పోటీని ప్రోత్సహించడానికి బార్ లైసెన్సులను బహిరంగ లాటరీ ద్వారా కేటాయిస్తామని చెప్పారు. బార్ కార్యకలాపాలను లాభదాయకంగా మార్చేందుకు లైసెన్స్ ఫీజుని నిర్ణయించామని అన్నారు. యాభై వేల జనాభా వరకు ఉన్న పట్టణాలకు రూ. 35 లక్షలు, యాభై వేలకు మించి ఐదు లక్షల వరకు జనాభా ఉన్న చోట్ల రూ. 55 లక్షలు మరియు ఐదు లక్షలకు మించిన జనాభా ఉన్న నగరాలకు రూ. 75 లక్షల ఫీజు నిర్ధారించామని, ఇది రిటైల్ ఎ4 షాపులతో పోలిస్తే 26% నుండి 48% వరకు తక్కువ అని తెలిపారు. మరొక ప్రధాన ఉపశమనం ఏమిటంటే, కొత్త వ్యాపారాలను మరియు వ్యాపారవేత్తలను ప్రోత్సహించడానికి రెస్టారెంట్ తప్పనిసరి షరతుగా నిర్ణయించలేదన్నారు. ఇది పాత వ్యాపారవేత్తల గుత్తాధిపత్యాన్ని నిర్మూలించి ఎవరైనా ఈ విధానంలో పాల్గొనడానికి అవకాశం కల్పిస్తుందని తెలిపారు. దీంతో కొత్త దరఖాస్తుదారులను నూతన బార్ పాలసీ ఆకట్టుకుంటుందని అంచనా వేస్తున్నామన్నారు.

# విశాఖలో రష్యన్ బృందం పర్యటన

**ఏపీ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌తో ఒప్పందాలు - రష్యన్ యూనియన్ ఆఫ్ ఇండస్ట్రియలిస్ట్స్ అండ్ ఆంట్రప్రెన్యూర్స్ మధ్య నైపుణ్యాభివృద్ధిలో వ్యూహాత్మక భాగస్వామ్యం**

సూర్య ఉత్తరాంధ్ర ప్రత్యేక ప్రతినిధి
ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రష్యా ప్రతినిధి బృందం విశాఖలో పర్యటించింది. పరిశ్రమ, వాణిజ్య మంత్రిత్వశాఖ ప్రతినిధులు, రష్యన్ యూనియన్ ఆఫ్ ఇండస్ట్రియలిస్ట్స్ అండ్ ఆంట్రప్రెన్యూర్స్, ప్రముఖ విద్యావేత్తలు, సాంకేతిక నిపుణులు ఈ బృందంలో పాల్గొన్నారు. ఈ సమావేశం టెక్నికల్, వొకేషనల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రైనింగ్ రంగంలో అంతర్జాతీయ సహకారానికి ఒక కీలక మైలురాయిగా నిలిచింది. ఈ కార్యక్రమాన్ని మంగళవారం స్థానిక ఫోర్ పాయింట్ హొటల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్కిల్ డెవలప్‌మెంట్ %డ% ట్రైనింగ్ ప్రధాన కార్యదర్శి కోన శశిధర్ ఏపీ ఎస్ ఎస్ డి సి %శ్రీ%మేనేజింగ్ డైరెక్టర్ అండ్ సీఈవో గణేష్ కుమార్ ప్రారంభించారు. రష్యన్ బృందానికి సీనియర్ ఆర్ ఎస్ పిపి నేతృత్వం వహించింది. మెకానికల్, ఎలక్ట్రికల్, వెల్డింగ్, మెటలర్జీ రంగాల్లో



నైపుణ్యం కలిగిన 12 మంది ప్రతినిధులు ఈ బృందంలో ఉన్నారు. రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విద్య , నైపుణ్య ఎకోసిస్టమ్ పై కోన శశిధర్ రష్యన్ ప్రతినిధులకు వివరించారు. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల్లో విశ్వవిద్యాలయాల కీలక పాత్రపై ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొ. జి.పి. రాజశేఖర్ సూచనలు చేశారు.రష్యా ప్రతినిధులు ఇండస్ట్రీ%-%అకాడెమియా భాగస్వామ్యాలు మరియు ప్రాంతీయ పరిశ్రమలకు అనుకూల సాంకేతికతలపై చర్చించారు. కరికులం రూపకల్పన, ప్రాక్టికల్ శిక్షణ, అప్రెంటిస్‌షిప్‌లు, టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ తదితర అంశాలపై సంయుక్త చర్చలు నిర్వహించారు.
ఈ సమావేశంలో ఏపీ ఎస్ ఎస్ డి సి, ఆర్ఎస్పీపీ మధ్య లెటర్ ఆఫ్ ఇంటెన్ట్ పై సంతకాలు జరిగాయి. దీని ద్వారా సంయుక్త ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాల రూపకల్పన, జ్ఞాన మార్పిడి, వ్యూహాత్మక సహకారం కోసం మార్గం సుగమం కానుంది. ఈ ఒప్పందం ఆధారంగా ఆంధ్రప్రదేశ్ యువతకు దేశీయంగా మరియు రష్యన్ పరిశ్రమల్లో ఉద్యోగావకాశాలు మెరుగుపడనున్నాయి.

# మహిళలకు భద్రతా కవచం శక్తి యాప్

**రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్. రాయపాటి శైలజ**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి
శక్తి యాప్ మహిళలకు రక్షణ కవచంలా ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్. డాక్టర్. రాయపాటి శైలజ అన్నారు. విజయవాడ వన్ టౌన్ లోని కేబీఎన్ కళాశాలలో మంగళవారం "మహిళల సంక్షేమం, భద్రత, రక్షణ మరియు సాధికారతపై జిల్లా స్థాయి అవగాహన సమావేశం" జరిగింది. ఎన్టీయార్ జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత సంస్థ, ఉమెన్స్ స్టడీ సెంటర్ %-% కేబీఎన్ కళాశాల సహకారంతో నిర్వహించిన అవగాహన సదస్సుకు రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ రాయపాటి శైలజ మాట్లాడుతూ మహిళలు ఎటువంటి ఆపదలో ఉన్నా శక్తి యాప్ లో సహాయం కోరవచ్చున్నారు. మహిళలు, బాలికలు శక్తి యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు. ఇటీవల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు డిజిటల్ భద్రతా చైతన్యం పెంచుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్ లైన్స్, చట్టపరమైన రక్షణను ఉపయోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ అకౌంట్లు సృష్టించి




అపవాదులు వేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి పై అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్ లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు.
మహిళల భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టమైన చట్టాలు, కార్యక్రమాలు నిర్వహిస్తుందని డాక్టర్ రాయపాటి శైలజ అన్నారు. ఇప్పటికీ అక్కడక్కడ కొన్ని సంఘటనలు జరుగుతున్నాయని, వాటి నివారణకు క్షేత్రస్థాయి నుండి అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళలపై అన్యాయాలు, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్పిన్నింగ్ మిల్స్ సమస్యలపై చర్చించిన సి.ఎస్. కె.విజయానంద్



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలోని స్పిన్నింగ్ మిల్స్ సమస్యలపై ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్ మిల్స్ ఫెడరేషన్ ప్రతినిధులు, పరిశ్రమలు, విద్యుత్, చేనేత మరియు జౌళి శాఖ అధికారులతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ చర్చించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని చేనేత మరియు జౌళి పరిశ్రమల పునరుద్ధరణ, అభివృద్ధికి చేయూతను అందివ్వాలనే అంశంపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారన్నారు. వారి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని చేనేత మరియు జౌళి యూనిట్ల పునరుద్ధరణకు చేపటాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన పథకాలు, అందించాల్సిన ప్రోత్సాహాలు తదితర అంశాలపై ఈ సమావేశంలో ఆయన సమగ్రంగా చర్చించారు. రాష్ట్రంలో ఉన్న టెక్స్ టైల్స్ యూనిట్లలో సిక్ అయిపోయిన వాటి పునరుద్ధరణకు ప్రభుత్వ పరంగా ఏ మేరకు సహాయాన్ని అందజేసే అవకాశం ఉంటుందో అంచనాలతో ప్రతిపాదలను రూపొందించాలని పరిశ్రమలు, విద్యుత్, చేనేత మరియు జౌళి శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రభుత్వ స్థాయిలో తీసుకోవాల్సిన నిర్ణయాలపై నివేదికలు అందజేస్తే, వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.రాష్ట్ర పరిశ్రమల శాఖ కార్యదర్శి ఎన్ యువరాజ్ పవర్ పాయింట్ ప్రెజంటేషన్ ద్వారా రాష్ట్రంలోని టెక్స్ టైల్స్ యూనిట్లు సితిగతులు, కొన్ని యూనిట్లు సిక్ అవ్వడానికి దారితీసిన కారణాలను, వాటి పునరుద్ధరణకు ప్రభుత్వం పరంగా చేపట్టాల్సిన చర్యలను వివరించారు.ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్ మిల్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కోటేశ్వర రావు, సుధాకర్, ఫణి తదితరులు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న రాయితీ బకాయిలను వెంటనే చెల్లించాలని, పవర్ టారిఫ్ రిబేటుగా యూనిట్ కు ప్రభుత్వం ఇస్తున్న రూ.2/- ల రిబేటు నెలవారి విద్యుత్ బిల్లులోనే తగ్గించేలా చూడాలని, టెక్స్ టైల్ పరిశ్రమలే స్వంతగా క్యాప్టివ్ పవర్ యూనిట్లను స్థాపించుకునేందుకు అనువుగా అనుమతులు, రాయితీలను అందజేయాలని మరియు ప్రస్తుతం ఉన్న ఇ.డి. చార్జీల విషయంలో పాత విదానాన్నే అనుసరించాలని వారు కోరారు.రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ స్పెషల్ సి.ఎస్. సిసోడియా, ఆర్థిక శాఖ కార్యదర్శి రోనాల్డు రాస్, అన్ని డిస్కమ్ ల సి.ఎం.డి.లు వర్చ్యువల్ గాను, రాష్ట్ర చేనేత మరియు జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, పరిశ్రమల శాఖ అదనపు సంచాలకులు రామలింగేశ్వర రాజు మరియు ఆంధ్రప్రదేశ్ టెక్స్ టైల్ మిల్స్ ఫెడరేషన్ ప్రతినిధులు కోటేశ్వర రావు, సుధాకర్, ఫణి తదితరులు ప్రత్యక్షంగా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బీసీ డీ కుల ధ్రువీకరణతో నగరాలకు ఎంతో మేలు

**రాష్ట్రబీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో నగరాల అభివృదికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను నగరాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్, ఆ సామాజిక వర్గ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో ముందు ఇచ్చిన హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు, మంత్రి సవితకు కృతజ్ఞతలు తెలియజేశారు. నగరాలందరికీ ఒకేలా బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం వల్ల ప్రభుత్వ పథకాలు అందుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, నగరాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడానికి సీఎం చంద్రబాబు కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నగరాలకు బీసీ-డీ ధ్రువీకరణ పత్రాలు అందజేయాలని ఆదేశించామన్నారు. గతంలో కేవలం ఉత్తరాంధ్ర, కృష్ణా జిల్లాలో మాత్రమే నగరాలకు బీసీ-డీ కుల ధ్రువీకరణ పత్రాలు దజేసేవారన్నారు. ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలోనూ నగరాలందరికీ బీసీ-డీ కులధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్నారన్నారు. దీనివల్ల ప్రభుత్వ పథకాలు అందే అవకాశం నగరాలకు కలిగిందన్నారు. నగరాలను అన్ని విధాలా అభివృద్ధి చేయడమే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నగరాల సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలేశ్ మంత్రి సవిత దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితను నగరాల సామాజిక వర్గీయులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు, నగరాల సామాజిక వర్గీయులు పాల్గొన్నారు.

# అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ఎన్నిక

**త్వరలో ముస్లిం మైనార్టీ సమస్యలపై ముఖ్యమంత్రిని కలవనున్న స్టీరింగ్ కమిటీ**



విజయవాడ : వియజయవాడ లో సయ్యద్ సలీం ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ రాష్ట్రంలోని ప్రాంతాల నుండి ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో అహలే సున్నతుల్ జమాత్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ లో మచిలీ పట్టణం కు చెందిన మత గురువులు రఫీక్ ఆలం ,విజయవాడ నుండి మత గురువులు అబ్దుల్ ముస్తఫా, భవానీపురం కు చెందిన మత గురువులు గోహర్ ఆలం,గుంటూరు నుండి మత గురువులు అపసర్జమ,చీరాల నుం చి మత గురువులు ముఫ్తి హబీబుల్లా, కాకినాడ నుంచి మత గురువులు గౌస్ మొహిదీ న్, కొండపల్లి సూఫీ మత గురువులు అల్తాఫ్ రజా సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు.ఈ సందర్భంగా స్టీరింగ్ కమిటీ సభ్యులు అల్తాఫ్ బాబా మాట్లాడుతూ ఇక నుం డి రాష్ట్రంలో జరిగే వక్ఫ్ బోర్డు, హజ్ కమిటీ, ఫైనాన్స్ కార్పొరేషన్, ఉర్దూ అక ాడెమీ, మైనారిటీలకు సంబంధించిన ప్రతి కమిటీలో ఆంధ్రప్రదేశ్ అహ్లే సున్నతుల్ జమాత్ పాత్ర కీలకంగా ఉండేలా చూడాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. త్వరలో ముస్లిం మైనార్టీల సమస్యలపై ఆంధ్రప్రదేశ్ అహలే సున్నతుల్ జమాత్ తరపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలను వివరిస్తామని తెలిపారు. ముఖ్యంగా వక్ఫ్ బోర్డు, మస్జిద్ వ్యవహా రాలు,ఇతర సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో కృషి చేస్తామని తెలిపారు.

# ఏపీలో వరద సహాయక చర్యలకు నిధుల విడుదల

అమరావతి: ఏపీలో కురుస్తున్న భారీ వర్షాలు, వరదల దృష్ట్యా తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ 16 జిల్లాలకు రూ.కోటి చొప్పున నిధులు విడుదల చేసింది. విపత్తు నిర్వహణ రాష్ట్ర కార్యాలయంలో ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.విజయలక్ష్మి జిల్లా కలెక్టర్లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పరిస్థితి సమీక్షించారు.కృష్ణా, గోదావరి, తుంగభద్ర నదుల ఉధృతి, జిల్లాల్లో కురుస్తున్న వర్షాల ప్రభావం గురించి తెలుసుకున్నారు. ఎక్కడా అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలని ఆదేశించారు. అవసరమైన చోట్ల ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. నిత్యావసర వస్తువులు, ఔషధాలు, పారిశుద్ధ్య సామగ్రి అందుబాటులో ఉంచాలన్నారు. పల్నాడు, బాపట్ల, గుంటూరు, ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, అనకాపల్లి, విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలకు రూ.కోటి చొప్పున వరద సహాయక చర్యల కోసం నిధులు మంజూరు చేసినట్లు చెప్పారు.



# ప్రకృతి విలయ తాండవం

## వరుస వరదలతో జనం సతమతం
## మధ్య సన్నకారు జీవుల విలవిల

**ప్రకృతి ప్రళయాలు, విపత్తులు మనకు కొత్తేమీ కాదు. కాకపోతే పర్యావరణంలో వచ్చిన పెనుమార్పుల కారణంగా- మండే ఎండలు, భారీ వర్షాలు, భూకంపాలు, సునామీలు సర్వసాధారణంగా మారాయి. ఆంధ్రప్రదేశ్‌లో భారీ వర్షాల ధాటికి కృష్ణా పరీవాహక ప్రాంతాల్లో అనేక చోట్ల ఇళ్లు, పొలాలు నీట మునిగాయి. లోతట్టు ప్రాంతాల్లో ముంపుబాధ తప్పలేదు. అయినా ప్రస్తుత దుస్థితికి మానవ తప్పిదాలు ప్రధానంగా తోడవుతున్నాయనేది చేదు నిజం. ప్రభుత్వపరంగా ఎన్ని చర్యలు చేపట్టినా పౌరుల్లో బాధ్యత పెరిగి, మార్పు వస్తేనే ప్రకృతి వనరుల పరిరక్షణ సాధ్యమవుతుంది. అప్పుడే మానవ ప్రేరిత విపత్తులను నివారించడం తేలికవుతుంది. ప్రకృతి విలయం పై ఓ సారి పరికిస్తే....**

ప్రజలకి నీటి కొరత లేకుండా ఉండటానికి, వ్యవసాయ ఆధారిత దేశమైన భారత దేశానికి వెన్నెముకగా ఉండటానికి వర్షాలు ముఖ్యం. కానీ ఇప్పుడు ఇవే వర్షాలు,మొత్తం మీద ప్రకృతే పగ పట్టినట్టు విలయతాండవం చేస్తూ ఉంది. ఇప్పటికే ఓ పక్క దేశంలో పలు చోట్ల క్లౌడ్ బర్స్ట్ లు ,ఇంకో వైపు ఇంకా ఆగని వరదలు ,వర్షాలు బీభీటితో జనం ఉక్కిరిబిక్కిరైపోతున్నారు. ఈ విపత్తులు కేవలం ప్రకృతిపరమైన సమస్యలు మాత్రమే కాక, మనుషుల వ్యర్థ నిర్వహణ, అడివి నాశనం, పట్టణ విస్తరణ, గ్రీన్ హౌస్ గ్యాస్ ఉత్పత్తి వంటి మానవకృషి కారణాల వల్ల మరింత తీవ్రతరం అవుతున్నాయి.

వర్షాలు, వరదలు ప్రధానంగా మధ్యతరగతి, దిగువ వర్గాల ప్రజల జీవితాలను ప్రభావితం చేస్తున్నాయి. రైతులు, చిన్న వ్యాపారులు, రోజువారీ జీతం పొందే రోజు కూలీలు తక్షణమే తమ ఆదాయం కోల్పోతారు. అలాగే, నివాసాలు, వాహనాలు, పాఠశాలలు, వ్యాపార కేంద్రాలు దెబ్బతినే అవకాశాలు పెరుగుతాయి.భారతదేశంలో వర్షాలు అనేది జీవనానికి అంతా అవసరమని చెప్పవచ్చు. కానీ ఈ మధ్య కాలంలో వర్షాలు, మెరుపు వరదలు తరచూ, అధిక తీవ్రతతో చోటు చేసుకుంటున్నాయి. ఒక్కరోజులోనే కొన్ని ప్రాంతాల్లో ప్రళయాన్ని పోలి ఉన్న వాతావరణం కనిపించింది. ఇది కేవలం సహజ వాతా వరణ మార్పు మాత్రమే కాదు, మానవతప్పిదాల కారణంగా పరిస్థితి మరింత భయంకరంగా మారింది. అడవుల కొట్టివేత, పట్టణ విస్తరణ, పరిశ్రమల కాలుష్యం, భూమి వినియోగ మార్పులు ఇవన్ని వర్షపాతం అసమానంగా మారడానికి, వరదల తీవ్రత పెరగడానికి కారణమవుతున్నాయి.ఈ విపత్తులు ముఖ్యంగా మధ్యతరగతి, దిగువ వర్గాల ప్రజలను నేరుగా ప్రభావితం చేస్తా యి. రైతులు, చిన్న వ్యాపారులు, రోజువారీ జీతం పొందే కార్మికులు, వీరి కుటుంబాలు,వారి జీవనోపాధి, ఆర్థిక స్థిరత్వం, ఆరోగ్యం అన్ని ప్రమాదంలో పడుతున్నాయి.

### వర్షాల స్వభావంలో మార్పులు

భారతదేశంలో వర్షాలు జీవనానికి అత్యంత అవసరమైనవి. సాధారణంగా వర్షాలు ప్రతి ప్రాంతానికి, సమయానికి సరిపడే విధంగా పడతాయి. కానీ ఇటీవల కాలంలో, సముద్రాల, భూభాగాల ఉష్ణోగ్రతలు పెరగడం వలన గాలి ప్రవాహాలు అసమానంగా మారాయి. ఫలితంగా, కొన్ని ప్రాంతాల్లో ఒక్కరోజులోనే భారీ వర్షాలు కురుస్తున్నాయి, మరికొన్ని ప్రాంతాల్లో వర్షం తక్కువగా పడుతుంది. ఉదాహరణకు, 2022%-%23లో మహారాష్ట్రలో కొన్ని ప్రాంతాల్లో రెండు గంటల్లోనే 300%-%400 మిల్లీమీటర్లు వర్షం కురిశాయి, ఇది సాధారణ వర్షానికి 3%-%4 రెట్లు ఎక్కువ.

**భూగోళ నిర్మాణం మరియు కొండల ప్రభావం** భారతదేశంలోని హిమాలయాలు, పశ్చిమ ఘాట్, తూర్పు ఘాట్ వంటి కొండల శ్రేణులు వర్షపాతం పునరావృతానికి ప్రధాన కారణాలు. గాలి కొండపైకి ఎక్కినప్పుడు చల్లబడుతుంది, నీరు ఆవిరై మేఘాలుగా కురుస్తుంది. పర్వతాల పక్కన ఉండే ప్రాంతాలు ఎక్కువ వర్షాన్ని పొందుతాయి. కేరళ, మహారాష్ట్ర వంటి పర్వత ప్రాంతాల్లో వరదలుగా వస్తాయి.

**సముద్రాల ఉష్ణోగ్రతలు :** భారత మహాసముద్రం, బంగాళాఖాతం, ఆరబ్ సముద్రం వర్షపాతం, వర్షకాల మార్పులకు కీలకమైనవిగా ఉన్నాయి. సముద్రాల వేడెక్కడం వలన సముద్రాల నుండి వచ్చే ఆవిరి ఎక్కువగా కదలడం, వర్షం అసమానంగా పడటానికి కారణమవుతుంది.

### 2. మానవనిర్మిత కారణాలు

**అడవుల కొట్టివేత :** అడివి ప్రాంతాలను కొట్టెయ్యడం వలన వర్షపు నీరు భూగర్భంలోకి చేరకుండా, భూభాగంపై నిలిచిపోవడం జరుగుతుంది. వృక్షాలు, మట్టిని భద్రపరిచే సామర్థ్యాన్ని కోల్పోవడం వలన, వర్షం తక్కువగా శోషించబడుతుంది. ఫలితంగా, చిన్న వర్షంలోనూ కొంత ప్రాంతం వరదల కింద పడుతుంది.

**నగరాల విస్తరణ :** పట్టణ విస్తరణ వలన డ్రెయినేజ్ వ్యవస్థలు సరిపడా రూపకల్పన కాని కారణంగా వర్షపు నీరు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతుంది. రోడ్లపై, మార్కెట్ ప్రాంతాల్లో నీరు నిలిచిపోవడం, పెద్ద వర్షంలో నగరంలో వరదల పరిస్థితి ఏర్పడుతుంది. 2020%-%21లో ముంబైలో 24 గంటల్లో 250 మిల్లీమీటర్లు వర్షం కురిసినప్పుడు, వాహనాలు, ఇళ్లు, మార్కెట్లు గందరగోళంలో పడిపోయాయి.



**పారిశ్రామిక కాలుష్యం :** పరిశ్రమల వ్యర్థాలు, వాయు కాలుష్యం వాతావరణ స్థిరత్వాన్ని తగ్గించి వర్షపాతం అసమానంగా మారడానికి కారణమవుతాయి. పరిశ్రమల పొగలు, కార్మికులు ఉత్పత్తి చేసే వాయువులుబీఇవి వాతావరణం మీద ప్రతికూల ప్రభావం చూపిస్తాయి.

**వ్యవసాయ మార్పులు :** ఎరువుల అధిక వినియోగం, సాగునీటి మార్పులు, మట్టిపురుగు సమస్యలుబీ ఇవి మట్టిని నిర్లక్ష్యంగా మార్చడం వల్ల, వర్షపు నీరు భూగర్భంలోకి చేరక, ఉపరితల ప్రవాహంగా నిలుస్తుంది. వర్షపాతం ఎక్కువగా కురిసినప్పుడు పంటలు, రైతుల ఆదాయం నష్టపోతుంది. 2022%-%23లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కొన్ని పల్లెలు వరదల వల్ల పంటలన్నీ నష్టపోయాయి.

ప్రళయ, భారీ వర్షాల సమయంలో ప్రజలకు రియల్-టైమ్ హెచ్చరికలు అందించడం కూడా ముఖ్యమైన పని. వర్షపు తీవ్రత, వరద అవకాశాలు, రహదారులు, రక్షణ కేంద్రాల సమాచారయఅన్ని ప్రజలకు అందిస్తే, వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చు. ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన ఎమర్జెన్సీ కేంద్రాలు, తక్షణ సహాయం కేంద్రాలు, క్షేత్రస్థాయి వైద్య సదుపాయాలు, ఆహార మరియు నీటి సరఫరాబీఇవన్ని విపత్తు సమయంలో మధ్యతరగతి మరియు దిగువ వర్గాల ప్రజలకు జీవనోపాధి రక్షణలో కీలక పాత్ర పోషిస్తాయి. వ్యక్తిగత స్థాయిలో కూడా జాగ్రత్తలు అత్యంత అవసరం. వర్షపాతం అధికంగా ఉంటే ఇళ్ల నిర్మాణం, పైకి నీరు చేరకుండా డిజైన్ చేయడం, ఫలవంతమైన డ్రెయినేజ్ ఏర్పాటు, భద్రతా సామగ్రి సిద్ధంఅన్ని అత్యవసర సూచనలు. తక్షణ సహాయం కోసం ఆహారం, పానీయ నీరు, మందులు, ఫ్లాష్లైట్, మొబైల్ ఛార్జర్లు సిద్ధంగా ఉంచడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో సమస్యలు తగ్గుతాయి. అలాగే, వర్షకాల సమయంలో వెలుపల పని చేసే కార్మికులు, రైతులు, వ్యాపారులు పని సమయాలను సర్దుబాటు చేసుకోవడం, ప్రమాదాన్ని తగ్గించడానికి సహాయపడుతుంది.

సమాజస్థాయి చర్యలు కూడా సమగ్ర నివారణలో ముఖ్యమైనవి. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో వర్షపు పరిస్థితులపై అవగాహన పెంచడం, క్షేత్రస్థాయి సహకార సమితులు ఏర్పాటు చేయడం, పడిపోయిన ఇళ్లు, ప్రజలు, వాహనాలు, పశువులను రక్షించడం విపత్తులను తగ్గించడానికి ఉపయోగపడతాయి. అదనంగా, పర్యావరణ పరిరక్షణపై దృష్టి పెట్టడం, అడివులను కాపాడడం, చెట్లు నాటడం, మట్టిని పరిరక్షించడం వంటి చర్యలు భవిష్యత్తులో వర్షపాతం అసమానంగా రావడానికి, వరదల తీవ్రతను **తగ్గించడానికి కీలకమైన చర్యలు. :** రైతులకు ప్రత్యేక జాగ్రత్తలు మరింత అవసరం. వర్షకాల సమయంలో పంటల రక్షణ, పొలాల్లో నీరు నిలవకుండా అంచుల సరిచేత, అవసరమైతే తాత్కాలిక రక్షణ విధులుబీ%శ్రీ% రైతుల ఆదాయం, జీవనోపాధిని కాపాడడానికి కీలకం. చిన్న వర్షంలోనూ భద్రతా చర్యలు తీసుకోవడం, పంటలను రక్షించడం, నీటి పారుదల మార్గాలను ముందుగానే సరిచేయడంబీఇలా వ్యవహరిస్తే, రైతులు వరదల నష్టాన్ని తగ్గించవచ్చు.

## నష్టాలు



**1. రైతులు – పంటలపై ప్రభావం :** భారీ వర్షాలు మరియు వరదల వల్ల పంటలు నష్టపోవడం జరుగుతుంది. ఎంతో కష్టపడి పండించిన ధాన్యం, ఇతర పంటలు ఒక్కరోజులోనే నశిస్తాయి. ఇది రైతుల ఆర్థిక పరిస్థితిని తీవ్రంగా దెబ్బతీస్తుంది. వర్షపాతం ఎక్కువగా ఉండటం, పంటలు తేమ కారణంగా నశించడం, సాగునీటి మార్గాలు గందరగోళంబీఅన్నీ రైతులను ఆర్థికంగా బలహీనంగా చేస్తాయి.

**2. చిన్న వ్యాపారాలు :** మధ్యతరగతి కుటుంబాలు వీటిలో ఎక్కువగా ఉంటాయి. బలహీన మట్టి రోడ్లు, నీరు నిలిచే ప్రాంతాలు వలన దుకాణాలు, సరుకుల స్టోర్లు నీటిలో మునిగిపోతాయి. ఫలితంగా, వ్యాపార నష్టాలు, ఖర్చులు పెరుగుతాయి.

**3. రోజువారీ జీతం పొందే కార్మికులు :** రోజువారీ జీతం పొందే కార్మికులు, కూలీలు, నిర్మాణ పనితనులువర్షపాతం కారణంగా పని చేయలేక, ఆదాయం కోల్పోతారు. చిన్న కుటుంబాలు, పిల్లలు, వృద్ధులుఅందరూ ఈ పరిస్థితుల్లో ఆర్థికంగా బలహీనతను ఎదుర్కోవాలి.

**4. పెట్టుబడులు, వాహనాలు, వ్యక్తిగత–ఆస్తులు :** పట్టణ ప్రాంతాల్లో, రోడ్లలో నీరు నిలిచే కారణంగా వాహనాలు, మోటార్సైకిల్లు, పర్సనల్ ఆస్తులు నష్టపోతాయి. మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితిపై దీని ప్రభావం తక్షణం స్పష్టంగా కనిపిస్తుంది.

**5.–ఆరోగ్యం మరియు సామాజిక జీవితం :** వర్షపాతం, వరదల కారణంగా ఇళ్ల లోపలి పరిస్థితులు చెరగడం, నీటి నిల్వ, చెత్త నిల్వబ%ఖశ్రీశ్రీ% ఇవి ఆరోగ్య సమస్యలకు దారితీస్తాయి. జలజవ్యాధులు, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు?ంగా వ్యాప్తి చెందుతాయి. ఈ పరిస్థితులు సామాజిక జీవన విధానాన్ని కూడా దెబ్బతీస్తాయి.

భారీ వర్షాలు, మేఘపాతం, వరదలు మధ్యతరగతి మరియు దిగువ వర్గాల జీవనోపాధిని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నప్పటికీ, సరైన చర్యలు తీసుకుంటే వీటి ప్రభావాన్ని తగ్గించవచ్చు. ప్రభుత్వం, వ్యక్తులు, సమాజంకలిసి సమన్వయం చేయడం అత్యంత అవసరం. పట్టణ ప్రాంతాల్లో డ్రెయినేజ్ వ్యవస్థలు బలహీనంగా ఉండడం, కాలువలు నిలిచిపోయే పరిస్థితులు వర్షపు నీరు పారవేయకుండా, వరదల ప్రమాదాన్ని పెంచుతాయి. అందుకే ప్రభుత్వాలు కొత్త నీటి పారుదల, డ్రెయినేజ్ వ్యవస్థలను ఏర్పాటు చేసి, పాత వాటిని మరమ్మత్తు చేయడం, నగరాల లోపల నీరు వేగంగా పారగలిగే మార్గాలను సృష్టించడం అత్యవసరం.

ఇలాంటి సమగ్ర, సమన్వయ చర్యలు తీసుకుంటే, భారీ వర్షాలు, మేఘపాతం, వరదల ప్రభావాన్ని గణనీయంగా తగ్గించడం, మధ్యతరగతి మరియు దిగువ వర్గాల ప్రజల జీవనోపాధిని రక్షించడం సులభం అవుతుంది. ప్రభుత్వం, వ్యక్తులు, సమాజం కలిసి పనిచేయడం ద్వారా మాత్రమే విపత్తులు నియంత్రణలోకి రావచ్చు. భారీ వర్షాలు, మేఘపాతం, వరదలు మన దేశంలో సార్వజనీన సమస్యలుగా మారుతున్నాయి. ఇవి కేవలం ప్రకృతి పరిణామాలు మాత్రమే కాదు, మానవతప్పిదాల వల్ల మరింత తీవ్రతరం అవుతున్నాయి. అడివుల నాశనం, పట్టణ విస్తరణ, పారిశ్రామిక కాలుష్యం, సాగునీటి మార్పులు అన్ని కలసి వర్షాల తీవ్రతను పెంచుతున్నాయి. మధ్యతరగతి మరియు దిగువ వర్గాల ప్రజల జీవనోపాధి, ఆర్థిక పరిస్థితులు, ఆరోగ్యం, సామాజిక జీవనంబీ ఇవి నేరుగా ప్రభావితమవుతున్నాయి. రైతులు, చిన్న వ్యాపారులు, రోజువారీ జీతం పొందే కార్మికులువారిలో ప్రతీ ఒక్కరు విపత్తుల ప్రభావం ఎదుర్కోవలసి వస్తోంది.అయితే, సరైన జాగ్రత్తలు, సమగ్ర సమన్వయ చర్యలు తీసుకుంటే, ఈ విపత్తులను నియంత్రించవచ్చు. ప్రభుత్వాలు, వ్యక్తులు, సమాజం అందరూ కలిసి ప్రయత్నిస్తే, డ్రెయినేజ్ వ్యవస్థల మెరుగుదల, ఎమర్జెన్సీ కేంద్రాలు, రియల్-టైమ్ హెచ్చరికలు, పర్యావరణ పరిరక్షణబీఇవి వర్షాల ప్రభావాన్ని తగ్గించడానికి, ప్రజల జీవనోపాధిని రక్షించడానికి సహాయపడతాయి. వ్యక్తులు కూడా తమ ఇళ్ళు, పంటలు, కుటుంబాలను భద్రపరిచే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి. మనం పరస్పర సహకారం, జాగ్రత్త, అవగాహనతో, ప్రకృతి సవాళ్లను అధిగమించవచ్చు. భవిష్యత్తులో భారీ వర్షాలు, మేఘపాతం, వరదల వల్ల మధ్యతరగతి మరియు దిగువ వర్గాల జీవనోపాధి క్షీణించకుండా, ప్రతి ఒక్కరూ సురక్షితంగా, ఆర్థికంగా బలంగా జీవించగలిగే పరిసరాలను సృష్టించడం మన బాధ్యత. ఇలాగే సహకారం, అవగా హన, జాగ్రత్తల ద్వారా, ప్రకృతితో సమన్వయం కలిగి జీవించే ప్రణాళికలు సత్వరం అమలు చేయగలిగితే ఈ విపత్తుల రాకుండా నివారించవచ్చు ,అలాగే వాటి బారి నుండి కాపాడుకోవచ్చు కూడా!

**తేజస్విని, హైదరాబాద్**



## ప్లాస్టిక్, చెత్త నిర్వాహణ లోపాలు

చెత్త, ప్లాస్టిక్ సరైన విధంగా పారవేయకపోవడం, కాలువలను అడ్డుకోవడం వలన వర్షపు నీరు నిలిచిపోతుంది. చిన్న వర్షంలోనూ నగరాలు తడిసి, పెద్ద వరదల పరిస్థితి ఏర్పడుతుంది. 2019%-%20లో హైదరాబాదు, చెన్నై నగరాలు చిన్న వర్షంలోనే వరదల కింద పడిన ఉదాహరణలు ఉన్నాయి. భారీ వర్షాలు, మేఘపాతం, వరదలు ప్రధానంగా మధ్యతరగతి మరియు దిగువ వర్గాల జీవనోపాధిని నేరుగా ప్రభావితం చేస్తాయి. రైతులు, చిన్న వ్యాపారులు, రోజువారీ జీతం పొందే కార్మికులు, వాహన వేతన ఉద్యోగులువారి జీవితం విపత్తుల సమయంలో చాలా అసహజంగా మారుతుంది.



# 2025 ఆసియా కప్ టీమ్ ఇండియా ప్లేయింగ్ XI

## ముగ్గురు స్పిన్నర్లు -ఇద్దరు ఫాస్ట్ బౌలర్ల కు ఛాన్స్ - సెప్టెంబర్ 10న భారత్ తన మొదటి మ్యాచ్



2025 ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభమవుతుంది. టీమ్ ఇండియా తన ప్రయాణాన్ని సెప్టెంబర్ 10 నుంచి ప్రారంభిస్తుంది. ఈసారి ఆసియా కప్ టీ20 ఫార్మాట్లో జరగనుంది. అబుదాబి, దుబాయ్లలో అన్ని మ్యాచ్లు జరుగుతాయి. పిచ్, పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, టీమ్ ఇండియా ప్లేయింగ్ ఎలెవన్లో 3 స్పిన్నర్లు, 2 ఫాస్ట్ బౌలర్లను ఆడించే అవకాశం ఉంది. హార్దిక్ పాండ్యా మూడో ఫాస్ట్ బౌలర్గా బౌలింగ్ చేయనున్నారు. ఈ విధంగా, భారత్ 6 బౌలింగ్ ఆప్షన్లతో జట్టును సిద్ధం చేయనుంది.

ముందుగా, 2025 ఆసియా కప్ కోసం బిసిసిఐ%×% ఇంకా టీమ్ ఇండియాను ప్రకటించలేదు. నివేదికల ప్రకారం, ఆగస్టు 19, మంగళవారం నాడు జట్టు ప్రకటిస్తారు. అంతకు ముందే, టీమ్ ఇండియా సాధ్యమైన ప్లేయింగ్ ఎలెవన్ గురించి మీకు తెలియజేస్తున్నాం.

ఈ ఆటగాళ్లను ప్లేయింగ్ ఎలెవన్లో చేర్చవచ్చు

వికెట్ కీపర్ బ్యాట్స్మన్ సంజు శామ్సన్, టీ20 నంబర్-1 బ్యాట్స్మన్ అభిషేక్ శర్మ ఇన్నింగ్స్ ప్రారంభిస్తారు. చాలా నివేదికలు శాంసన్ను జట్టు నుంచి తప్పించవచ్చనే విశ్లేషణలు చేస్తున్నాయి. అయితే హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఈ ఆటగాడి ప్రతిభ బాగా తెలుసు. కాబట్టి సంజూకి అవకాశం రావడం ఖాయంగా కనిపిస్తోంది. మూడు నంబర్లో శ్రేయాస్ అయ్యర్ లేదా తిలక్ వర్మలో ఒకరు ఆడవచ్చు. తిలక్ చాలా కాలంగా టీ20 జట్టులో భాగం, అయితే అయ్యర్ %ఖూా% 2025లో 600 కంటే ఎక్కువ పరుగులు చేసి తన స్థానాన్ని పటిష్ట పరుచుకున్నాడు. .

**మిడిల్ ఆర్డర్ ఇలా ఉండవచ్చు**

కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నంబర్ నాలుగులో ఆడటం ఖాయం. ఆ తర్వాత ఐదో స్థానంలో అక్షర్ పటేల్ కనిపించవచ్చు. ఆ తర్వాత హార్దిక్ పాండ్యా ఆడటం కూడా ఖాయం. ఏడో స్థానంలో వికెట్ కీపర్ బ్యాట్స్మన్ జితేశ్ శర్మ కనిపించవచ్చు. %ఖూా% 2025లో అతను ఒక బలమైన ఫినిషర్గా ఎదిగాడు. కాబట్టి, భారత మేనేజ్మెంట్ అతనికి ఏడో స్థానంలో అవకాశం ఇవ్వవచ్చు.

బౌలింగ్ గురించి మాట్లాడితే, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ ప్రధాన ఇద్దరు స్పిన్నర్లు ప్లేయింగ్ ఎలెవన్లో ఉండవచ్చు. అక్షర్ పటేల్ మూడో స్పిన్నర్ పాత్ర పోషిస్తాడు. జస్ప్రీత్ బుమ్రా, అర్ష్దీప్ సింగ్ ఇద్దరు ప్రధాన ఫాస్ట్ బౌలర్లు అవుతారు. హార్దిక్ పాండ్యా మూడో ఫాస్ట్ బౌలర్ పాత్ర పోషిస్తాడు.

ఆసియా కప్ కోసం టీమ్ ఇండియా యొక్క సాధ్యమైన ప్లేయింగ్ **ఎలెవన్-** సంజు సామ్సన్, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ/శ్రేయాస్ అయ్యర్, సూర్యకుమార్ యాదవ్, అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యా, జితేశ్ శర్మ/శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, అర్ష్దీప్ సింగ్, జస్ప్రీత్ బుమ్రా.

### ఆసియా కప్ షెడ్యూల్ గ్రూప్ స్టేజ్

9 సెప్టెంబర్: ఆఫ్ఘానిస్థాన్ - హాంకాంగ్
10 సెప్టెంబర్: భారత్ - యూఏఈ
11 సెప్టెంబర్: బంగ్లాదేశ్ - హాంకాంగ్
12 సెప్టెంబర్: పాకిస్థాన్ - ఒమన్
13 సెప్టెంబర్: బంగ్లాదేశ్ - శ్రీలంక
14 సెప్టెంబర్: భారత్ - పాకిస్థాన్
15 సెప్టెంబర్: శ్రీలంక - హాంకాంగ్
16 సెప్టెంబర్: బంగ్లాదేశ్ - అఫ్గానిస్థాన్
17 సెప్టెంబర్: పాకిస్థాన్ - యూఏఈ
18 సెప్టెంబర్: శ్రీలంక - అఫ్గానిస్థాన్
19 సెప్టెంబర్: భారత్ - ఒమన్
**సూపర్ 4**
20 సెప్టెంబర్: గ్రూప్ బి క్వాలిఫయర్ 1 - గ్రూప్ బి **క్వాలిఫయర్ 2**
21 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 1 - గ్రూప్ ఏ **క్వాలిఫయర్ 2**
23 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 1 - గ్రూప్ బి **క్వాలిఫయర్ 2**
24 సెప్టెంబర్: గ్రూప్ బి క్వాలిఫయర్ 1 - గ్రూప్ ఏ **క్వాలిఫయర్ 2**
25 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 2 - గ్రూప్ బి **క్వాలిఫయర్ 2**
26 సెప్టెంబర్: గ్రూప్ ఏ క్వాలిఫయర్ 1 - గ్రూప్ బి **క్వాలిఫయర్ 1**
**ఫైనల్ : 28 సెప్టెంబర్ : ఫైనల్ మ్యాచ్**

# విరాట్ కోహ్లీ ఓ అద్భుతం

## అంబటి రాయుడు



భారత క్రికెట్ చరిత్రలో విరాట్ కోహ్లీ ఓ అద్భుతమని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు అన్నాడు. కోహ్లీకి నైపుణ్యంతో పాటు, ఫిట్నెస్ కూడా అదనపు బలమని అతడు కొనియాడాడు. ఓ పాడ్కాస్ట్ లో మాట్లాడుతూ కోహ్లీ గొప్పదనం గురించి వివరించాడు.

'విరాట్ కోహ్లీ టీమ్ ఇండియా కోసం ఎంతో చేశాడు. భారత జట్టు రాబోయే వందేళ్లలో ఆధిపత్యం చెలాయించేలా బాటలు వేశాడు. అతడికి ఎంతో నైపుణ్యం ఉంది. దాంతోపాటు చక్కటి ఫిట్నెస్ అతడి సొంతం. ఫిజికల్గా ఫిట్గా ఉంటే.. మానసికంగా కూడా బలంగా తయారవుతారు. ఇది క్రికెట్కు ఎంతో అవసరం. కోహ్లీ కేవలం మంచి బ్యాటర్ మాత్రమే కాదు. ఫిట్నెస్ విషయంలో టీమ్ఇండియాకు అతడో మార్గదర్శి. అతడి వల్లే ఫిట్నెస్లో భారత జట్టు అత్యున్నత ప్రమాణాలను అందుకుంది' అని అంబటి రాయుడు విశ్లేషించాడు.

కోహ్లీ ఇంకొంతకాలం రెడ్బాల్ క్రికెట్ ఆడి ఉండాల్సిందని అతడు అభిప్రాయపడ్డాడు. 'నా ఉద్దేశం ప్రకారం విరాట్ కోహ్లీ కాస్త తొందరగానే టెస్ట్ క్రికెట్ కు తన రిటైర్మెంట్ ప్రకటించాడు. అతడు ఇంగ్లాండ్ టూర్లో భాగమై ఉంటే బాగుండేది. ఫిట్ నెస్ పరంగా చూసుకుంటే.. అతడు ఇంకా చాలా ఏళ్లు క్రికెట్ ఆడగలడు. అయితే ప్రస్తుతం కోహ్లీ సంతోషంగానే ఉన్నాడు అనుకొంటున్నా' అని అంబటి రాయుడు వివరించాడు.ఇప్పటివరకు 123 టెస్ట్ మ్యాచ్ లు ఆడిన కోహ్లీ.. 9,230 రన్స్ చేశాడు. ఇందులో 30 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలున్నాయి. 254లి.. టెస్టుల్లో అతడి అత్యధిక స్కోర్. అలాగే 125 టీ20 మ్యాచ్ ల్లో 4,188 రన్స్ సాధించాడు. ఇందులో ఒక శతకం, 38 అర్ధ శతకాలున్నాయి. 122లి అతడి వ్యక్తిగత అత్యధిక స్కోర్. 302 వన్డేల్లో టీమ్ఇండియాకు ప్రాతినిధ్యం వహించిన కోహ్లీ.. 14,181 పరుగులు చేశాడు. ఇందులో 51 శతకాలు, 74 అర్ధశతకాలున్నాయి. ఇప్పటి వరకు వన్డేల్లో అతడి అత్యధిక స్కోర్ 183.

# ఏ జట్టునైనా ఓడిస్తాం.. ఈ సారి టైటిల్ మాదే..

ఆసియా కప్ 2025 టోర్నమెంట్కు కౌంట్డౌన్ మొదలైంది. ఈ మెగా టోర్నమెంట్ ప్రారంభానికి ఇంకా 20 రోజులే మిగిలి ఉన్న సంగతి తెలిసిందే. సెప్టెంబర్ 9న అబుదాబి వేదికగా బంగ్లాదేశ్, హాంకాంగ్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరగనుంది. ఆసియా కప్ టోర్నమెంట్ ప్రారంభానికి ముందు బంగ్లాదేశ్ స్టార్ క్రికెటర్ జాకర్ అలీ అనిక్ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ఈ ఏడాది ఆసియా కప్ టైటిల్ను గెలవడమే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. బంగ్లాదేశ్ జట్టు ఇప్పటివరకు ఆసియా కప్ టైటిల్ను ఒక్కసారి కూడా గెలవకపోవడం గమనార్హం. ఇంతకు ముందు 3 సార్లు(2012, 2016, 2018) ఫైనల్ చేరుకున్నప్పటికీ, ప్రతిసారీ చివరి అడుగులో ఓటమి పాలైంది.

ఈ సారి ఎలాగైనా ఆసియా కప్ టైటిల్ గెలిచి తమ సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలకాలని బంగ్లాదేశ్ వ్యూహాలు రచిస్తోంది. ఈ మేరకు ఇప్పటికే 20 మంది ఆటగాళ్లతో కూడిన ప్రిలిమినరీ జట్టును బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు ప్రకటించింది. అంతే కాకుండా ఆసియా కప్ టోర్నమెంట్ కోసం యూఏఈలో ఒక ప్రత్యేక శిబిరాన్ని కూడా ఏర్పాటు చేయనుంది. ఇటీవలే బంగ్లాదేశ్ కెప్టెన్ లిట్టన్ దాస్ నాయకత్వంలో శ్రీలంక, పాకిస్థాన్ల తో జరిగిన టీ20 సిరీస్ లను గెలుచుకుని మంచి ఫామ్లో ఉంది.

**జాకర్ అలీ అనిక్ ఏమన్నారంటే...**

మీడియా సమావేశంలో జాకర్ అలీ మాట్లాడుతూ.."టైటిలే లక్ష్యంగా ఈసారి ఆసియా కప్లో బరిలోకి దిగుతున్నాం. ఈసారి ఛాంపియన్లుగా నిలుస్తామన్న నమ్మకం మా డ్రెస్సింగ్ రూమ్లోని ప్రతి ఒక్కరికీ ఉంది. మా జట్టులో అద్భుతమైన ఆటగాళ్లు ఉన్నారు. ప్రతి ఒక్కరూ తీవ్రంగా శ్రమిస్తున్నారు. మేము ఏ జట్టును కూడా తేలికగా తీసుకోవడం లేదు. ఈ టోర్నమెంట్లో మాకు ప్రత్యేక ప్రణాళికలేవీ లేవు, కానీ ఏ జట్టుతో ఆడినా మా సహజసిద్ధమైన ఆటను కొనసాగించాలని అనుకుంటున్నాం. ఈ టోర్నీలో మెరుగైన ప్రదర్శన చేసేందుకు అన్ని విధాలుగా సిద్ధమవుతున్నాం" అని అన్నారు.

ఆసియా కప్ 2025 బంగ్లాదేశ్ ప్రిలిమినరీ జట్టు:

**బ్యాట్స్మెన్:** లిట్టన్ దాస్ (కెప్టెన్), తాంజిద్ హసన్ తమీమ్, ఎండి నయీమ్ షేక్, సౌమ్య సర్కార్, మహ్మద్ పర్వేజ్ హొస్సేన్ ఎమోన్, తౌహిద్ హృదయ్, జాకర్ అలీ అనిక్, షమీమ్ హుస్సేన్, నజ్ముల్ హొస్సేన్, మహిదుల్ ఇస్లాం భుయాన్ అంకోన్, మహ్మద్ సైఫ్ హసన్.

**ఆల్-రౌండర్లు/బౌలర్లు:** మెహిదీ హసన్ మిరాజ్, రిషాద్ హొస్సేన్, షాక్ మహేదీ హసన్, తన్వీర్ ఇస్లాం, నసుమ్ అహ్మద్, హసన్ మహమూద్, తస్కిన్అహ్మద్, తంజిమ్ హసన్ సాకిబ్, సైఫుద్దీన్, నహిద్ రానా, ముస్తాఫిజుర్ రెహమాన్, షోరీఫుల్ ఇస్లాం, సయ్యద్ ఖలీద్ అహ్మద్.

**గ్రూప్ వివరాలు:** ఆసియా కప్లో బంగ్లాదేశ్ జట్టు గ్రూప్-బిలో ఉంది. ఈ గ్రూప్లో బంగ్లాదేశ్తో శ్రీలంక, హాంకాంగ్, ఒమన్ జట్లు ఉన్నాయి.



# ఒంటెపై ప్రేమ ప్రయాణం

## రొనాల్డోకు సౌదీ స్టైల్లో సర్ ప్రైజ్!



లెజెండరీ ఫుట్బాల్ క్రీడాకారుడు క్రిస్టియానో రొనాల్డో, అతని ప్రియురాలు జార్జినా రోడ్రిగ్జ్ త్వరలో పెళ్లి చేసుకోనున్నారు. ఈ సందర్భంగా సౌదీ అరేబియాకు చెందిన ప్రముఖ జర్నలిస్ట్ ఇబ్రహీం అల్ ఫరయాన్, వారికి ప్రత్యేకమైన బహుమతిని ఇవ్వాలని నిర్ణయించుకున్నారు. ఖరీదైన కార్లు, పెద్ద బంగ్లాల కంటే విభిన్నంగా, సంప్రదాయబద్ధమైన ఒంటెను బహుమతిగా ఇవ్వాలని ఆయన నిర్ణయించుకున్నారు. ఈ బహుమతి సౌదీ అరేబియా సంస్కృతి, సంప్రదాయాన్ని ప్రతిబింబిస్తుంది.జార్జినా రోడ్రిగ్జ్ ఇటీవల తన ఇన్స్టాగ్రామ్ పోస్ట్లో నిశ్చితార్థపు ఉంగరాన్ని చూపిస్తూ.. "అవును, నేను నిశ్చితార్థం చేసుకుంటున్నాను" అని ప్రకటించారు. క్రిస్టియానో రొనాల్డో, జార్జినా రోడ్రిగ్జ్ 2016 నుంచి రిలేషన్ షిప్లో ఉన్నారు. ప్రస్తుతం రొనాల్డో సౌదీ అరేబియాలోని అల్ నస్ర్ క్లబ్కు ఆడుతున్నారు. రొనాల్డో 2023 నుంచి క్లబ్లో భాగంగా ఉన్నాడు. 77 మ్యాచ్లలో 74 గోల్స్ చేశాడు. ఈ నేపథ్యంలో సౌదీ సంస్కృతికి చిహ్నమైన ఒంటెను బహుమతిగా ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశం దేశ సంప్రదాయాలను గౌరవించడమేనని అల్ ఫరయాన్ వెల్లడించారు.అల్ ఫరయాన్ తన పోస్ట్లో.. "ఇది నా తరఫున మీ పెళ్లికి శుభాకాంక్షలు. ఈ వార్త వినడం మాకు చాలా సంతోషంగా ఉంది. మీ బహుమతి రియాద్లో మీ కోసం ఎదురుచూస్తోంది. మీకు, జార్జినాకు అభినందనలు" అని పేర్కొన్నారు. అల్ ఫరయాన్ గతంలో కూడా పలువురు ఫుట్బాల్ క్రీడాకారులకు విలువైన బహమతులు ఇచ్చారు. 2023లో బ్రెజిలియన్ మిడ్ఫీల్డర్ ఫాబిన్హోకి రోలెక్స్ వాచ్ బహుమతిగా ఇచ్చారు. అల్ ఫరయాన్ అంతర్జాతీయ ఫుట్బాల్ గురించి విస్తృతంగా రాస్తూ.. ఆరు ఫిఫా ప్రపంచ కప్లను కవర్ చేశారు. అల్ ఫరయాన్ జర్నలిజంతో పాటు అమెరికన్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ గౌరవ

# శుభ్మన్ గిల్ చక్కగా ఆడుతున్నాడు.. కానీ!

## మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్



ఆసియా కప్లో పాల్గొనబోయే భారత జట్టును ప్రకటించబోతున్న నేపథ్యంలో గిల్ స్థానం గురించి పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీ . టెస్ట్ క్రికెట్కు తమ రిటైర్మెంట్ ప్రకటించిన అనంతరం, శుభ్మన్ గిల్ కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఇంగ్లాండ్ టూర్లో టీమ్ఇండియాను చక్కగా ముందుండి నడిపించాడు. అలాగే బ్యాటింగ్లోనూ సత్తా చాటాడు. అంతకుముందు ఐపీఎల్ 2025లోనూ గుజరాత్ టైటాన్స్ ) తరఫున విజృంభించాడు. ఈ సీజన్లో అతడు 650 పరుగులు చేశాడు. అయినప్పటికీ టీ20 జట్టులో స్థానం సంపాదించలేకపోతున్నాడు. అభిమానులేమో గిల్ ఆసియాకప్లో ఆడాలని కోరుకుంటున్నారు. టీమ్ఇండియా మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్ మాత్రం భిన్నంగా స్పందించాడు.

'ఒకవేళ శుభ్మన్గిల్ టీ20ల్లో టీమ్ఇండియా కెప్టెన్ అయిఉంటే.. కచ్చితంగా జట్టులో ఉండేవాడు. అప్పుడు సాయిసుదర్శన్, యశస్వి జైస్వాల్, వైభవ్ సూర్యవంశీల ప్రస్తావన ఉండేది కాదు. గిల్.. ఓపెనర్ బ్యాటర్గా వచ్చేవాడు. అయితే అతడు టీ20 వరల్డ్కప్ ప్లానింగ్లో లేడు. ఇప్పుడు అకస్మాత్తుగా అతడి పేరెందుకు వినిపిస్తోంది? గిల్ కొంతకాలంగా అద్భుతంగా ఆడుతున్న మాట వాస్తవమే అయినప్పటికీ అతడికి టీ20 జట్టులో స్థానం లభించకపోవచ్చు' అని శ్రీకాంత్ తన యూట్యూబ్ ఛానల్లో అన్నాడు.

ప్రస్తుతం టీ20 జట్టులో స్థానం కోసం ఆటగాళ్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఒక్కో స్థానం కోసం మూడు నుంచి నలుగురు ఆటగాళ్లు పోటీ పడుతున్నారు. దాదాపు 30 మంది క్రికెటర్లు టీ20 జట్టులో స్థానం కోసం ఎదురుచూస్తున్నారు. టాప్ 3 స్థానాల కోసం ఆరుగురు క్రికెటర్లు సెలెక్షన్ కమిటీ దృష్టిలోఉన్నట్లు సమాచారం. అభిషేక్ శర్మ ), సంజు శాంసన్ , తిలక్ వర్మ .. పొట్టి ఫార్మాట్ జట్టులో పాతుకుపోయారు. అందుకే శుభ్మన్ గిల్, యశస్వి జైస్వాల్ , సాయిసుదర్శన్కు ఇప్పుడప్పుడే స్థానం దక్కే అవకాశాలు లేవని క్రికెట్ పండితులు విశ్లేషిస్తున్నారు.

# ఈ సారి ఆసియా కప్ విజేత ఎవరో?

ఆసియా కప్ 2025 కోసం భారత జట్టును ప్రకటించే ముందు టోర్నమెంట్ విజేత గురించి అంచనాలు మొదలయ్యాయి. ఆసియా కప్ టోర్నీ ప్రారంభం కాకముందే భారత మాజీ క్రికెటర్ చేతన్ శర్మ ఈ సారి విజేతగా భారత జట్టు నిలుస్తుందని గట్టి నమ్మకం వ్యక్తం చేశారు. టీమ్ ఎంపికపై మాట్లాడుతూ.. భారత జట్టులో ఏ ఆటగాడిని ఎంపిక చేసినా వారందరూ దేశంలోని అత్యుత్తమ ఆటగాళ్లు అని, జట్టు చాలా బలంగా ఉందని ఆయన వివరించారు. ముఖ్యంగా ఇంగ్లండ్ జట్టుతో ఇటీవల జరిగిన మ్యాచ్లలో టీమిండియా ప్రదర్శన చాలా మెరుగ్గా ఉందని ఆయన ప్రశంసించారు.

భారత జట్టులో ఏ ఆటగాడిని ఎంపిక చేసినా వారు దేశంలో ఉత్తమ ఆటగాళ్లు అవుతారని చేతన్ శర్మ అన్నారు. దీనితో పాటు టీమిండియా ఆసియా కప్ గెలుస్తుందని, ఈ సారి టోర్నమెంట్ టీ20 ఫార్మాట్లో జరగనుందని వెల్లడించారు. మొత్తం ఎనిమిది జట్టు ఈ టోర్నమెంట్లో పాల్గొంటాయి. అవి: భారత్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, యూఏఈ, ఒమన్, హాంకాంగ్.

**ఆసియా కప్ 2025 షెడ్యూల్ , వేదికలు**

ఆసియా కప్ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యూఏఈలో జరగనుంది. మొత్తం 19 మ్యాచ్లలో 11 మ్యాచ్లు దుబాయ్లో, 8 మ్యాచ్లు అబుదాబిలో నిర్వహిస్తారు.

ప్రారంభ మ్యాచ్: టోర్నమెంట్ తొలి మ్యాచ్ సెప్టెంబర్ 9న అబుదాబిలో హాంకాంగ్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య జరగనుంది.

భారత్ షెడ్యూల్: టీమిండియా తన మొదటి మ్యాచ్ను సెప్టెంబర్ 10న యూఏఈతో ఆడుతుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 14న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్తో తలపడుతుంది.

%ూాంఖు జబజూ% 2025: అతన్ని టెస్టుకే పరిమితం చేయండి: సునీల్ గవాస్కర్%ూాంఖు జబజూ% ఫైనల్ మ్యాచ్: ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న దుబాయ్లో జరుగుతుంది.

**ఆసియా కప్ 2025 గ్రూపుల వివరాలు**

టోర్నమెంట్లో పాల్గొనే ఎనిమిది జట్లను రెండు గ్రూపులుగా విభజించారు.

గ్రూప్-ఎ: భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్.

గ్రూప్-బి: శ్రీలంక, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్, హాంకాంగ్.

బీసీసీఐ (భారత క్రికెట్ నియంత్రణ మండలి, పీసీబీ (పాకిస్థాన్ క్రికెట్ బోర్డు) మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం, ఈ టోర్నమెంట్ తటస్థ వేదికలో జరుగుతోంది.






# కోహ్లీని కాపాడింది ఆ ఇద్దరే..

## లేకుంటే రోహిత్ దెబ్బకు అప్పుడే ఖతం

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సోమవారం అంతర్జాతీయ క్రికెట్లో 17 ఏళ్లు పూర్తి చేసుకున్నాడు. అండర్ 19 ప్రపంచకప్ విజయంతో భారత క్రికెట్లోకి తారా జువ్వలా దూసుకొచ్చిన విరాట్ కోహ్లీ.. అందరి ఆటగాళ్లలానే కెరీర్ ఆరంభంలో తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొన్నాడు. తన తప్పిదాల నుంచి పాఠాలు నేర్చుకున్న కోహ్లీ.. పరుగుల వరద పారించి చూస్తుండగానే వరల్డ్ బెస్ట్ బ్యాటర్గా ఎదిగాడు. 2008లో శ్రీలంకతో వన్డే సిరీస్కు అప్పటి సీనియర్ బ్యాటర్లు వీరేంద్ర సెహ్వాగ్, సచిన్ టెండూల్కర్ గాయాలతో దూరమవడంతో అనూహ్యంగా టీమిండియా పిలుపును అందుకున్న కోహ్లీ.. గంభీర్తో కలిసి ఓపెనర్గా కెరీర్ ప్రారంభించాడు. కానీ తొలి మ్యాచ్లో 12 పరుగులే చేసి ఔటయ్యాడు. ఆ సిరీస్లో ఓ హాఫ్ సెంచరీతో రాణించినా.. తరవాతి సిరీస్కు సచిన్, సెహ్వాగ్ అందుబాటులోకి రావడంతో కోహ్లీ జట్టులో చోటు కోల్పోయాడు.

అండగా నిలిచిన సెహ్వాగ్, ధోనీ..

2009లో భారత్లో శ్రీలంక పర్యటించినప్పుడు నాలుగో వన్డేకు గాయంతో యువరాజ్ సింగ్ దూరమయ్యాడు. అతని స్థానంలో కోహ్లీకి అవకాశం లభించింది. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అప్పటి సహచర ఆటగాడు గౌతమ్ గంభీర్తో కలిసి సింగిల్స్ తీస్తూ కోహ్లీ తన తొలి శతకాన్ని సాధించాడు. ఆ తర్వాత కూడా కోహ్లీ ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. అయితే అతనికి అప్పటి సారథి మహేంద్ర సింగ్ ధోనీ, వైస్ కెప్టెన్ వీరేంద్ర సెహ్వాగ్ అండగా నిలిచాడు. దాంతోనే అతను స్టార్ క్రికెటర్గా ఎదిగాడు. లేదంటే అప్పుడే అతని కెరీర్ క్లోజ్ అయ్యేదని ఫ్యాన్స్ గుర్తు చేసుకుంటున్నారు. రోహిత్ దెబ్బకు అప్పుడే ఖతమయ్యేవాడు..

రోహిత్ శర్మను కాదని తాను, ధోనీ.. కోహ్లీకి అండగా నిలిచామని సెహ్వాగ్ ఓ సిరీస్ సందర్భంగా గుర్తు చేసుకున్నాడు. 2016లో సొంతగడ్డపై ఇంగ్లండ్తో జరిగిన సిరీస్కు సెహ్వాగ్ కామెంటేటర్గా వ్యవహరించాడు. ఈ సందర్భంగా కోహ్లీకి తాము మద్దతుగా నిలిచిన ఘటనను గుర్తు చేసుకున్నాడు. '2012లో పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్కు సెలెక్టర్లు కోహ్లీకి బదులు రోహిత్ శర్మను ఆడించాలనుకున్నారు. ఆ సమయంలో నేను వైస్ కెప్టెన్గా ఉండగా.. ధోనీ సారథిగా ఉన్నాడు. మేం ఇద్దరం కోహ్లీకి అండగా ఉండాలని నిర్ణయించుకున్నాం. ఆ తర్వాత కోహ్లీ చరిత్ర గురించి చెప్పాల్సిన పనిలేదు.'అని సెహ్వాగ్ తెలిపాడు.

**10 వేల పరుగులు చేయకుండానే..**

ఆ మ్యాచ్లో కోహ్లీ రెండు ఇన్నింగ్స్లో 44, 75 పరుగులు చేశాడు. బ్యాటింగ్కు కఠినంగా ఉన్న ఆ వికెట్పై అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఆ ప్రదర్శనతో అతను టెస్ట్లో రెగ్యులర్ బ్యాటర్గా మారాడు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు టెస్టుకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ 123 మ్యాచ్లో 9230 పరుగులు చేశాడు. 68 మ్యాచ్లకు సారథ్యం వహించి 40 మ్యాచ్లు గెలిపించాడు. ప్రస్తుతం కోహ్లీ వన్డే ఫార్మాట్లో మాత్రమే కొనసాగుతున్నాడు.

# వీర జవాన్ మురళి నాయక్

## బయోపిక్ లో గౌతమ్ కృష్ణ



‘వీర జవాన్ మురళి నాయక్ దేశానికి గర్వకారణం. తెలుగు సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్ లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. ఇది దేశం గర్వపడే సినిమా అవుతుంది’ అన్నారు. హీరో గౌతమ్ కృష్ణ. విషాన్ ఫిల్మ్ ఫ్యాక్టరీ బ్యానర్ పై గౌతమ్ కృష్ణ కథానాయకుడిగా కే సురేష్ బాబు ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ప్రెస్ మీట్ లో ఈ సినిమాని అనౌన్స్ చేశారు. హీరో గౌతమ్ కృష్ణ మాట్లాడుతూ..జై భారత్.. జై మురళి నాయక్.. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదు. ఇది ఒక రియల్ హీరో కథ. ఇలాంటి కథలు చాలా అరుదుగా వస్తాయి. ఇప్పటివరకు ఒక్క తెలుగు సైనికుడు మీద కూడా బయోపిక్ రాలేదు. తెలుగు సైనికుడి మీద వస్తున్న ఫస్ట్ బయోపిక్ ఇది. ఈ సినిమాని తెలుగు తమిళ్ కన్నడ మలయాళం హిందీ భాషల్లో చిత్రీకరిస్తున్నాం. మాకు అవకాశం దొరికితే ఈ సినిమాని ఇంటర్నేషనల్ లెవెల్లో తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తున్నాం. నా గత సినిమా సోలో బాయ్ రిలీజ్ అయినప్పుడు మురళి నాయక్‌గారి ఫ్యామిలీని పిలిచి వారితో మాట్లాడడం జరిగింది. వారితో మాట్లాడుతున్నప్పుడు మురళి నాయక్ గురించి చాలా విషయాలు తెలుసుకున్నాను. మురళి భారత సైన్యానికి సేవలందించా లనే కళ లక్ష్యంతో ఆర్మీలో చేరారు. మురళి నాయక్ లాంటి ఎంతోమంది సైనికులు బోర్డర్లో పోరాటం చేయడం వల్లే మనం ఇక్కడ మనం ఆనందంగా ఉండగలుగుతున్నాం. మురళి కథ ప్రపంచానికి తెలియాలి. ఆపరేషన్ సింధూరం మన దేశ చరిత్రలో ఒక ముఖ్య అధ్యాయం. అలాంటి ఒక వార్‌లో పాల్గొని వీరమరణం పొందిన మురళి నాయక్ కథ ప్రపంచానికి తెలియాలి. ఇంత పవర్ఫుల్ సబ్జెక్టు నాకు చెప్పే అవకాశం రావడం నా అదృష్టం. మురళి పేరెంట్స్‌ని కలిసాము. వారు ఏమి ఆలోచించకుండానే కచ్చితంగా మీరు ఈ కథని చెయ్యండి అని చెప్పారు. మాకు ఎలాంటి ఆశ లేదు. మా అబ్బాయి జీవితాన్ని ఉన్నది ఉన్నట్లుగా చూపించండి. ఈ దేశానికి పరిచయం చేయించండని చెప్పారు. మురళి గురించి తెలిసింది ఒక్క శాతమే. ఆయన కథను చెబుతుంటే నాకు కన్నీళ్లు ఆగలేదు. అలాంటి గ్రేట్ స్టోరీని ప్రజెంట్ చేయాలని మేము అనుకుంటున్నామ. దానికి మీ ప్రతి ఒక్కరు సపోర్టు కావాలి. ఇది నార్మల్ సబ్జెక్ట్ కాదు. మురళి నాయక్ రియల్ హీరో ఈ సినిమాని గ్రాండ్ స్కేల్లో తీయడానికి ముఖ్య కారణం నిర్మాత కె సురేష్ బాబు. మురళి నాయక్ నార్మల్ పర్సన్ కాదు. ఆయన సినిమా కూడా మామూలుగా ఉండకూడదు. చాలా అద్భుతంగా ఈ సినిమాని పాన్ ఇండియా స్థాయిలో తీయడానికి పూర్తి సహకారం ఉంటుందని సురేష్ బాబు ముందుకు వచ్చారు. అందుకు ఆయనకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాను.

# ‘లవ్ యూ రా’... ఆడియో లాంచ్

సముద్రాల సినీ క్రియేషన్స్ బ్యానర్ మీద చిన్ను హీరోగా, గీతికా రతన్ హీరోయిన్‌గా సముద్రాల మంత్రయ్య బాబు, కొన్నిపాటి శ్రీనాథ్ ప్రజాపతి నిర్మాతలుగా రానున్న చిత్రం ‘లవ్ యూ రా’. ఈ మూవీకి ప్రసాద్ ఏలూరి దర్శకత్వం వహించారు. ఈ మూవీని సెప్టెంబర్ 5న విడుదల చేయబోతోన్నారు. ఈ క్రమంలో సినిమాకు సంబంధించిన ఈవెంట్‌ను సోమవారం (ఆగస్ట్ 18) నాడు నిర్వహించారు. ఈ క్రమంలో ‘ఏ



మాయ చేశావే పిల్లా’, ‘వాట్సప్ బేబీ’, ‘యూత్ అబ్బా మేము’, ‘దైవాన్నే అడగాలా’ అనే పాటలను లాంచ్ చేశారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో..హీరో చిన్ను మాట్లాడుతూ .. “లవ్ యూ రా’ నాకు మొదటి చిత్రం. నాకు ఈ అవకాశం ఇచ్చిన దర్శక, నిర్మాతలకు థాంక్స్. ఈ ప్రయాణంలో మా వెన్నంటే నిలిచిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. ప్రసాద్ గారు నన్ను నమ్మి ఈ పాత్రను ఇచ్చారు. ‘లవ్ యూ రా’ ఆద్యంతం అందరినీ కడుపుబ్బా నవ్వించేలా ఉంటుంది. గీతిక పాత్రకు ప్రాణం పోశారు. కృష్ణ సాయి కారెక్టర్ అందరినీ నవ్విస్తుంది. చంద్ర శేఖర్ గారి పాత్ర చాలా బాగా వచ్చింది. మా చిత్రంలో హారర్, కామెడీ, లవ్ ఇలా అన్ని అంశాలుంటాయి. ఈశ్వర్ గారు మాకు మంచి పాటలు ఇచ్చారు. సెప్టెంబర్ 5న మా చిత్రం రాబోతోంది. మీడియా సపోర్ట్ ఉంటేనే మాలాంటి వాళ్లు ఆడియెన్స్ వరకు చేరుకుంటాం. మా మూవీని అందరూ చూసి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు. దర్శక, నిర్మాత నాగేష్ మాట్లాడుతూ .. ‘సముద్రాల క్రియేషన్స్ బ్యానర్ మీద తీసిన చిత్రం ‘లవ్ యూ రా’. దర్శకుడు ప్రసాద్ ఈ మూవీని అద్భుతంగా తీశారు. సినిమాలో దమ్ముంటే.. అది చిన్నదా? పెద్దదా? అని ఆడియెన్స్ పట్టించుకోరు. హీరో, హీరోయిన్లు చక్కగా నటించారు. పాటలు బాగున్నాయి. ‘లవ్ యూ రా’ టైటిల్ చాలా క్యాచీగా ఉంది. దయానంద్ ఈ మూవీకి మంచి థియేటర్లు దక్కేలా చూడాలి. ఈ చిత్రం పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను’ అని అన్నారు.

# “బాలన్” ఫస్ట్ లుక్

గ్రాండియర్ ఫిలిం మేకింగ్ కు మారుపేరైన కేవీఎన్ ప్రొడక్షన్స్, తెస్పియన్ ఫిలింస్ సంయుక్తంగా మలయాళంలో ఓ హ్యూజ్ మూవీని నిర్మిస్తున్నాయి. ఈ చిత్రానికి “ఆవేశం” ఫేమ్ డైరెక్టర్ జితూ మాధవన్ అందించిన స్క్రిప్ట్ తో “మంజుమ్మెల్ బాయ్స్” చిత్ర దర్శకుడు చిదంబరం దర్శకత్వం వహిస్తున్నారు. వెంకట్ కె నారాయణ, శైలజా దేశాయి ఫెన్ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి “బాలన్” అనే



టైటిల్ ఖరారు చేసి, ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. తాజాగా ఈ సినిమా పూజా కార్యక్రమాలతో లాంఛనంగా మొదలైంది. తొలి షెడ్యూల్ చిత్రీకరణ ప్రారంభించారు. ఈ చిత్రంతో మలయాళ చిత్ర పరిశ్రమలోకి కేవీఎన్ ప్రొడక్షన్స్ అడుగుపెడుతోంది. తెస్పియన్ ఫిలింస్ తో కలిసి తాము ఈ చిత్రాన్ని సగర్వంగా సమర్పిస్తున్నామని, రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించామని సోషల్ మీడియా పోస్ట్ ద్వారా కేవీఎన్ ప్రొడక్షన్స్ పేర్కొంది. “బాలన్” చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు మూవీ మేకర్స్ త్వరలో వెల్లడించనున్నారు.

# అసలైన ప్రతిభకు పట్టాభిషేకం

అంగరంగ వైభవంగా జరిగిన 24వ సంతోషం సౌత్ ఇండియన్ అవార్డ్స్ కార్యక్రమం. సినీ పెద్దల మధ్య, సినీ ప్రేమికుల మధ్య ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగిన ఈ కార్యక్రమానికి దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారు, లెజెండరీ ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ గారు, మురళీ మోహన్, ప్రముఖ నిర్మాత కాట్రగడ్డ ప్రసాద్, డా. మోహన్ బాబు మంచు, విష్ణు మంచు, మాలశ్రీ, బాబు మోహన్ గారు, మొదలైన వారు హాజరయ్యారు. వైజయంతి మూవీస్ స్థాపించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా లెజెండరీ ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ గారికి ఘన సన్మానం చేయడం జరిగింది. అనంతరం దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు గారి చేతుల మీదుగా అవార్డ్స్ ప్రదానం చేయడం జరిగింది. అలాగే డా. మోహన్ బాబు మంచు, విష్ణు మంచు కూడా లెజెండ్రీ ప్రొడ్యూసర్ అశ్వినీ దత్ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు. అంతేకాకుండా మంచు మూడో తరం అవ్రామ్, తన తాత (డా. మోహన్ బాబు మంచు) చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. వీరితో పాటు కోట శ్రీనివాస్ స్మారక అవార్డు బాబు మోహన్ గారు అందుకున్నారు. ఇటీవలే పాటల రచయితగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భాస్కర్ బట్ల రవికుమార్ కు కూడా ఘన సన్మానం జరిగింది., అనంత శ్రీరామ్, (కన్నడ) ఆరాధన రామ్, మాలాశ్రీ గారి కుమార్తె (తమిళం) నిధిలం స్వామినాథన్ గార్లు మురళీ మోహన్ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు. నటుడు అజయ్ ఘోష్, నటి శరణ్య ప్రదీప్, సింగర్ కీర్తన శర్మ, డాన్స్ మాస్టర్ విజయ్ పొలంకి, హీరో చంద్ర హాస్, సినిమాటోగ్రాఫర్ విశ్వాస్ డేనియల్, సతీష్ రెడ్డి, డైరెక్టర్ యాదు వంశీ, మధుప్రియా, హీరో శివాజీ, డైలాగ్ రైటర్ ఆకెళ్ల శివప్రసాద్, 7 హిల్స్ ప్రొడ్యూసర్ సతీష్, రేవు మూవీ ప్రొడ్యూసర్ మురళీ గింజుపల్లి మొదలైన వారు బాబు మోహన్ గారి చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు.




# ‘ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..’

## లిరికల్ సాంగ్ రిలీజ్

నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న సినిమా “గుర్రం పాపిరెడ్డి”. ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మిస్తు న్నారు. డార్క్ కామెడీ కథతో ఇప్పటి వరకు మనం తెరపై చూడని కాన్సెప్ట్‌తో దర్శకుడు మురళీ మనోహర్ రూపొంది స్తున్నారు. త్వరలో “గుర్రం పాపిరెడ్డి” సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమవు తోంది. “గుర్రం పాపిరెడ్డి” సినిమా నుంచి ‘ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..’ లిరికల్ సాంగ్ రిలీజ్ చేశారు. ‘ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..’ పాటకు సురేష్ గంగుల క్యాచీ లిరిక్స్ అందించగా, లక్ష్మి మేఘన, ఎంసీ చేతన్ ఎనర్జిటిక్ గా పాడారు. కృష్ణ సౌరభ్ ఆకట్టుకునే ట్యూన్ తో కంపోజ్ చేశారు. ‘ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి..’ పాట ఎలా ఉందో చూస్తే – ‘ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏరు దాటివేయ్, ఏదోటి చేయ్ గుర్రం పాపిరెడ్డి, ఓ రూటు వేయ్ గుర్రం పాపిరెడ్డి, ఏక్ మార్ 1234 తుక్కడ, నింగినుంచి ఊడిపడ్డ వాడు ఎవ్వడు ఇక్కడ, మంకీ నుంచి వచ్చిన వాళ్లే కదా అందరు ఇక్కడ, నీరసించి నీరుగారి ఉండిపోకు ఎక్కడ..’ అంటూ మంచి బీట్ తో పాటు ర్యాప్ స్టైల్లో సాగుతుందీ పాట.




# ఆడియన్స్ కు డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ‘పరదా’

## – నిర్మాత విజయ్ డొంకాడ

సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల ‘పరదా’ అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. ‘ది ఫ్యామిలీ మ్యాన్’ సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్‌తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆనంద మీడియా బ్యానర్‌పై శ్రీనివా సులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్ప టికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. ‘పరదా’ ఆగస్ట్ 22న థియేటర్స్‌లో రిలీజ్ అవుతోంది. ఈ సంద ర్భంగా నిర్మాత విజయ్‌డొం కాడ విలేక రులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.




**పరదా కథని టేకాఫ్ చేయడానికి కారణం?**

డైరెక్టర్ ప్రవీణ్ నాకు సినిమా బండి నుంచి తెలుసు. ఆనంద మీడియా బ్యానర్ పెట్టిన తర్వాత మేము దుల్కర్ సల్మాన్‌తో కలిసి ఒక సినిమా చేయాలను కున్నాం. కానీ కొన్ని కారణాల వలన అది కుదరలేదు. అయితే ఈ బ్యానర్‌లో తొలి సినిమాగా ఒక గుర్తుండిపోయే కథ చెప్పాలని భావించాము. అప్పుడు ప్రవీణ్ పరదా ఐడియా చెప్పారు. చాలా నచ్చింది. తప్పకుండా ఇది గుర్తుండిపోయే సినిమా అవుతుంది. కమర్షియల్ గా ఎంత చేస్తుందనేది ఆడియన్స్ డిసైడ్ చేస్తారు. కథగా మాత్రం నాకు చాలా బాగా నచ్చింది. తెలుగులో చాలా కొత్త అటెంప్ట్ అవుతుంది.

**ఇది నిజంగా జరిగిన కథ?**

కాదండి. పరదా ఫిక్షనల్ స్టోరీ. అయితే ఈ కథ మొదలవడానికి ఒక ట్రూ ఇన్స్పిరేషన్ ఉంది. అయితే అది ఏంటి అనేది ఇప్పుడే రివిల్ చేయడం లేదు. మీరు సినిమాలో చూసినప్పుడు తెలుస్తుంది.

**ఈ కథలో అనుపమ గారిని తీసుకోవాలని ఆలోచన ఎవరిది?**

నేను, డైరెక్టర్ కలిసి తీసుకున్న నిర్ణయం. ఈ కథ అనుకున్నప్పుడే అనుపమ పర్ఫెక్ట్ ఆప్ట్ గా ఉంటుందని మేమిద్దరం అనుకున్నాం. అనుపమ కథ విన్న వెంటనే ఓకే చెప్పారు.

కథ వినగానే చాలా కనెక్ట్ అయ్యారు. ఫస్ట్ కాపీ చూసి ఈ సినిమా తన కెరీర్ లో బెస్ట్ సినిమా అవుతుందని చాలా ఎమోషనల్ అయ్యారు. ఓన్ చేసుకొని ప్రమోషన్స్ చేశారు. అలాగే దర్శన, సంగీత పాత్రలు కూడా అద్భుతంగా వుంటాయి. సంగీత చాలా మంచి సపోర్ట్ ఇచ్చారు.

దుల్కర్ టీం ఈ సినిమా చూశారు. మలయాళంలో దుల్కర్ రిలీజ్ చేస్తున్నారు. తప్పకుండా ఈ సినిమా మలయాళంలో కూడా చాలా మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటుందని నమ్మకం ఉంది.

**పరదాపై ఎలాంటి నమ్మకంతో ఉన్నారు?**

ఈరోజుల్లో కంటెంట్ నచ్చితేనే ఏ సినిమా అయినా చూస్తున్నారు. ఈ సినిమా కథ చాలా కొత్తగా ఉండబోతుంది. అలాగే ప్రతి సీన్, క్యారెక్టర్ బిహేవియర్ కొత్తగా ఉంటుంది. డిఫరెంట్ సినిమాని ప్రేక్షకులు చూస్తారనే దానికి ఈ సినిమా పర్ఫెక్ట్ గా మ్యాచ్ అవుతుంది.

**ఈ సినిమాని చాలామందికి చూపించి వాళ్ళ ఫీడ్ బ్యాక్ తీసుకుని ఎడిట్ చేశారని విన్నాం?**

అవునండి. అది నేను సురేష్ బాబు దగ్గర నేర్చుకున్నాను. ఈ సినిమాని చాలామందికి చూపించి వాళ్ళ ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది. అలాగే సురేష్ బాబు, రానా గారు చూశారు.

# ఆగస్ట్ 29న ‘త్రిబాణధారి బార్బరిక్’

ఓ సినిమాను తెరకెక్కించడం కంటే సరైన రిలీజ్ టైం, కావాల్సినన్ని థియేటర్లను బ్లాక్ చేసుకుని ప్రేక్షకుల ముందుకు తీసుకు వెళ్లడమే గొప్ప విషయం. సరైన రిలీజ్ డేట్ దొరికి.. అనుకున్నన్ని థియేటర్లు లభిస్తే.. భారీ రిలీజ్ దక్కితే ఆ చిత్రానికి విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే మంచి రిలీజ్ డేట్ కోసం చూసిన ‘త్రిబాణధారి బార్బరిక్’ టీం మూవీని ఆగస్ట్ 29న భారీ ఎత్తున విడుదల చేయనుంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన ‘త్రిబాణధారి బార్బరిక్’ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రను పోషించగా.. వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు కీలక పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ట్రైలర్ ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. విజువల్స్, ఆర్ ఆర్ ఇలా అన్నీ కూడా ఆకట్టుకున్నాయి. మోహన్ శ్రీవత్స మేకింగ్, ఇన్ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం ఇప్పటికే అందరిలోనూ ఆసక్తి పెంచేసింది. నిర్మాత విజయ్ పాల్ రెడ్డి మొదటి ప్రాజెక్ట్ అయినా కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మించారు. ఇక ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల అయిన పాటలు అయితే శ్రోతల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. మరీ ముఖ్యంగా ఈ చిత్రానికి కుశేందర్ రమేష్ రెడ్డి అందించిన విజువల్స్ అందరినీ ఆశ్చర్య పరిచేలా ఉన్నాయి.





# నీలి నీలి ఆకాశం

## పాటకు సీక్వెల్ పాట

నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారాగణంతో ‘30 రోజుల్లో ప్రేమించడం ఎలా’ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ మున్నా ధులిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్టైనర్ చిత్రం ‘బ్యాడ్ గాళ్స్’. ‘కానీ చాలా మంచోళ్లు’ అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు. ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందిస్తుండగా మెలోడీ కింగ్ అనూప్ రూబెన్స్ తన చక్కని భాణీలతో ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ 5 మిలియన్ వ్యూస్ తో సోషల్ మీడియా లో ట్రెండింగ్ లో నడుస్తోంది. ఇప్పుడు మరో మెలోడీ పాటను తెలుగు ప్రేక్షకులకు త్వరలో అందించబోతున్నారు. ‘ఇలా చూసుకుంటానే’ అనే పాటకి చంద్రబోస్ సాహిత్యం అందించగా సిద్ శ్రీరామ్ పాడారు. ఈ పాటకు సంబంధించి విడుదల అయిన ప్రీ టీజర్ దూసుకుపోతుంది, ఈ ప్రీ టీజర్ లో చంద్ర బోస్ కూడా యాక్టింగ్ అద్భుతంగా చేశారు. ఈ చిత్ర దర్శకుడు మున్నా ధూళిపూడి మాట్లాడుతూ ఇప్పుడు ‘ఇలా చూసుకుంటానే’ అనే పాట ‘బ్యాడ్ గాళ్స్’ చిత్రం ద్వారా త్వరలో విడుదల చేస్తున్నాం. చంద్ర బోస్ గారు అందించిన లిరిక్స్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ స్వర పరిచిన పాట మరియు సిద్ శ్రీరామ్ పాడిన పాట ‘నీలి నీలి ఆకాశం’ పాట కంటే గొప్పగా వచ్చింది. త్వరలో విడుదల చేస్తాం. ‘బ్యాడ్ గాళ్స్’ అనేది పూర్తి ఎంటర్టైనర్ చిత్రం. జాతిరత్నాలు, మ్యాడ్ లాంటి హిలేరియస్ చిత్రాలు అమ్మాయిలు చేస్తే ఎలా ఉంటుందో అలాంటి చిత్రం మా ‘బ్యాడ్ గాళ్స్’” అని తెలిపారు.

# “డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా ఇన్ఫినిటీ క్యాసిల్”

క్రంచిరోల్ మరియు సోనీ పిక్చర్స్ ఎంటర్‌టైన్‌మెంట్, ఈ ఎపిక్ ట్రైలజీ యొక్క మొదటి చిత్రాన్ని భారతదేశంలోని థియేటర్లలో 2025 సెప్టెంబర్ 12న విడుదల అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా యానిమేకు ఒక బెంచ్ మార్క్ అయిన క్రంచిరోల్, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న “డీమన్ స్లేయర్: కిమెట్సు నో యైబా ఇన్ఫినిటీ క్యాసిల్” తమిళ, తెలుగు ట్రైలర్లను రిలీజ్ చేసింది. ఈ ఎపిక్ ట్రైలజీ యొక్క ఫస్ట్ పార్ట్‌ని భారతదేశంలో 2025 సెప్టెంబర్ 12న ప్రత్యేకంగా థియేటర్లలో మాత్రమే విడుదల అవు తుంది. ఇందులో ఐమాక్స్, ఇంకా ప్రీమియం లార్జ్ ఫార్మాట్‌లలో కూడా రిలీజ్ కాబోతుంది. ఈ సినిమా జపనీస్‌లో ఇంగ్లీష్ సబ్‌టైటిల్స్‌తో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ్, తెలుగు భాషల్లో డబ్బింగ్ చేశారు. కథ విషయానికి వస్తే: టాంజిరో కామాడో అనే పిల్లోడి ఫ్యామిలీని ఒక రాక్షసుడు చంపేస్తాడు. అతని చెల్లెలు నెజుకో రాక్షసిగా మారుతుంది. ఆమెను మళ్లీ మాములు మనిషిలా తిరిగి మార్చాలనే సంకల్పంతో టాంజిరో డీమన్ స్లేయర్ కార్ప్స్ చేరతాడు. ఈ సిరీస్, మనుషులు, రాక్షసుల మధ్య జరిగే విషాదగాథ, ఇంట్రస్టింగ్ కత్తి యుద్ధాలు, ఆకట్టుకునే కారక్టర్స్, కామెడీ సీన్స్ తో ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను అలరిస్తుంది. ఈ సినిమా మొత్తం త్రీ పార్ట్స్ లో రానుంది: ఈ త్రీ పార్ట్స్ సినిమాటిక్ మూవీ, అత్యంత ప్రజాదరణ పొందిన అవార్డు గెలుచుకున్న షోనెన్ యానిమే సిరీస్ యొక్క లాస్ట్ ఆర్క్ గా నిలుస్తుంది.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044